వార్తా పత్రికలు,
అధిక సంఖ్యలో పుస్తకముల ముద్రణ కోసం సంప్రదించండి.
9393949345.
విశాఖ సమాచారమ్ ప్రెస్
మల్టీకలర్ వెబ్ ఆఫ్‌సెట్ ప్రింటర్స్

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM
Postal License No. VSP / 96/ 2021 - 23
visit: www.visakhasamacharam.com

# విశాఖ సమాచారమ్

వైజాగ్ మీడియా ట్రైనింగ్ సెంటర్
ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియాలో రిపోర్టింగ్- డిటీపి- ప్రింటింగ్- వీడియో ఫిల్మింగ్- సబ్ ఎడిటింగ్- మార్కెటింగ్- అడ్వర్టైజింగ్‌లలో ఉచిత శిక్షణ కొరకు సంప్రదించండి.
9393949345

RNI No.52722/90 సంపుటి : 33 సంచిక : 30 విశాఖపట్నం, 4 నవంబరు 2022 శుక్రవారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

## అవినీతిని ఎంత మాత్రం సహించేది లేదు




న్యూఢిల్లీ: అవినీతిని ఎంత మాత్రం సహించేది లేదని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ చెప్పారు. అవినీతిపైనా, అవినీతిపరులపైనా చర్యలు తీసుకోవడంలో విధులను నిర్వహించే సంస్థలు ఎట్టి పరిస్థితుల్లోనూ భయపడనక్కర్లేదని, ఆత్మరక్షణలో పడవలసిన అవసరం లేదని చెప్పారు. అవినీతిపరులు ఎట్టి పరిస్థితుల్లోనూ తప్పించుకోకూడదని, వారికి రాజకీయ లేదా సాంఘిక రక్షణ లభించకూడదని చెప్పారు. విజిలెన్స్ అవేర్‌నెస్ వీక్ లో భాగంగా న్యూఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో జరిగిన కార్యక్రమంలో గురువారం ఆయన మాట్లాడారు.అవినీతి అంటే చాలా చెడ్డదని, దాని నుంచి మనం దూరంగా ఉండాలని అన్నారు. ఉదాసీనత, ఒత్తిళ్ల తయారు చేసిన వ్యవస్థను మార్చడానికి ఎనిమిదేళ్ళ నుంచి ప్రయత్నిస్తున్నామని తెలిపారు. చాలాసార్లు అవినీతిపరులను గొప్పవారిగా కీర్తిస్తుండటం కనిపిస్తోందని, వారు జైలుకెళ్లి, అవినీతిపరులని రుజువైనప్పటికీ వారిని కీర్తిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పరిస్థితి భారతీయ సమాజానికి శ్రేయస్కరం కాదన్నారు. అవినీతిపరులుగా నిర్ధరణ అయినవారికి అనుకూలంగా నేటికీ కొందరు వాదనలు వినిపిస్తున్నారన్నారు. వారికిగల కర్తవ్యం ఏమిటో వారికి తెలియజేయవలసిన బాధ్యత సమాజంపై ఉందన్నారు.అవినీతిపై చర్యలు తీసుకోవడంలో శక్తిమంతుల నుంచి వచ్చే ఒత్తిళ్ళకు తలొగ్గవద్దని దర్యాప్తు సంస్థలకు చెప్పారు. అవినీతిపరులు ఎంత శక్తిమంతులైనప్పటికీ, ఎట్టి పరిస్థితుల్లోనూ వారిని కాపాడకూడదన్నారు. "మీ వంటి సంస్థల బాధ్యత ఇది. ఏ అవినీతిపరునికీ రాజకీయ లేదా సాంఘిక మద్దతు లభించకూడదు, ప్రతి అవినీతిపరుడినీ సమాజం బోనులో నిలబెట్టాలి. ఇటువంటి వాతావరణాన్ని సృష్టించడం అవసరం" అన్నారు. ప్రభుత్వ అధికారులపై వచ్చే అవినీతి ఆరోపణలపై క్రమశిక్షణ చర్యలను సత్వరం ఓ కొలిక్కి తేవలసిన అవసరం ఉందని చెప్పారు.అక్టోబరు 31 నుంచి నవంబరు 6 వరకు విజిలెన్స్ అవేర్‌నెస్ వీక్‌ను సెంట్రల్ విజిలెన్స్ కమిషన్ నిర్వహిస్తోంది. అభివృద్ధి చెందిన దేశంగా ఎదగడం కోసం అవినీతి రహిత భారత దేశం అనే ఇతివృత్తంతో ఈ కార్యక్రమాలను నిర్వహిస్తోంది.

## ఈనెల 11,12 తేదీలలో ప్రధానమంత్రి పర్యటన



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): భారత ప్రధానమంత్రి ఈనెల 11,12 తేదీలలో విశాఖ లో పర్యటన సందర్భంగా ఆంధ్రా యూనివర్సిటీ ఇంజనీరింగ్ కాలేజ్ గ్రౌండ్స్ లో ఏర్పాట్ల గురించి అధికారులతో చర్చించి పలు సూచనలు చేసిన డిప్యూటీ సీఎం బూడి ముత్యాల నాయుడు , రాజ్యసభ ఎంపీ విజయ సాయి రెడ్డి. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డా .ఎ .మల్లికార్జున , ఏ యూ వీసీ ప్రసాద రెడ్డి , పోలీస్ కమీషనర్ సిహెచ్ శ్రీకాంత్ , జీవీఎంసీ కమీషనర్ రాజాబాబు , గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి , ఆర్డీవో హుస్సేన్ సాహెబ్ సంబంధిత జిల్లా అధికారులు , తదితరులు పాల్గొన్నారు.

## ఉగ్రవాది మహ్మద్ ఆరిఫ్ కు విధించిన మరణశిక్షను ధృవీకరించిన సుప్రీంకోర్టు



న్యూఢిల్లీ: 2000వ సంవత్సరం డిసెంబర్ నెలలో ఎర్రకోటపై దాడికి పాల్పడినందుకు లష్కరే తోయిబా (ఎల్‌ఈటీ) ఉగ్రవాది మహ్మద్ ఆరిఫ్ అలియాస్ అష్ఫాక్‌కు విధించిన మరణశిక్షను సుప్రీంకోర్టు గురువారం ధృవీకరించింది. ఆరిఫ్ రివ్యూ పిటిషన్‌ను తిరస్కరించింది.సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి యుయు లలిత్ నేతృత్వంలోని ధర్మాసనం, దోషి రివ్యూ పిటిషన్‌నుతిరస్కరించింది. నేరం (మిగతా 2లో)

## అయ్యన్నపాత్రుడి ఎన్‌వోసీని ఫోర్జరీ చేశారు: సునీల్ నాయక్



మంగళగిరి: ఎన్‌వోసీని ఫోర్జరీ చేశారనే అభియోగాలతోనే మాజీ మంత్రి అయ్యన్నపాత్రుడును అరెస్ట్ చేసినట్లు ఏపీ సీఐడీ డీఐజీ సునీల్ నాయక్ తెలిపారు.అయ్యన్నను ఏ1గా, ఆయన కుమారులు విజయ్ ఏ2, రాజేశ్ ఏ3గా ఎఫ్ఐఆర్‌లో చేర్చినట్లు చెప్పారు. మంగళగిరిలోని సీఐడీ కార్యాలయంలో సునీల్ నాయక్ మీడియాతో మాట్లాడారు. ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సంతకాన్ని ఫోర్జరీ చేశారని.. ఇది మామూలు విషయం కాదన్నారు. ఐపీసీ 464, 467, 471, 474, రెడ్ విత్ 120-బి, 34 సెక్షన్ల కింద కేసు నమోదు చేసినట్లు ఆయన వివరించారు.

ఇంటి గోడ కూల్చివేత అంశంలో ఫోర్జరీ పత్రాలు సమర్పించారనే అభియోగాలపై గురువారం వేకువజామున నర్సీపట్నంలో అయ్యన్నపాత్రుడు, ఆయన కుమారులను పోలీసులు అరెస్ట్ చేశారు. గోడ దూకి అయ్యన్న ఇంట్లోకి పోలీసులు ప్రవేశించారు. అరెస్ట్ చేసిన అనంతరం అయ్యన్నతో పాటు విజయ్, రాజేశ్‌ను విశాఖపట్నంలోని సీఐడీ కార్యాలయానికి తరలించారు. సాయంత్రంలోపు కోర్టులో వారిని హాజరుపరచనున్నట్లు పోలీసులు తెలిపారు. సింహాచలం పీహెచ్‌సీలో అయ్యన్న, ఆయన కుమారులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. అయ్యన్న అరెస్ట్‌పై ఏపీ వ్యాప్తంగా తెదేపా శ్రేణులు ఎక్కడికక్కడ నిరసనలు కొనసాగిస్తున్నారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నించినందునే అక్రమంగా వారిని అరెస్ట్ చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

## పారిపోయిన బాలికలను పట్టిన పోలీసులు

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): నగరంలోని క్వీన్ మేరీ స్కూల్ కు చెందిన నలుగురు విద్యార్థినులు చదువు ఒత్తిడి తట్టుకోలేక, సినిమాల ప్రభావంతో మరియు యూట్యూబ్ వీడియోలు చూసి ఆకర్షితులయి,ఉత్తరము వ్రాసి పెట్టి ఇంటి నుండి వెళ్లిపోయిన విషయం విధితమే..

కుటుంబ సభ్యుల ఫిర్యాదు తో నగర కమిషనర్ వెంటనే ఏ.డి.సి.పి శ్రావణ్ కుమార్ గారి ఆధ్వర్యంలో ఐదు టీం లను ఏర్పాటు చేశారు.

తక్షణం వారి ఆచూకీ కోసం వెతికిన టీం లు వారిని గాజువాక లో సుధా సిల్వర్ జ్యువలరీ షాప్ వద్ద (మిగతా 2లో)

## జర్నలిస్టులకు ప్రభుత్వ సహకారం



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): రాష్ట్ర వ్యాప్తంగా జర్నలిస్టుల పెండింగ్ సమస్యలు పరిష్కరించేందుకు ప్రభుత్వం కృతనిశ్చయముతో ఉందని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పార్లమెంటరీ నాయకులు, రాజ్యసభ సభ్యులు వి.విజయ సాయిరెడ్డి హామీ ఇచ్చారు.. గురువారం ఇక్కడ మద్దిల పాలెం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విజయ సాయి రెడ్డి తో పాటు ఆ పార్టీ ప్రాంతీయ సమన్వయకర్త, తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మన్ వై వి సుబ్బారెడ్డిలను

వైజాగ్ జర్నలిస్టుల ఫోరం అధ్యక్షుడు, జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి గంట్ల శీను బాబు మర్యాదపూర్వకంగా కలుసుకొని సత్కరించారు. ఈ సందర్భముగా

జర్నలిస్టులకు సంబంధించిన ఇళ్ల స్థలాలతో పాటు పలు అంశాలను వీరి వద్ద ప్రస్తావించారు.

ప్రభుత్వం ఆయా సమస్యలు పరిష్కారానికి అవసరమైన మేరకు చర్యలు చేపడుతుందన్నారు. వీరికి శ్రీను బాబు ధన్యవాదాలు తెలిపారు.

## అర్ధరాత్రి అయ్యన్నపాత్రుడి అరెస్ట్ : కేసు కొట్టివేసిన కోర్టు



అయ్యన్నపాత్రుడిని విశాఖపట్నం చీఫ్ మెట్రో పాలిటన్ మెజిస్ట్రేట్ కోర్టులో హాజరు పరచగా సీఐడీ నమోదు చేసిన కేసు చెల్లదని కోర్టు వెంటనే కొట్టివేసింది. ఈ కేసులో 467 సెక్షన్ వర్తించదని న్యాయస్థానం స్పష్టం చేసింది.



నర్సీపట్నం, (విశాఖ సమాచారమ్): ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించి గోడ నిర్మించారని ఆరోపిస్తూ గతంలో మున్సిపాలిటీ అధికారులు పోలీసుల సహకారంతో ఒక అర్ధరాత్రి జరిపిన హంగామా బుధవారం రాత్రి మరో కోణంలో కొనసాగింది. అప్పట్లో తనకు గోడ కట్టుకునేందుకు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు నిరభ్యంతర పత్రం ఇచ్చారని అయ్యన్నపాత్రుడు సమర్పించిన ఆధారంతో మున్సిపాలిటీ అధికారులు తాత్కాలికంగా ఆ సమస్యను వాయిదా వేశారు.

అయితే అయ్యన్నపాత్రుడు, ఆయన కుమారులు విజయ్, రాజేష్‌లు సమర్పించిన ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు నిరభ్యంతర పత్రం నకిలీదని, దానిని వారు ముగ్గురూ ఫోర్జరీ చేశారని ఆరోపిస్తూ సీఐడీ పోలీసులు బుధవారం అర్ధరాత్రి అయ్యన్నపాత్రుడి ఇంటిపై దాడి చేసి అయ్యన్నపాత్రుడితో సహా ఆయన కుమారుడు రాజేష్‌ను అరెస్టు చేశారు. అనంతరం వైద్య పరీక్షలు నిర్వహించి గురువారం నాడు కోర్టులో హాజరుపరిచారు. ఈ సందర్భంగా అయ్యన్నపాత్రుడికి మద్దతుగా వెళ్లిన తెలుగుదేశం నాయకులు పల్లా శ్రీనివాస్, ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు, ప్రణవ్ గోపాల్ తదితరులను కూడా పోలీసులు అరెస్టు చేశారు.

## విశాఖలో ఆదిశంకరుని భారీ విగ్రహం



విశాఖలో ఆదిశంకరాచార్యుల వారి భారీ విగ్రహాన్ని ఏర్పాటు చేయదలిచామని విశాఖ శ్రీ శారదా పీఠాధిపతులు స్వరూపానందేంద్ర స్వామి తెలిపారు. ప్రపంచాన్ని ఆకర్షించేలా శంకరుల ప్రతిమ ఉంటుందని అన్నారు.

కోనసీమ జిల్లా ముక్కామలలో కంచి కామకోటి పీఠాధిపతులు శంకర విజయేంద్ర సరస్వతిని స్వరూపానందేంద్ర, ఉత్తరాధికారి స్వాత్మానందేంద్ర స్వాములు కలిసారు. ఈ సందర్భంగా వైదిక, ఆధ్యాత్మిక, సంప్రదాయపరమైన పలు అంశాలు ఇరువురి మధ్య చర్చకు వచ్చాయి, స్వరూపానందేంద్ర స్వామి మాట్లాడుతూ వానప్రస్థంలోకి అడుగు పెడుతున్న వృద్ధ దంపతుల కోసం పురాణ, వేదాంత పరమైన ధర్మ సందేహాల నివృత్తికి ప్రత్యేక కోర్సును ప్రవేశపెట్టే ఆలోచన ఉందని విజయేంద్ర సరస్వతి దృష్టికి తీసుకొచ్చారు. 2 - 3 సంవత్సరాల నిడివితో కోర్సును రూపొందించాలని భావిస్తున్నామని (మిగతా 2లో)

## సమన్వయంతో పనులు నిర్వహించాలి



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): భారత ప్రధానమంత్రి విశాఖ నగర పర్యటనకు అనుగుణంగా అవసరమైన పనులను సకాలంలో పూర్తిచేసే దిశగా పనిచేయాలని జీవీఎంసీ కమీషనర్ పి. రాజ బాబు అన్నారు. కార్యక్రమ ఏర్పాట్లు వివిధ శాఖల అధికారులు సమన్వయంతో చేస్తే ఇది సాధ్యపడుతుందని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. గురువారం ఉదయం ఆయన ఆంధ్రవిశ్వవిద్యాలయాన్ని సందర్శించారు. ముందుగా ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డితో ఆయన భేటీ అయ్యారు. ఏయూ పూర్వ విద్యార్థి అయిన రాజ బాబును ఏయూ వీసీ పుష్పగుచ్ఛం అందజేసి అభినందించారు. అనంతరం ఏయూ పాలక మండలి సమావేశ మందిరంలో పోలీసు, జీవీఎంసీ, ఆర్ అండ్ బి, విద్యుత్, ఏయూ విభాగాధిపతులతో సమావేశమయ్యారు.

ప్రధానమంత్రి పర్యటన నేపథ్యంలో ఏయూలో జరిగే బహిరంగ సమావేశానికి అవసరమైన ఏర్పాట్లు చేయడం, రహదారులు, మైదానాలు సిద్ధం చేయడం, విద్యుత్, రహదారులు, పారిశుధ్య నిర్వహణ, పార్కింగ్ తదితర అంశాలపై విస్తృతంగా చర్చించారు. వివిధ శాఖల సిబ్బందికి దిశానిర్దేశం చేశారు. కార్యక్రమంలో ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్, ఏయూ చీఫ్ ఇంజనీర్ ఆర్.శంకర రావు తదితరులు పాల్గొన్నారు.

## ఆరిలోవ రైతుబజారు పనులకు శంకుస్థాపన



ఆరిలోవ, (విశాఖ సమాచారమ్): జీవీఎంసీ 10 వ వార్డు ఎర్ని దుర్గ మాంబ ఆలయం ఎదురుగా ఉన్న డెయిరీఫారం ప్రభుత్వ స్థలంలో ఆరిలోవ పరిసర ప్రాంతాల ప్రజలకు రైతు బజార్ ను ఏర్పాటు చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. నాణ్య మైన, మార్కెట్ ధరకే కాయగూరలు అందించేందుకు రైతు బజారు అవసరం ఉందని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి (మిగతా 2లో)

ఈస్ట్ కోస్ట్ రైల్వే
A1, A & B క్యాటగిరి రైల్వే స్టేషన్లు వద్ద జనరల్ మైనర్ యూనిట్ /స్పెషల్ మైనర్ యూనిట్ క్యాటరింగ్ స్టాల్

| వరుస నెం. | ఇ-టెండరు ప్రకటన నెం. & తేదీ | టెండరు పేరు |
|---|---|---|
| CS-1 | ET-SRDCM-CATG-DVD-CS-1 Dt. 31.10.2022 | దువ్వాడ స్టేషన్, ప్లాట్ ఫారం నెం. 1 వద్ద జనరల్ మైనరు యూనిట్ నెంబర్ / పేరు CS-1 క్యాటరింగ్ సర్వీసులు (జ్యూస్ స్టాల్) ఏర్పాటు |
| CS-2 | ET-SRDCM-CATG-DVD-M-2 Dt. 31.10.2022 | దువ్వాడ స్టేషన్, ప్లాట్ ఫారం నెం. 1 వద్ద మిల్క్ స్టాల్ యూనిట్ నెంబర్ / పేరు M-2 క్యాటరింగ్ సర్వీసులు ఏర్పాటు |
| CS-3 | ET-SRDCM-CATG-VSKP-CS-3 Dt. 31.10.2022 | విశాఖపట్నం స్టేషన్, ప్లాట్ ఫారం నెం. 2/3 వద్ద జనరల్ మైనరు యూనిట్ నెంబర్ ఉమెన్/ పేరు CS-3 క్యాటరింగ్ సర్వీసులు ఏర్పాటు |
| CS-4 | ET-SRDCM-CATG-VSKP-CS-4 Dt. 31.10.2022 | విశాఖపట్నం స్టేషన్, ప్లాట్ ఫారం నెం. 6/7 వద్ద జనరల్ మైనరు యూనిట్ నెంబర్ ఉమెన్/ పేరు CS-4 క్యాటరింగ్ సర్వీసులు ఏర్పాటు |
| CS-5 | ET-SRDCM-CATG-VSKP-CS-5 Dt. 31.10.2022 | విశాఖపట్నం స్టేషన్, ప్లాట్ ఫారం నెం. 8 వద్ద జనరల్ మైనరు యూనిట్ నెంబర్ ఉమెన్/ పేరు CS-5 క్యాటరింగ్ సర్వీసులు ఏర్పాటు |
| CS-6 | ET-SRDCM-CATG-VSKP-CS-6 Dt. 31.10.2022 | విశాఖపట్నం స్టేషన్, సర్క్యులేటింగ్ ఏరియా (ప్లాట్ ఫారం నెం. 8 వైపుగా) వద్ద జనరల్ మైనరు యూనిట్ నెంబరు/ పేరు CS-6 క్యాటరింగ్ సర్వీసులు ఏర్పాటు. |
| CS-7 | ET-SRDCM-CATG-VZM-CS-7 Dt. 31.10.2022 | విజయనగరం స్టేషన్, ప్లాట్ ఫారం నెం. 2/3 వద్ద జనరల్ మైనరు యూనిట్-ఉమెన్ నెంబర్ / పేరు CS-7 క్యాటరింగ్ సర్వీసులు ఏర్పాటు |
| CS-8 | ET-SRDCM-CATG-VZM-CS-8 Dt. 31.10.2022 | విజయనగరం స్టేషన్, ప్లాట్ ఫారం నెం. 2/3 వద్ద జనరల్ మైనరు యూనిట్ ఉమెన్ నెంబర్ / పేరు CS-8 క్యాటరింగ్ సర్వీసులు ఏర్పాటు |
| CS-9 | ET-SRDCM-CATG-SCM-CS-9 Dt. 31.10.2022 | సింహాచలం స్టేషన్, ప్లాట్ ఫారం నెం. 1 వద్ద జనరల్ మైనరు యూనిట్ నెంబర్ ఉమెన్ / పేరు CS-9 క్యాటరింగ్ సర్వీసులు ఏర్పాటు |

GMU/SMU క్యాటగిరి: GMU (వ.నెం. 1, 2 & 6 కొరకు), GMU ఉమెన్: (వ.నెం. 3 నుండి 5 & 7 నుంచి 9 వరకు కొరకు). టెండరు విలువ 1 సంవత్సరమునకు: (వ.నెం. 1 కొరకు) రూ. 1,11,110/-, (వ.నెం. 2 కొరకు) రూ. 1,97,778/-,(వ.నెం. 3 నుండి 6 కొరకు) రూ. 5,25,000/-, (వ.నెం. 7 & 8 కొరకు) రూ. 3,00,000/-, (వ.నెం. 9 కొరకు) రూ. 95,000/-, బయానా: (వ.నెం. 1, 2 & 7 నుంచి 9 వరకు) రూ. 25,000/-, (వ.నెం. 3 నుంచి 6 వరకు) రూ. 1,00,000/-. టెండరు కాలం: (అన్ని టెండర్లకు) 5 సంవత్సరములు, టెండరు క్యాటగిరి: (అన్ని టెండర్లకు) ఆదాయం (ఎర్నింగ్).
టెండరు తెరచు తేదీ & సమయం: (అన్ని టెండర్లకు) 22.11.2022న 1100 గంటలు
పూర్తి వివరములు & టెండరు డాక్యుమెంట్లు లభించు వెబ్‌సైట్: https://www.ireps.gov.in
PR-665/N/22-23 సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్/ వాల్తేరు

## (మొదటి పేజీ తరువాయిలు)

### ఉగ్రవాది మహ్మద్ ఆరిఫ్ కు విధించిన మరణశిక్షను ధృవీకరించిన సుప్రీంకోర్టు

రుజువైనందున దోషి పిటిషన్ ను జస్టిస్ బేల ఎం. త్రివేదితో కూడిన ధర్మాసనం తిరస్కరించింది. ఎర్రకోట దాడిలో ఇద్దరు ఆర్మీ జవాన్లు సహా ముగ్గురు మరణించారు. ఎర్రకోట దాడిలో అరెస్టయిన ఎల్ఈటి ఉగ్రవాది మహ్మద్ ఆరిఫ్‌కు వేసిన ఉరిశిక్షను సుప్రీంకోర్టు ధృవీకరించింది. 2011 అగస్టులో ఆయన రివ్యూ పిటిషన్‌ను సుప్రీంకోర్టు కూడా కొట్టివేసింది. అయితే 2016లో ఆయన రివ్యూ పిటిషన్‌ను మళ్లీ విచారించాలని సుప్రీంకోర్టు నిర్ణయించింది. 2005నవంబర్ నెలలో ట్రయల్ కోర్టు ఆరిఫ్‌కు మరణశిక్ష విధించింది. ఇద్దరు రాజ్‌పుతానా రైఫిల్స్ జవాన్లు, ఒక పౌరుడిని చంపినందుకు ట్రయల్ కోర్టు ఆరిఫ్‌కు రూ.4.35 లక్షల జరిమానా విధించింది. 2007లో ఢిల్లీ హైకోర్టు ఆరిఫ్‌కు మరణశిక్షను సమర్థించింది.

### పారిపోయిన బాలికలను పట్టిన పోలీసులు

పట్టుకోవడం జరిగినది. సి.పి గారి అదేశాలతో ఏ.డి.సి.పి శ్రావణ్ కుమార్ గారు మరియు వారి టీం లు ప్రత్యేక దృష్టి పెట్టి తక్షణం చేదించడం జరిగినది.

నగర పోలీసులు వారిని వెంటనే పట్టుకోవడం తో సదరు బాలికల కుటుంబ సభ్యులతో పాటూ ప్రజలు కూడా హర్షించారు.

### విశాఖలో ఆదిశంకరుని భారీ విగ్రహం

తెలిపారు. విశాఖ శారదా పీఠాధిపతుల యోచన పట్ల విజయేంద్ర సరస్వతి హర్షం వ్యక్తం చేసారు. అర్చకత్వం, ఆలయ సంపద పరిరక్షణ తదితర అంశాలపై కూడా చర్చించారు. హైందవ ధర్మ పరిరక్షణకు విశాఖ

శ్రీ శారదాపీఠం చేపడుతున్న కృషిని ఎప్పటికపుడు తెలుసుకుంటున్నామని విజయేంద్ర సరస్వతి అన్నారు. తెలుగు రాష్ట్రాల్లో ధర్మం కోసం ధైర్యంగా మాట్లాడే పీఠాధిపతులు స్వరూపానందేంద్ర స్వామేనని పేర్కొన్నారు. గురువులు జయేంద్ర సరస్వతీ స్వామితో కలిసి అనేకసార్లు విశాఖ శ్రీ శారదాపీఠాన్ని సందర్శించిన విషయాన్ని గుర్తుచేసుకున్నారు.

పీఠం నుంచి వెలువడిన అనేక వేదాంత గ్రంధాలను పరిశీలించినట్లు తెలిపారు. అమలాపురం ఎంపీ అనూరాధ, పి గన్నవరం ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు యతీంద్రులను కలిసి ఆశీస్సులు అందుకున్నారు. ముక్కామలలో నిర్వహించిన బ్రహ్మసత్ర మహోత్సవం ముగింపు కార్యక్రమానికి పీఠాధిపతులు హాజరయ్యారు. పుష్పగిరి పీఠాధిపతులు విద్యా శంకర భారతి కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

### ఆరిలోవ రైతుబజారు పనులకు శంకుస్థాపన

పేర్కొన్నారు. గురువారం ఆమె 2వ జోన్ ఆరిలోవ జిల్లా ప్రజా పరిషత్ హై స్కూల్ ప్రక్కన ఉన్న అర ఎకరం ఖాళీ స్థలంలో రైతు బజారు నిర్మాణం కొరకు మార్కెట్ శాఖ వారి నిధులతో సుమారు 80 లక్షల వ్యయంతో తూర్పు నియోజకవర్గం అక్రమాన్ని విజయనిర్మల, మార్కెటింగ్ శాఖ చైర్మన్ అల్ప కృష్ణ తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ ఆరిలోవ ప్రాంత ప్రజలకు రైతుల నుండి నేరుగా నాణ్యమైన తాజా కాయ గూరలు అందించేందుకు 60 దుకా ణాలు నిర్మాణం పనులకు నేడు శంకుస్థాపన చేయడం జరిగిందని, ఆరిలోవ ప్రాంత ప్రజలు సుదీర్ఘ ప్రాంతం వెళ్లి కాయగూరలు తెచ్చు కుంటున్నారని దీనివలన సమయం వృధా అవుతుందని అలాగే ఆ ప్రాంత ప్రజలకు అసౌకర్యంగా ఉంటుందని తెలిపారు. రెండు దశాబ్దాల క్రితం నుంచి ఆరిలోవ ప్రాంత ప్రజలకు రైతు బజార్ కావాలని డిమాండ్ ఉందని, వారి చిరకాల వాంఛ నేటితో ఆ కల నెరవేరుతుందని ఈ రైతు బజార్ నిర్మాణం పనులు తక్షణమే ప్రారంభించి త్వరలో ఆ ప్రాంత ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సంబంధించిన కాంట్రాక్టర్కు ఇంజనీరింగ్ అధికారులకు ఆదేశించడం జరిగింది. దీనిపై ఆరిలోవ ప్రాంత ప్రజలు పెద్ద ఎత్తున హర్షద్వానాలు వ్యక్తం చేస్తున్నారన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రజలకు మౌలిక వసతులే కల్పంగా ఆయా ప్రాంతాల ప్రజలకు ఏ అవసరమో అవి తీర్చడంలో ముందున్నారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఆనాడు పాదయాత్రలో ఇచ్చిన ప్రతి హామీని జగనన్న నెరవేస్తున్నారని తెలిపారు. అలాగే ఈ రైతు బజారు నిర్మాణానికి సహాయ సహకారాలు అందించిన జాయింట్ కలెక్టర్ కి నగర మేయర్ కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ఆల్ప కృష్ణ , మార్కెటింగ్ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ షేక్ యాసిన్, ఇంజనీర్ కెనడి, మాజీ మార్కెటింగ్ శాఖ చైర్మన్ అల్లంపల్లి రాజబాబు, 10 వ వార్డు వైసీపీ ఇన్చార్జ్ జగ్గు పిల్లల అప్పలరాజు , ఎడ్యుకేషన్ డైరెక్టర్ పతివాడ వెంకటలక్ష్మి కనకరాజు, సీనియర్ నాయకులు ఒమ్మి శ్రీను 11వ వార్డు వైసిపి అధ్యక్షులు సత్యనారాయణ , వార్డు బీసీ సెల్ అధ్యక్షులు బోనీ శ్రీనివాసరావు , మార్కెటింగ్ శాఖ డైరెక్టర్లు ప్రసునా రెడ్డి , చొక్కా వరలక్ష్మి ,రవికుమార్ ,నాగమణి, సుమిత్ర ,ఆలీ మా ఖాన్ , శ్రీనివాస్ , గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## షెడ్యూల్డ్ కులాల సంక్షేమ కమిటీ పర్యటన

**విజయనగరం:** జిల్లాలో షెడ్యూల్డ్ కులాల సంక్షేమ కమిటీ పర్యటన ఈ నెల 14 నుండి 16 వరకు జరుగుతున్నట్లు జిల్లా కలెక్టర్ సూర్య కుమారి ఒక ప్రకటనలో తెలిపారు. 14 న రాత్రి 9 గంటలకు విజయనగరం చేరుకొని రాత్రి బస చేస్తారని తెలిపారు. 15వ తేదీన ఉదయం 10 గంటలకు అన్ని శాఖలకు చెందిన రోస్టర్ రిజిస్టర్లను పరిశీలిస్తారు. అనంతరం రాత్రి బస చేస్తారు. 16 న ఉదయం 10 గంటలకు కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ తో కలసి జిల్లా అధికారులతో రూల్ ఆఫ్ రిజెర్వేషన్, సంక్షేమ పథకాల అమలు పై సమీక్షిస్తారని తెలిపారు. సాయంత్రం 7.30 కు బయలు దేరి విజయవాడ కు వెళ్తారని తెలిపారు.

## 108 మంది మహిళా పృచ్ఛకులతో త్రయోదశ శతావధానం




శ్రీభాషామహాసహస్రావధాని, అభినవతుక బ్రహ్మశ్రీ వద్దిపర్తి పద్మాకర్ గురుదేవుల త్రయోదశ శతావధాన కార్యక్రమం

"సప్తఖండ అవధాన సాహితీ ఝరి - త్రయోదశ శతావధానం - అష్టోత్తర శత మహిళా పృచ్ఛకురాండ్రతో సరస్వతీ సమర్చనం" అనే అపూర్వ శతావధాన కార్యక్రమం విజయవంతమైంది..

"సప్తఖండ అవధాన సాహితీ ఝరి - త్రయోదశ శతావధానం - అష్టోత్తర శత మహిళా పృచ్ఛకురాండ్రతో సరస్వతీ సమర్చనం" అనే అపూర్వ శతావధాన కార్యక్రమం విజయవంతమైంది. ప్రపంచ వ్యాప్తంగా వివిధ దేశాల నుంచి సుమారు 108 మంది మహిళా శిరోమణులు ఇందులో పాల్గొన్నారు. ఏలూరు వేదికగా "సప్త ఖండ అవధాన సార్వభౌమ" బ్రహ్మశ్రీ వద్దిపర్తి పద్మాకర్ (శ్రీ ప్రణవ పీఠం) ఈ కార్యక్రమాన్ని అత్యద్భుతంగా నిర్వహించారు.

ప్రారంభోత్సవ సభలో బీజేపీ మాజీ ప్రధాన కార్యదర్శి, మధ్యప్రదేశ్ బీజేపీ రాష్ట్ర ఇంచార్జ్ పోల్సాని మురళీధరరావు హాజరై సభను ప్రారంభించారు. రెండు రోజుల పాటు జరిగిన ఈ శతావధానంలో ప్రపంచ వ్యాప్తంగా ఉన్న అంతర్జాతీయ తెలుగు సంస్థలకు చెందిన 108 మంది మహిళలు పృచ్ఛకలుగా పాల్గొన్నారు. 78 సమస్యలు, 33 ఆశువులు, నలుగురి అప్రస్తుత ప్రసంగాలతో సభ జరిగింది. మూడవ రోజు ఉదయం జరిగిన ధారణ సభ నయనానందకరంగా ఒక పండుగ వాతావరణాన్ని సృష్టించింది. అయితే.. అవధాన కళా మౌళి", బ్రహ్మశ్రీ వద్దిపర్తి పద్మాకర్.. కార్యక్రమాన్ని ప్రత్యక్షంగా, అంతర్జాలంలో తిలకిస్తున్న సాహితీ ప్రియులను ఆశ్చర్యపరిచారు. రెండు రోజుల్లో పూరణ చేసిన 78 సమస్యలను కేవలం 55 నిమిషాల్లో ఆశ్చర్యకరంగా ధారణ చేశారు. ఈ నేపథ్యంలో 'మహాధారణ అయిన తరువాత కూడా మరొక సమస్య తీసుకుని పూరణ చేయడం అసాధారణం. అంతేకాదు ఈ అవధానంలో అన్నీ సమస్యాంశాలను తీసుకోవడం కూడా మరొక నూతన ప్రయోగం' అని ప్రణవ పీఠం స్వచ్ఛంద కార్య నిర్వాహకురాలు కృష్ణ పద్మ (టెక్సాస్) తెలియజేశారు. అనంతరం జరిగిన విజయోత్సవ సభలో భారతదేశం పూర్వ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన.. తెలుగు భాషలో ప్రత్యేకమైన ప్రక్రియగా అవధానానికి ఉన్న స్థానం సుస్థిరమని అభిప్రాయపడ్డారు. మహిళా పృచ్ఛకులతో అవధాన కార్యక్రమాన్ని నిర్వహించడం అభినందనీయం అని అన్నారు.

ఈ కార్యక్రమంలో డాక్టర్ కోలవెన్ను మలయవాసిని, డాక్టర్ శారదా పూర్ణ సుసర్ల శొంఠి, బులుసు అపర్ణ, మా శర్మ, డాక్టర్ సుహాసిని ఆనంద్ కొమరగిరి, పాలడుగు శ్రీచరణ్‌తో పాటు ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తెలుగు భాషాభిమానులు, తెలుగు సంఘాల ప్రతినిధులు అతిథులుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి సహాయ సహకారాలు అందించిన అంతర్జాతీయ తెలుగు సంస్థలకు కృష్ణ పద్మ ధన్యవాదాలు తెలిపారు. ముఖ్యంగా ఉత్తర అమెరికా ఖండం - తెలుగు తల్లి కెనడా - లక్ష్మి రాయవరపుబీ యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికా - యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికా, ప్రణవ పీఠం నుంచి రావు తల్లాప్రగడ ఆసియా ఖండం - మలేషియా తెలుగు సంఘం - డా. వెంకట ప్రతాప్, సత్య మల్లులబీ ఆఫ్రికా ఖండం - దక్షిణ ఆఫ్రికా సాహిత్య వేదిక - రాపోలు సీతారామరాజు తదితులకు కృతజ్ఞతలు తెలిపారు. కవిగా, సంగీతవేత్తగా, పౌరాణికులుగా, ప్రవచనకర్తగా, శ్రీ ప్రణవపీఠ స్థాపకులుగా, త్రిభాషా కోవిదులుగా అవధాన ఋషి మండలంలో విశిష్ట స్థానాన్ని పొందిన వద్దిపర్తిని సభికులు కొనియాడారు. కరోనా కాలాన్ని అద్భుతంగా సద్వినియోగం చేసుకొని, అందివచ్చిన ఆధునిక సాంకేతికతను అపురూపంగా, అపూర్వంగా మలచుకున్న ఘనత ఆయనకే దక్కిందని అభిప్రాయపడ్డారు. "సప్తఖండ అవధాన సాహితీ ఝరి" ఎన్నో ప్రపంచ రికార్డులను సొంతం చేసుకోవడమే దీనికి నిదర్శనం అన్నారు.

'తాజగా జరిగిన శతావధానం అపూర్వమైనది. ప్రపంచంలోని సప్త ఖండాల నుంచి అందరూ మహిళా పృచ్ఛకులు కలిసి ఇంత పెద్ద స్థాయిలో 'శతావధానం' నిర్వహించడం ఘనతరమైన సారస్వత సాహసం. ఇది ముందెన్నడూ జరగని అపురూప దృశ్యం. 'పద్యం మన సంపద. అవధానం మన సంతకం' అనే నినాదంతో ముందుకెళ్తున్న ప్రతీ కవీ ధన్యులే. ఈ క్రమంలోనే బ్రహ్మశ్రీ వద్దిపర్తి పద్మాకర్ పరమ ధన్యులు, సరస్వతీ స్వరూపులు' అని స్వచ్ఛంద కార్య నిర్వాహకురాలు కృష్ణ పద్మ అన్నారు. సప్తఖండాల నుండి వివిధ దేశాల సాహిత్య నిపుణులు పాల్గొన్న ఈ సాహిత్య కార్యక్రమం అంగరంగా వైభవంగా జరిగింది. ఏ దేశమేగినా.. ఎందు కాలిడినా.. ఏ పీఠమెక్కినా.. ఎవ్వరేమనినా పొగడరా నీతల్లి భూమి భారతిని. నిలుపరా నీ జాతి నిండు గౌరవము అన్న నానుడితో సభ జయప్రదంగా ముగిసింది.

## ఈ నెల 23 నుండి డిసెంబర్ 9 వరకు పట్టభద్రుల ముసాయిదా జాబితా లో అభ్యంతరాలు, వ్యక్తిగత క్లెయిములు స్వీకరించవచ్చు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** పట్టభద్రుల శాసన మండలి ఓటరు నమోదుకు సంబంధించి వ్యక్తిగత క్లెయిములను మరియు ముసాయిదాలో అభ్యంతరాలను ఈ నెల 23 నుండి డిసెంబర్ 9వ తేదీవరకు స్వీకరించవచ్చని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా జిల్లా కలెక్టర్లకు స్పష్టం చేసారు. గురువారం డ్రాఫ్ట్ పబ్లికేషన్, ఓటర్ల జాబితా, పట్టభద్రుల శాసన మండలి వ్యక్తిగత ఓటరు నమోదు, క్లెయిములు తదితర అంశాలపై గురువారం సాయంత్రం జిల్లా కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లు, జిల్లా ఎన్నికల అధికారులు, ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారులతో విజయవాడ నుండి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా మాట్లాడుతూ శాసనమండలి పట్టభద్రుల ఓటరు నమోదుకు సంబంధించి ఈ నెల 7వ తేదీ ధరఖాస్తు లు సేకరణ కు చివరి తేది అని కాని డ్రాఫ్ట్ ప్రచురణ 23 న జరుగుతుంది అనీ డ్రాఫ్ట్ అయ్యాక డిసెంబర్ 9వరకు వ్యక్తిగత నమోదు, ముసాయిదాలో అభ్యంతరాలు పట్టభద్రుల నుండి స్వీకరించవచ్చని తెలిపారు. అలాగే కొన్ని జిల్లాల్లో ఉండవలసిన ఓటర్ల శాతం కంటే అధిక సంఖ్యలో ఓటర్లు ఉన్నట్లు గమనించడం జరిగిందని, ఎక్కువగా ఓటర్లు ఉన్న ప్రాంతాల్లో మరలా సర్వే చేసి వాటిని సరిచేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన. ఆధార్ సీడింగ్ విషయమై జిల్లాల వారీగా సమీక్షించారు. ఈ నెల 19 వ తేది వరకు ఆఫ్ లైన్ అప్లికేషన్ వెరిఫికేషన్, అప్ లోడింగ్ తదితర కార్యక్రమాలను చేపట్టాలన్నారు. గత ఎన్నికలలో ఓటరు నమోదు కంటే అధికంగా ఓటరు నమోదుకు కృషి చేయాలన్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా.ఎ.మల్లిఖార్జున మాట్లాడుతూ జిల్లాలో ఈ నెల 6వ తేదిన ఓటరు ఐడి కార్డుతో ఆధార్ సీడింగ్ మరియు పట్టభద్రుల నియోజక వర్గం నమోదు విషయమై ప్రత్యేక క్యాంప్ నిర్వహించడం జరుగుతుందన్నారు. అదే విదంగా గతంలో నమోదైన ఓటర్ల కంటే అధికంగా ఓటరు నమోదు కార్యక్రమాన్ని చేపట్టే విదంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. విశాఖ జిల్లా నుండి సుమారు 2 లక్షల మంది ఓటర్లుగా నమోదుకు ప్రయత్నిస్తున్నామన్నారు. శ్రీకాకుళం, అల్లూరి సీతారామరాజు, అనకాపల్లి జిల్లాలలో పట్టభద్రుల ఓటర్ల నమోదుకు సంబంధిత జిల్లాల ఇ.ఆర్.ఓలతో మాట్లాడి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామన్నారు.

ఈ సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ కె.ఎస్.విశ్వనాధన్, జిల్లా రెవెన్యూ అధికారి శ్రీనివాసమూర్తి, ఆర్.డి.ఓ హుసేన్ సాహెబ్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## వ్యర్థాల నిర్వహణపై ప్రజలకు అవగాహన కల్పించండి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** వార్డులో చెత్త అధికంగా పడే ప్రదేశాలను గుర్తించి అక్కడ ప్రజలు బహిరంగ ప్రదేశాలలో చెత్త వేయకుండా చర్యలు తీసుకోవాలని జివిఎంసి కమిషనర్ పి రాజబాబు ప్రజారోగ్య విభాగానికి ఆదేశించారు. గురువారం ఆయన జోన్-4, 36వ వార్డు పరిధిలోని రంగరిజ్ వీధి, పూర్ణ మార్కెట్, తదితర ప్రాంతాలలో వార్డు కార్పొరేటర్ మాసిపోగు మేరీ జోన్స్ తో కలిసి పర్యటించారు.

ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ చెత్తని నిర్వహణలో రాజీ లేకుండా పని చేయాలని, చెత్త పడే ప్రదేశాలను గుర్తించి ప్రజలకు అవగాహన కల్పించి చెత్త పడకుండా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ప్రతి రోజు తడి-పొడి చెత్తను పారిశుద్ధ కార్మికులకు అందించాలని స్థానిక ప్రజలకు సూచించారు. ప్రతిరోజు చెత్త వాహనం వచ్చే సమయం, విద్యుత్తు దీపాలు, త్రాగునీరు సరఫరా మొదలైన వాటిపై ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు సేంద్రియ ఎరువు తయారు చేసే విధానంపై అవగాహన పెంచాలని అధికారులను ఆదేశించారు. రామ చంద్ర పాఠశాల వద్ద చెత్త ఎక్కువగా పడుతున్నట్లు స్థానికులు కమిషనర్ కు తెలపగా సచివాలయ శానిటరీ కార్యదర్శిని, శానిటరీ ఇన్స్పెక్టర్ ను చెత్త వెయ్యనీయకుండా ప్రజలకు అవగాహన కల్పించాలని ఆదేశించారు. సత్యనారాయణ స్వామి గుడి నుంచి పూర్ణ మార్కెట్ రోడ్డు నిర్మాణం అసంపూర్తిగా ఉన్నందున ఆ పని చేపట్టాలని స్థానిక కార్పొరేటర్ కమిషనర్ కు తెలపగా పరిశీలిస్తామని కమిషనర్ తెలిపారు. అనంతరం స్థానికంగా ఏర్పాటు చేసిన సీజనల్ వ్యాధులపై అవగాహన కార్యక్రమంలో పాల్గొని ప్రజలకు అవగాహన కల్పించారు. హెల్త్ కార్యదర్శి ప్రతి ఇంటికి వెళ్లి ప్రజల ఆరోగ్య వివరాలు తెలుసుకోవాలని సూచించారు. ఈ పర్యటనలో జోనల్ కమిషనర్ చక్రవర్తి, ఎ.ఎం.ఒ.హెచ్ డాక్టర్ కిషోర్, ఏసిపి వెంకటేశ్వర్లు, కార్య నిర్వాహక ఇంజినీరు రమణమూర్తి, ఉప కార్యనిర్వాహక ఇంజనీరు, శానిటరీ సూపర్వైజర్, శానిటరీ ఇన్స్పెక్టర్, సచివాలయ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

పంచాంగం

శుక్రవారం 4-11-2022
శుభకృత్ నామ సంవత్సరము
దక్షిణాయణం శరదృతువు
కార్తీక మాసం

తిథి : ఏకాదశి సా. 06.11
నక్షత్రం : పూర్వాభాద్ర రా. 12.13
వర్జ్యం : ఉ. 07.04 ల 08.37




సమస్యలతో సతమతమవడం కంటే సాధకుల సహాయం కోరుట మేలు.

బ్రహ్మశ్రీ హనుమద్దాస్ స్వామీజీ గారు ప్రస్తుతం చెన్నైలో ఉన్నారు.

సెల్ : 9440537607


## లంకెలపాలెంలో రామకోటి పుస్తకాలు పంపిణీ




**పరవాడ, (విశాఖ సమాచారమ్):** గ్రేటర్ విశాఖ 79 వ వార్డు లంకెలపాలెం జంక్షన్ లో గల శ్రీ అభయాంజనేయ స్వామి 9వ వార్షికోత్సవ సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ముద్రించిన 2000 రామకోటి పుస్తకాలను స్థానిక కార్పొరేటర్ రౌతు శ్రీనివాసరావు చేతులు మీదుగా గురువారం భక్తులకు ఆలయం వద్ద పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి మడక రమేష్ నాయుడు, కమిటీ సభ్యులు సూరపనేని శ్రీనివాసరావు, రాఘవపురపు శ్రీనివాసరావు, మేడిశెట్టి దుర్గారావు, తురసాల నరసింగరావు, సాలాపు శ్రీనివాసరావు, గొల్లవిల్లి శ్రీనివాసరావు , పున్నానా వాసుదేవరావు, ఎర్ర సుందర్రావు తదితరులు పాల్గొన్నారు.

## ఇమ్రాన్ ఖాన్‌పై హత్యాయత్నం.. బుల్లెట్ గాయాలతో ఆసుపత్రిలో చేరిక!



**వజీరాబాద్:** పాకిస్థాన్ మాజీ ప్రధానమంత్రి ఇమ్రాన్‌ఖాన్ లక్ష్యంగా కాల్పులు జరిగాయి.

వజీరాబాద్: పాకిస్థాన్ మాజీ ప్రధానమంత్రి ఇమ్రాన్‌ఖాన్ (%ఖీశీతీఎవతీ గ్రుఖఐఅర్ఖుఅ గ్రావీ ×ఎతీఖుఅ ఖష్త్రుఖఅ%) లక్ష్యంగా కాల్పులు జరిగాయి. ఇమ్రాన్ ఖాన్ కుడి కాలుకు బుల్లెట్ గాయాలయ్యాయని సమాచారం. ఘటనలో మొత్తం ఐదుగురు గాయపడ్డారు. వజీరాబాద్ (%ఔఖఓఱతీఖుఝుఐ%)లో ఇమ్రాన్ తన పార్టీ పీటీఐ తరపున ర్యాలీ నిర్వహిస్తుండగా కాల్పుల ఘటన జరిగింది. ఇమ్రాన్ ఖాన్ కంటైనర్‌కు అతి సమీపం నుంచి కాల్పులు జరిగాయి. ఇమ్రాన్ ఖాన్‌ను ఆసుపత్రికి తరలిస్తున్నారని పాకిస్థాన్ మీడియా వార్తలు ప్రసారం చేస్తోంది. ఇమ్రాన్‌ను ఒక కంటెట్కనర్ నుంచి మరో కంటైనర్‌కు తరలిస్తున్న దృశ్యాలను పాక్ మీడియా ప్రసారం చేస్తోంది. కాల్పులకు పాల్పడిన వ్యక్తిని పీటీఐ కార్యకర్తలు పట్టుకున్నట్లు సమాచారం.

## గుజరాత్ అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ విడుదల

**న్యూఢిల్లీ:** గుజరాత్ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ తేదీలను కేంద్ర ఎన్నికల సంఘం గురువారం ప్రకటించింది. గుజరాత్ అసెంబ్లీ ఎన్నికలు రెండు దశల్లో జరుగుతాయని, మొదటి దశ డిసెంబరు 1వతేదీ, రెండో దశ డిసెంబరు 5వతేదీన పోలింగ్ జరుగుతుందని ఈసీ గురువారం మధ్యాహ్నం ప్రకటించింది. భారత ఎన్నికల సంఘం ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్‌తో పాటు ఎన్నికల కమిషనర్ అనూప్ చంద్ర పాండే గుజరాత్ అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్‌ను గురువారం న్యూఢిల్లీలో ప్రకటించారు.ఈసీ హిమాచల్ ప్రదేశ్ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల తేదీలను గత నెలలో ప్రకటించింది.డిసెంబర్ 8వతేదీన హిమాచల్ ప్రదేశ్‌తో పాటు గుజరాత్ రాష్ట్ర అసెంబ్లీ ఓట్ల లెక్కింపు జరగనుంది.గుజరాత్ రాష్ట్రంలో చివరిసారిగా 2017లో అసెంబ్లీ ఎన్నికలు జరిగాయి. ఆ సమయంలో బీజేపీ వరుసగా ఐదోసారి అధికారంలోకి వచ్చింది. గత ఎన్నికల్లో రాష్ట్ర అసెంబ్లీలోని 182 స్థానాలకు గాను బీజేపీ 99 స్థానాలను గెలుచుకుంది. నాటి ఎన్నికల్లో కాంగ్రెస్(77 స్థానాలను కైవసం చేసుకొని రెండో స్థానానికి పరిమితమైంది. ఈ ఏడాది జరగనున్న గుజరాత్ ఎన్నికల్లో అధికార బీజేపీ, కాంగ్రెస్, ఆమ్ ఆద్మీ పార్టీల మధ్య త్రిముఖ పోరు సాగనుంది.బీజేపీ నాయకులు గుజరాత్‌లో అధికారాన్ని నిలుపుకుంటామని విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు. అయితే అరవింద్ కేజ్రీవాల్ నేతృత్వంలోని ఆప్ రాష్ట్రంలోని ఓటర్లను ఆకట్టుకోవడానికి ఇప్పటికే ప్రచారాన్ని ప్రారంభించింది.

# విశాఖ సమాచారమ్

శుక్రవారం 4-11-2022


## వయస్సు పెరిగే కొద్దీ అనుభవంతో పాటు సరైన నిర్ణయాలు తీసుకుంటారు

జార్జ్ వాషింగ్టన్ యూనివర్శిటీ కాలేజ్ ఆఫ్ మెడిసిన్ డైరెక్టర్ ఏమంటున్నారంటే, వృద్ధుల మెదడు సాధారణం కంటే , చాలా ప్లాస్టిక్‌గా ఉంటుందట. ఈ వయస్సులో, మెదడు కుడి-ఎడమ అర్ధగోళాల పరస్పర చర్య శ్రావ్యంగా మారుతుంది, ఇది మన సృజనాత్మక అవకాశాలను విస్తరిస్తుంది.

అందుకే 60 ఏళ్లు పైబడిన వారిలో, సృజనాత్మక కార్యకలాపాలను ప్రారంభించిన అనేక మంది వ్యక్తులను మీరు కనుగొనవచ్చు.

వాస్తవానికి, మెదడు ఇప్పుడు యువతలో ఉన్నంత వేగంగా ఉండదు. కాని, ఇది అనుకూలతలో గెలుస్తుంది. అందుకే, వయసు పెరిగే కొద్దీ మనం సరైన నిర్ణయాలు తీసుకునే అవకాశం ఎక్కువగా ఉంటుంది మరియు ప్రతికూల భావోద్వేగాలకు గురికాదు. మెదడు పూర్తి శక్తితో పనిచేయడం ప్రారంభించినప్పుడు, గరిష్ట స్థాయి మానవ మేథో కార్యకలాపాలు 70 సంవత్సరాల వయస్సులో జరుగుతుంటాయట. .

కాలక్రమేణా, మెదడులోని మైలిన్ పరిమాణం పెరుగుతుంది, ఇది న్యూరాన్ల మధ్య సంకేతాలను వేగంగా వెళ్లేలా చేస్తుంది. దీని కారణంగా, సగటుతో పోలిస్తే మేథో సామర్థ్యాలు 300% పెరుగుతాయి.

మరియు ఈ పదార్థం యొక్క అత్యున్నత క్రియాశీల ఉత్పత్తి 60-80 సంవత్సరాల వయస్సులో వస్తుంది. 60 సంవత్సరాల తర్వాత, ఒక వ్యక్తి 2 అర్ధగోళాలను ఒకే సమయంలో ఉపయోగించగలడనే వాస్తవం కూడా ఆసక్తికరంగా ఉంటుంది. ఇది చాలా క్లిష్టమైన సమస్యలను పరిష్కరించగలుగుతుంది.

మాంట్రియల్ విశ్వవిద్యాలయానికి చెందిన ప్రొఫెసర్ మోంచి ఉరి, వృద్ధుల మెదడు తక్కువ శక్తితో కూడిన మార్గాన్ని ఎంచుకుంటుంది, అనవసరమైన వాటిని వదిలివేయడం, సమస్యను పరిష్కరించడానికి సరైన ఎంపికలను మాత్రమే తీసుకుటుందట.

వివిధ వయసుల వారు పాల్గొన్న ఒక అధ్యయనంలో ఏమి తేలిందంటే : పరీక్షలలో ఉత్తీర్ణత సాధించేటప్పుడు యువత చాలా గందరగోళానికి గురవుతారు, అయితే 60 ఏళ్లు పైబడిన వారు సరైన నిర్ణయాలు తీసుకున్నారట.

ఇప్పుడు 60-80 సంవత్సరాల వయస్సులో మెదడు యొక్క లక్షణాలను చూద్దాం

**వృద్ధుల మెదడు లక్షణాలు:**

1. చుట్టుపక్కల అందరూ అనుకుంటున్నట్లు మెదడులోని న్యూరాన్లు చనిపోవు. వ్యక్తులు మానసికమైన పనిలో నిమగ్నమవకపోతే వారి మధ్య సంబంధాలు అదృశ్యమవుతాయి.

2. విపరీతమైన సమాచారం లభించే అవకాశమున్న కారణంగా అన్యమనస్కం మరియు మతిమరుపు కనిపిస్తుంది. అందువల్ల, మీరు మీ జీవితమంతా అనవసరమైన స్వల్పమైన విషయాలపై దృష్టి పెట్టవలసిన అవసరం లేదు.

3. 60 సంవత్సరాల వయస్సులో ప్రారంభించి, ఒక వ్యక్తి, నిర్ణయాలు తీసుకునేటప్పుడు, యువకుల వలె ఒకే సమయంలో, ఒక అర్ధగోళాన్ని ఉపయోగించరు, రెండింటినీ ఉపయోగిస్తారు.

4.: ఒక వ్యక్తి ఆరోగ్యకరమైన జీవనశైలిని, అంటే కదలికలు, శారీరక శ్రమ మరియు పూర్తి మానసిక కార్యకలాపాలు కలిగి ఉంటే, మేథో సామర్థ్యం 80-90 సంవత్సరాల వయస్సులో గరిష్ట స్థాయికి చేరుకుంటాయి.

కాబట్టి వృద్ధాప్యానికి భయపడవద్దు. మేథోపరంగా అభివృద్ధి చెందడానికి కృషి చేయండి.

కొత్త హస్తకళలను నేర్చుకోండి, సంగీతాన్ని అలవరచుకోండి, సంగీత వాయిద్యాలను వాయించడం నేర్చుకోండి, చిత్రాలను చిత్రించండి! నాట్యం!

జీవితంలో ఆసక్తిని పెంచుకోండి, స్నేహితులతో కలవండి మరియు వారితో నిరంతరం కార్యకలాపాలు కొనసాగించండి ,

భవిష్యత్తు కోసం ప్రణాళికలు రూపొందించుకోండి,

మీకు వీలైనంత ఉత్తమంగా ప్రయాణించండి. దుకాణాలు, కేఫ్‌లు, కచేరీలకు వెళ్లడం మర్చిపోవద్దు.

మిమ్మల్ని ఒంటరిగా లాక్ చేసుకోవద్దు - ఇది ఏ వ్యక్తికైనా విధ్వంసకరం.

మంచి ఆలోచనలతో జీవించండి:

యునైటెడ్ స్టేట్స్ లో జరిగిన ఒక పెద్ద అధ్యయనం కూడా క్రింది విషయాలను కనుగొందట

ఒక వ్యక్తి యొక్క అత్యంత ఉత్పాదక వయస్సు 60 నుండి 70 సంవత్సరాల వరకు ఉంటుంది.

2వ అత్యంత ఉత్పాదక మానవ దశ 70 నుండి 80 సంవత్సరాల వయస్సు

3వ అత్యంత ఉత్పాదక దశ - 50 మరియు 60 సంవత్సరాల మధ్య వయస్సు అంతకు ముందుగా , వ్యక్తి అభ్యున్నతి శిఖరానికి చేరుకోలేరు.

నోబెల్ బహుమతి గ్రహీతల సగటు వయస్సు 62 ప్రపంచంలోని 100 అతిపెద్ద కంపెనీల అధ్యక్షుల సగటు వయస్సు 63 సంవత్సరాలు.

యునైటెడ్ స్టేట్స్‌లోని 100 అతిపెద్ద చర్చిలలో పాస్టర్ల సగటు వయస్సు 71.

తండ్రుల సగటు వయస్సు 76 సంవత్సరాలు.

ఇది ఒక వ్యక్తి యొక్క ఉత్తమ మరియు అత్యంత ఉత్పాదక సంవత్సరాల వయస్సు 60 మరియు 80 సంవత్సరాల మధ్య ఉంటుందని నిర్ధారిస్తుంది.

ఈ అధ్యయనాన్ని వైద్యులు మరియు మనస్తత్వవేత్తల బృందం న్యూ ఇంగ్లాండ్ జర్నల్ ఆఫ్ మెడిసిన్‌లో ప్రచురించింది.

60 సంవత్సరాల వయస్సులోనే భావోద్వేగ మరియు మానసిక సామర్థ్యాల గరిష్ట స్థాయికి చేరుకుంటున్నారని వారు కనుగొన్నారు మరియు ఇది మీకు 80 ఏళ్లు వచ్చే వరకు ఇది కొనసాగుతుంది.

కాబట్టి, మీ వయస్సు 60, 70 లేదా 80 ఏళ్లు అయితే, మీరు మీ జీవితంలో అత్యుత్తమ స్థాయిలో ఉన్నారనే అర్థం.

# సుందరంగా జగనన్న కాలనీలు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** అర్హులైన పేద, మధ్యతరగతి వర్గాలకు గృహాలను కేటాయించిన జగనన్న కాలనీల్లో పక్కాగా గృహ నిర్మాణాలను పూర్తి చేయడం తో పాటు అన్ని మౌలిక సదుపాయాలు కల్పించి సుందరంగా తీర్చిదిద్దడానికి ప్రభుత్వం కృషి చేస్తోందని 82 వ వార్డు కార్పొరేటర్ మందపాటి సునీత పేర్కొన్నారు. మహా విశాఖ నగరపాలక సంస్థ అనకాపల్లి జోన్ 82 వార్డు ఒకటి, రెండు సచివాలయాల పరిధిలో 300 మంది లబ్ధిదారులకు పట్టాలను అంద జేసిన అనకాపల్లి మండలంలోని మామిడిపాలెం గ్రామ పరిధిలోని లేఔట్ లో లబ్ధిదారులతో గురువారం జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. ముందుగా వారికి కేటాయించిన స్థలాలను చూపించారు. వారి ప్లాట్లలో అధికారులతో జియో ట్యాగింగ్ చేయించారు. ఈ సందర్భంగా. ఆమె మాట్లాడుతూ అర్హులందరికీ నివాస యోగ్యమైన ప్రాంతాల్లో స్థలాలను కేటాయించి, కేటాయించిన కాలనీల్లో అన్ని సదుపాయాలను కల్పించి సకాలంలో పూర్తి చేయించడానికి మంత్రి శ్రీ గుడివాడ అమర్నాథ్ కృషి చేస్తున్నారని వివరించారు. కాలనీలో గృహప్రవేశాలు జరిగే వరకూ ప్రభుత్వం, సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు అన్ని విధాలా సహకరిస్తారని తెలిపారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పట్టణ శాఖ అధ్యక్షులు మందపాటి జానకిరామరాజు మాట్లాడుతూ ఇల్లు లేని పేదలందరికీ పూర్తి హక్కులతో మంచి స్వంత ఇంటిని నిర్మించి ఇవ్వాలన్నదే ప్రభుత్వ ధ్యేయం అన్నారు. అన్ని మౌలిక సదుపాయాలను ప్రభుత్వమే కల్పిస్తుందన్నారు. సచివాలయ అధికారులు సిబ్బంది, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## అయ్యన్నపాత్రుడు అరెస్టును ఖండించిన బుద్ధ



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు మాజీ మంత్రివర్యులు శ్రీ చింతకాయల అయ్యన్నపాత్రుడు గురువారం తెల్లవారుజామున నర్సీపట్నంలో వారి ఇంటిలోకి దొంగలల ప్రవేశించి అరెస్టులు చేయడం అన్యాయమని పోలీసులు తీరును తెలుగుదేశం పార్టీ అనకాపల్లి పార్లమెంటు నియోజకవర్గం మాజీ శాసనమండలి సభ్యుడు బుద్ధ నాగ జగదీశ్వరరావు తప్పుపట్టారు. సిఐడి పోలీసులు గోడలు దూకి ఇంట్లో ప్రవేశించి పడుకున్న వారిని తలుపులు బద్దలగొట్టి ఇంట్లో గందరగోళం సృష్టించి అయ్యన్నపాత్రుడు కు నోటీసు ఇచ్చిన వెంటనే దౌర్జన్యంగాఅరెస్టు చేయడం దుర్మార్గమైన చర్య అని ఈ అక్రమ అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నామని నాగ జగదీశ్వరరావు అన్నారు.

## పారిశ్రామిక భద్రత లో ప్రమాద తీవ్రతను తగ్గించడం పై పోలీసులకు శిక్షణ



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** జిల్లా పోలీసులు ఈ శిక్షణ ఎంతో ఉత్సాహంతో పూర్తి చేయడమే కాక ఎన్నో తెలియని విషయాలు నేర్చుకున్నామన్నారు. పరిశ్రమలలో జరిగే ప్రమాదాలను కట్టడి చేయడానికి అవసరమైన రైట్ గేర్ ఎక్విప్మెంట్ తో ప్రమాదాలు నివారించడానికి, ప్రమాద తీవ్రత తగ్గించడానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలు, నియమాలు సంబంధిత ఫ్యాకల్టీ చెప్పడమే కాక, స్వయంగా మాతో సాధన చేయించారన్నారు.అత్యవసర సమయాల్లో ప్రథమ చికిత్స, శ్వాస తీసుకోలేకపోవడం, గుండెపోటు వచ్చే సమయంలో సిపిఆర్ ద్వారా మనిషిఎలాబ్రతికించవచ్చోనేర్చుకున్నామన్నారు.

పరిశ్రమలలో ప్రమాదాలు సంభవించినప్పుడు క్విక్ రియాక్షన్ టీంకు సహాయపడేందుకు ఈ శిక్షణ ఎంతో ఉపయోగపడుతుందన్నారు.ఎం.ఏ.ఎస్.అర్.ఎం ట్రైనింగ్ సెంటర్, జె.ఎన్.ఫార్మాసిటీ, పరవాడ వారి ఆధ్వర్యంలో అనకాపల్లి జిల్లా పోలీసులకు మూడో రోజు హెచ్.పీ.సీ.ఎల్ కంపెనీకు తీసుకుని వెళ్లి అత్యవసర సమయాల్లో భద్రతా చర్యలను ఎలా తీసుకుంటారో (ఫైర్ ఫైటింగ్) మాక్ డ్రిల్ చేసి చూపించారు.రసాయనాలు, లిక్విడ్ మరియు విద్యుత్ వలన జరిగే అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలు తెలుసుకున్నామన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో ఎం ఏ ఎస్ ఆర్ ఎమ్ కోఆర్డినేటర్లు సుబ్బారావు, రాజ్యలక్ష్మి లు ఇతర ఫార్మా కంపెనీల ప్రతినిధులు పోలీసులకు అవగాహన కల్పించారు.

## సంగీత విభావరి పోస్టర్ ఆవిష్కరించిన ఆచార్య జీఎస్ఎన్ రాజు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** శృతిలయ భక్తి, లలిత, సినీ సంగీత సేవా సంస్థ ఆధ్వర్యంలో ఈ నెల 6 న సాయంత్రం 6 గంటలకు డాబాగార్డెన్స్ అల్లూరి విజ్ఞాన కేంద్రం ప్రధాన ఆడిటోరియంలో సినీ సంగీత విభావరి నిర్వహిస్తున్నట్టు ఆ సంస్థ అధ్యక్షులు వి. ప్రభాకర్ తెలిపారు. శశి వదనే.. శశి వదనే శీర్షికన నిర్వహించే ఈ కార్యక్రమానికి సంభందించిన గోడ పత్రికను గురు వారం ఉదయం వెంకోజీ పాలెం జెఆర్ నగర్ లో సెంచూరియన్ విశ్వవిద్యాలయం ఉప కులపతి ఆచార్య జీఎస్ఎన్ రాజు నివాసంలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో సోషల్ మీడియా స్టేట్ చైర్మన్ సన్ మూర్తి, సంగీత సంస్థల ప్రతినిధులు ఫణి స్వామి, మెలోడీ సత్యనారాయణ, మస్తాన్ రెడ్డి, ఎమ్మెస్ మాధవ్, పుండరి కుమార్, చెన్నా తిరుమలరావు, తదితరులు పాల్గొన్నారు. సినీ సంగీత విభావరిలో నగరానికి చెందిన ప్రముఖ గాయకులు ఫణింద్ర శ్రీవత్సవ్, వివి చారి, శైలజ మీరాజ్, ఎన్ రాజేశ్వరి, కడలి, నిషిత, సాత్విక తదితరులు ప్రజ దరణ పొందిన చిత్ర గీతాలు ఆలపిస్తారన్నారు. సంగీత ప్రేక్షకులు పెద్ద సంఖ్యలో హాజరు కావాలని కోరారు.

# అయ్యన్న అరెస్టును నిరసిస్తూ తెదేపా శ్రేణులు నిరసన ర్యాలీ



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు మాజీ మంత్రివర్యులు చింతకాయల అయ్యన్నపాత్రుడును గురువారం తెల్లవారుజామున నర్సీపట్నంలో సిఐడి అధికారులు అరెస్టుకు నిరసనగా రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు అనకాపల్లి పార్లమెంట్ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో అక్రమ అరెస్టులను నిరసిస్తూ పట్టణంలోని శ్రీ పరమేశ్వరి పార్క్ జంక్షన్ నుండి బాలకృష్ణ బస్ స్టాప్ వరకు ర్యాలీ చేస్తూ జగన్ రెడ్డి నిరంకుశ పాలన నశించాలని అక్రమ అరెస్టులకు హద్దే లేదా జగన్ రెడ్డికి బుద్దే లేదా అని నినాదాలు వేశారు. ఈ సందర్భంగా పార్లమెంట్ కమిటీ కార్యదర్శి మల్ల గణేష్ మాట్లాడుతూ ఉత్తరాంధ్ర టైగర్ గా పేరుపొందిన పులిని చూసి తాడేపల్లి ప్యాలెస్ పిల్లి భయపడి అయ్యన్నపాత్రుని ఏదో విధంగా జైల్లో పెట్టాలని ప్రయత్నాలు చేస్తున్నా అయ్యన్నపాత్రుడు ఎక్కడ జంక లేదని ఇప్పటికే అక్రమ కేసులు10 కేసులు ఆయన కుమారుడు విజయపైన కూడా సిఐడి పోలీసులు పెట్టి వేధిస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో రాజ్యాంగాన్ని చట్టాన్ని పక్కనపెట్టి తన తాత రాజారెడ్డి రాజ్యాంగాన్ని అమల చేస్తూ సిఐడి అధికారులను గుప్పెట్లో పెట్టుకుని తెలుగుదేశం శ్రేణులపై దౌర్జన్యాలు అక్రమ అరెస్టులు దౌర్జన్యాలు స్టేషన్ కి తీసుకువెళ్లి కొట్టడం భయపెంచడం బెదిరించడం కుటుంబ సభ్యులపై కేసులు పెడతామని ఆందోళనకు గురి చేయడం అన్యాయంగా జగన్ రెడ్డి వ్యవహరిస్తున్నారని గణేష్ మండిపడ్డారు. పార్లమెంట్ బీసీ సెల్ అధికారి ప్రతినిధి విల్లూరి రమణబాబు మాట్లాడుతూ ఉత్తరాంధ్రలో వైసీపీ నాయకులు మంత్రులు శాసనసభ్యులు భూకబ్జాలు దోపిడీలు దౌర్జన్యాలను ఎప్పటికప్పుడే అయ్యన్న బయట పెడుతున్నందున అక్రమంగా అరెస్టు చేశారని ఇది పోలీసు వ్యవస్థకు సిగ్గుచేటు అయిన విషయమని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గతంలో ఎన్నడూ లేని విధంగా పోలీసుల తీరు సభ్య సమాజం తలదించుకునే విధంగా వ్యవహరిస్తున్నారని ఇది చాలా బాధాకరమని ఉద్యోగ బాధ్యతను విస్మరించి ఒంటెద్దు పోకడగా పనిచేయడం ఏనాడూ ప్రజాస్వామ్యంలో చూడలేదని ఇది జగన్ ప్రభుత్వం లోనే చూస్తున్నామని రమణబాబు అన్నారు.

## నవంబరు 19, 20 తేదీలలో డిస్ట్రిక్ట్ కిక్ బాక్సింగ్ పోటీలు



**కలెక్టరేట్, (విశాఖ సమాచారమ్):** డ్రాగన్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో నవంబర్ 19 అండ్ 20 తేదీలలో విశాఖ డిస్ట్రిక్ట్ కీ కిక్ బాక్సింగ్ పోటీలు ప్రారంభిస్తున్నారు స్థలము చిన్న గదిలి పినాకిల్ హాస్పిటల్ దగ్గర కిక్ బాక్సింగ్ పోటీలు నిర్వహిస్తున్నారు టోర్నమెంట్ నిర్వాహకులు ఎన్ సోమేశ్వరరావు కిక్ బాక్సింగ్ ఫౌండర్ కిలాని నర్సింగ్ విశాఖ కిక్ బాక్సింగ్ అధ్యక్షులు నీలాపు శ్రీనివాసరావు బి దుర్గాప్రసాద్ స్టేట్ ప్రెసిడెంట్ కళ్ళ అప్పారావు విమల్ రాజు ఎల్లారావు ఎర్రయ్య రాంబో కనకరాజు బీమా మధు శ్యాంశైన్ G. రాజేష్ గౌరవనీయులు విశాఖ కిక్ బాక్సింగ్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు వాసుపల్లి గణేష్ కుమార్ గారు ఎమ్మెల్యే చేతుల మీదుగా బిగ్ బాక్సింగ్ ట్రోఫీ ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమానికి సుమారు 400 మంది కిక్ బాక్సింగ్ కి హాజరవుతున్నారు.

# కార్పెంటర్స్‌కు ముద్ర లోన్ రుణాల మంజూరు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఇప్పటికే ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఏర్పాటు చేసిన ముద్ర లోన్ స్వర్ణకారులకు అందజేసి వారి అభివృద్ధికి బాటలు పరిచిన బ్యాంక్ ఆఫ్ ఇండియా త్వరలో విశాఖ జోన్ లోని కార్పెంటర్స్ సోదరులకు రుణాల మంజూరు కొరకు ఈరోజు ఆంధ్రప్రదేశ్ బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ కర్రి వేణుమాధవ్ ఆంధ్రప్రదేశ్ కార్పెంటర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు వేముల కన్నా ప్రసాద్ విశాఖ నగర స్వర్ణకార సంఘం అధ్యక్షుడు ముదపాక రవి ప్రధాన కార్యదర్శి పెదపూడి బ్రహ్మాజీ కోశాధికారి ఈర్ని ప్రకాష్ కలిసి బ్యాంక్ ఆఫ్ ఇండియా విశాఖపట్నం జోనల్ మేనేజర్ ఎం శుభకర్ గారిని డిప్యూటీ జోనల్ మేనేజర్ ఎన్ జేజీశ్వరరావు గారితో గంటపాటు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా పలు అంశాలపై లోన్లు ఇచ్చే విధానంలో కార్పెంటర్ సోదరుల అభివృద్ధి కొరకు ఏ చర్యలు తీసుకుంటే బాగుంటుంది అని జోనల్ మేనేజర్ ఇండియన్ బ్యాంక్ విశాఖపట్నం ఎం శుభకర్ యూనియన్ నాయకులతో ముచ్చటించి అనేక సూచనలు చేశారు ఈ సందర్భంగా డిప్యూటీ జోనల్ మేనేజర్ ఎన్ జేజిశ్వరరావుగారు మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారి ముద్ర లోన్లు చేతివృత్తుల వారికి అభివృద్ధికి బాటలు వేస్తాయని వీటిని ఉపయోగించుకొని ఈ కుటుంబాలు ఆర్థికంగా ముందుకు రావాలని ఈ సందర్భంగా కర్రి వేణుమాధవ్ బొబ్బిలి వీణ తయారీ కేంద్రంలో సొసైటీ ద్వారా రిజిస్టర్ అయి ఉన్నా ప్రతి వారికి 3 నుంచి 5 లక్షల వరకు వరకు లోన్లు ఇచ్చే విధంగా పైలెట్ ప్రాజెక్టుగా ఈ నెలలో చేపడతామని మిగతా కార్పెంటర్స్ సోదరులకు విధివిధానాలు పూర్తిగా అందుబాటులో తీసుకువచ్చి బ్యాంకు వారిని సంప్రదిస్తామని తెలియజేశారు భవిష్యత్తులో చతుర్థి అందరూ కూడా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఏర్పాటుచేసిన ముద్ర లోన్ ద్వారా ప్రతి కుటుంబ అభివృద్ధిలోకి రావాలని ప్రైవేటు వడ్డీలకి బాధలు పడకుండా ప్రతి కార్పెంటర్ కుటుంబం అభివృద్ధి వచ్చేలాగా రాష్ట్రవ్యాప్తంగా రెండు మూడు నెలల్లో చైతన్య సదస్సులు ఏర్పాటు చేస్తామని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర కార్పెంటర్స్ వడ్రంగి అసోసియేషన్ అధ్యక్షులు వేముల కన్నా ప్రసాద్ ఈ సందర్భంగా తెలిపారు.

## టీడిపి సీనియర్ నేత అయ్యన్న అరెస్టు అప్రజాస్వామికం

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** మాజీ మంత్రి, టీడీపీ సీనియర్ నేత చింతకాయల అయ్యన్న పాత్రుడుని ఆయన కుమారుడును సిఐడి పోలీసులు తెల్లవారుజామున 3 గంటల ప్రాంతంలో దొంగల్లా గోడ దూకి అరెస్ట్ చేయడాన్ని సిపిఎం తీవ్రంగా ఖండిస్తోంది. వాళ్ళు ఏమైనా ఉగ్రవాదులా? లేక దేశద్రోహులా?

సిఐడి వ్యవస్థ రాష్ట్ర ప్రభుత్వం చేతిలో కీలు బొమ్మలా మారి ప్రతిపక్ష పార్టీల నాయకులను అప్రజాస్వామికంగా అరెస్టు చేయడం నిత్యకృత్యంగా మారింది. నిజంగా అయ్యన్నపాత్రుడు ఫోర్జరీ కేసుల్లో వుంటే ప్రజాస్వాయుతంగా, చట్టబద్ధంగా చర్యలు తీసుకోవాల్సింది పోయి అర్ధరాత్రి గోడలు దూకి, తలుపులు బద్దలుకొట్టి అరెస్టు చేయడమంటే ఇది పూర్తిగా రాజకీయ కక్షతో జరిగిన చర్యగా సిపిఎం భావిస్తోంది. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ప్రశ్నించే వారి గొంతు నొక్కాలని ప్రయత్నిస్తోంది.

కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ప్రతిపక్ష పార్టీలకు చెందిన వారిపై ఈడీ, ఐటి, సిబిఐ సంస్థలను ఉపయోగించి కక్షసాధింపులకు పాల్పడుతుంటే రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం సిఐడిని ఉపయోగించి ప్రతిపక్షాలపై తన కక్షను తీర్చుకుంటోంది. ఈ చర్యలను ప్రజాతంత్ర వాదులందరూ ఖండించాలని సిపిఎం కోరుతోంది.

## గోశాలనుప్రారంభించిన పెదబాబు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** స్థానిక గవరపాలెం శ్రీ గౌరీ పంచాయతన దేవాలయంలో నూతనంగా నిర్మించిన గోశాలను గురువారం అనకాపల్లి వర్తక సంఘం అధ్యక్షుడు కొణతాల లక్ష్మీనారాయణ (పెదబాబు) ప్రారంభించారు .ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు బొడ్డేడ సన్యాసినాయుడు, కార్యదర్శి బుద్ధ రమణాజీ ,కోశాధికారి కర్రీ శివ నారాయణ , ఆళ్ల. లక్ష్మీ నర్సింగరావు, పెంటకోట బాలకృష్ణ, పెంటకోట ఉమామహేశ్వరరావు ,ఆళ్ల సత్యనారాయణ, దాడి శ్రీనివాసరావు , ఆలయ అర్చకులు అంపోలు గోపాలకృష్ణశర్మ సూర్యనారాయణ శాస్త్రి శేషు మల్ల అప్పలనాయుడు నారాయణ రావు గురుస్వామి మద్దాల మరియు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు . ఈ గోశాలలో ఐదు ఆవులు ఉన్నాయి.

## వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా మహాసభలు జయప్రదం చేయండి



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** నవంబర్ 9 న మక్కువలో జరిగే ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా 9 వ మహాసభలు జయప్రదం చేయాలని సంఘం రాష్ట్ర అధ్యక్షులు దడాల సుబ్బారావు అన్నారు. గురువారం సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పార్వతీపురం సుందరయ్యభవనంలో మహాసభల గోడ పత్రికలను ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా దడాల సుబ్బారావు మాట్లాడుతూ వ్యవసాయ కార్మిక సంఘం గత 3 సంవత్సరాలగా జిల్లా వ్యాప్తంగా అనేక భూ సమస్యలు పై పోరాడుతుందని దళితులు, గిరిజనులు పేదలు కి ఇచ్చిన అసైన్డ్ భూములు, ప్రభుత్వ భూములు ఇతర జిల్లాల నుండి వచ్చిన పెత్తందార్లు, స్థానిక భూస్వాములు దురాక్రమణకు చేసి లాక్కున్నారు అని, ఈ సమస్య పై పేదలు తరుపున పోరాడుతుందని, పేదలు సాగు చేస్తున్న ప్రభుత్వ భూములు కు పట్టాలు ఇవ్వాలని, గిరిజనులు సాగు చేస్తున్న పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని, పోరాడుతుందని వ్యవసాయ కార్మికులకు ఉపాధి పనులు కల్పించాలని , పని చేసిన వారికి బిల్లులు చేయాలని, ఉపాధిలో సంత్సరానికి 200 రోజులు పని దినాలు కల్పించాలని, రోజుకు 600 రూపాయల కూలీ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ పోరాడుతుందని, ఉపాధి లో జరిగే అవినీతి, అక్రమాలపై పోరాడుతుందని, అర్హులైన వారికి అందరికీ సంక్షేమ పదకాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ పోరాడుతుందని పేదలకు విద్య వైద్యం అందించాలని, పెంచిన ధరలు తగ్గించాలని, పోరాడుతుందని గత మూడు సంవ్సరాలు అనుభవాలను తీసుకొని భవిష్యత్ పోరాటాలు కు ఈ మహాసభల్లో రూప కల్పన చేస్తామని అందరూ ఈ మహసభలను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష్య, కార్యదర్శులు రెడ్డి ఈస్వారావు, కొల్లి గంగునాయుడు, ఉపాధ్యక్షులు వి.సత్యంనాయుడు, చింతల తవిటి నాయుడు, రాము తదితరులు పాల్గొన్నారు.

# అయ్యన్న అరెస్టు జగన్ అరాచకపాలనకు పరాకాష్ఠ

**అమరావతి:** జగన్ అరాచకపాలనకు పరాకాష్ఠ మాజీ మంత్రి అయ్యన్నను అరెస్టు చెయ్యడమేనని టీడీపీజాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. పార్టీ కేంద్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్రభుత్వానికి పెద్ద సమస్య వచ్చినప్పుడు తప్పుడు కేసులు పెట్టి జనం దృష్టి మరల్చడం జగన్ కు పరిపాటిగా మారిందన్నారు. వివేకానంద రెడ్డి ని ఎవరు చంపారో షర్మిల సీబీఐకి స్టేట్మెంట్ ఇవ్వడం, విశాఖలో భూ కబ్జాల వ్యవహారాలపై టీడీపీ పోరాడుతుండడంతో ఈ రెండు అంశాలపై నుంచి జనం దృష్టిని మరల్చేందుకే అయ్యన్నపై తప్పుడు కేసు పెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెల్లవారు జామున 3 గంటలకు అయ్యన్న ఇంట్లోకి పోలీసులు దొంగల్లా రావడం ఏమిటని ప్రశ్నించారు. కనీసం అయ్యన్నను చెప్పులు కూడా వేసుకోనియ్యకుండా లాక్కెళ్లారని, నిజంగా సిగ్గు, ధైర్యం ఉంటే జగన్ తన బాబాయిని చంపిన వారిపై చర్యలు తీసుకోవాలని చంద్రబాబు డిమాండ్ చేశారు. రెండు సెంట్లలో అనుమతి లేకుండా ఇల్లు కట్టారని అయ్యన్నపై కేసు పెట్టి అరెస్టు చేస్తారా? అయితే ఇడుపులపాయలో వైఎస్ కుటుంబం 650 ఎకరాల భూ కబ్జాపై వాస్తవాలు నాడు నిరూపించి, అసెంబ్లీలో వైఎస్ఆర్‌ను నిలదీసిన విషయాన్ని చంద్రబాబు గుర్తు చేశారు. కడపలో సీఎం మేనమామ వక్ఫ్ బోర్డు భూముల్లో థియేటర్ కట్టుకున్నాడని. దానిపై చర్యలు తీసుకోగలరా? సవాల్ విసిరారు. సీఐడీ వాళ్లు వైసీపీకి ఊడిగం చేస్తే మేం సైలెంట్‌గా ఉండాలా? అని మండిపడ్డారు. 'విశాఖలో 40 వేల కోట్లు దోచింది కాక మాపై కేసులు పెడతారా? అయ్యన్న కుటుంబంపై ఇప్పటికి 12 కేసులు పెట్టారు. అచ్చెన్నపై కేసు ప్రూవ్ కాలేదు....కానీ జగన్‌పై కేసు ప్రూవ్ అయ్యింది.' అని చంద్రబాబు పేర్కొన్నారు.

## వైజాగ్‌లో 'జోయా' అరుదైన ఆభరణాల ప్రత్యేక ప్రదర్శన



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** వైజాగ్‌లో చాలా ప్రత్యేకమైన ఈవెంట్ కోసం వారి క్యాలెండర్‌లను గుర్తు పెట్టుకోవడానికి చక్కటి ఆభరణాలను ఇష్టపడే వారందరికి ఇది ప్రత్యేకం. హౌస్ ఆఫ్ టాటా నుంచి వచ్చిన అద్భుతమైన డైమండ్ బోటిక్ 'జోయా' వైజాగ్‌లోని వెల్‌కమ్ హోటల్, లార్డ్స్, డీపీ గ్రాండ్ బేలో నవంబర్ 4, 5వ తేదీల్లో జరిగే ట్రంక్ షోలో చక్కటి ఆభరణాలను ప్రదర్శిస్తుంది. ఈ ఆకర్షణీయమైన ప్రదర్శన మహిళలకు అద్భుతమైన అవకాశం. శ్రేష్ఠత కోసం, అందమైన వాటిపై అభిరుచి, లగ్జరీ అటెలియర్ కళాత్మక ఉత్పత్తులు ఎప్పుడూ చాలా ప్రత్యేకమైనది.

కళాత్మకతతో సౌందర్యాన్ని నేయడంలో నైపుణ్యానికి ప్రసిద్ధి చెందింది. బ్రాండ్ తన మ్యూజ్-జోయా మహిళ ప్రయాణం అనేక కోణాలలో దాని అద్భుతమైన సేకరణలకు డిజైన్ ప్రేరణను పొందింది. ప్రపంచవ్యాప్తంగా కళ, చరిత్ర, సంస్కృతికి తీసుకువెళ్లింది. ఆమె తన సొంత స్త్రీలింగ స్వయంతో కనెక్ట్ అవుతుంది. ఈ ప్రేరణలు అభిరుచి, శ్రద్ధతో చిరస్మరణీయమైన అర్థవంతమైన ఆభరణాలలోకి అనువదించబడ్డాయి. సమకాలీన క్లాసిక్ స్టైల్స్‌లో జోయా ప్రత్యేకమైన సేకరణల మూలాన్ని రూపొందించడానికి నిష్కళంకంగా రూపొందించబడ్డాయి.

వ్యక్తిత్వంతో ప్రతిధ్వనించే టాలిస్‌మాన్‌ను కనుగొనే విషయానికి వస్తే, కథలు, ఆకారాలు రెండింటిలోనూ నిజంగా ఒక రకమైన ఆభరణాలలో సమాధానం ఉంటుంది. జోయాస్ భారతదేశంలోని పురాతన స్టెప్‌వెల్‌ల నుంచి ప్రేరణ పొందిన గులాబీ, తెలుపు బంగారు రంగులలో ఉద్వేగభరితమైన సేకరణ. ఈ ఆటోగ్రాఫ్ సేకరణతో లగ్జరీ అటెలియర్ తన మొట్టమొదటి, నమోదిత పేటెంట్ 'జోయా బావోలి' సెట్టింగ్‌ను సగర్వంగా అందజేస్తుంది. డిజైన్ ఆవిష్కరణ, అధునాతన సాంకేతిక నైపుణ్యం అసమాన వారసత్వాన్ని ముందుకు తీసుకువెళుతోంది.

## డిజిటల్ లైబ్రరీల నిర్మాణ పనులు వేగవంతం చేయండి

**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** జిల్లాలోని గ్రామ సచివాలయాల పరిధిలోని మంజూరైన అన్ని డిజిటల్ లైబ్రరీ భవన నిర్మాణ పనులను వేగవంతం చేయాలని పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి గోపాలకృష్ణ ద్వివేది జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. ప్రభుత్వ ప్రాధాన్యతా భవన నిర్మాణాలు, జగనన్న భూ హక్కు, సర్వే నిర్వహణ, జాతీయ ఉపాధి హామీ పనులు, జగనన్న స్వచ్ఛ సంకల్పం తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లతో ఆయన గురువారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో భూ సర్వే పనులు త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు. గ్రామ కంఠం పరిధిలోని భూ సర్వే, మ్యాపింగ్ పనులను రెవెన్యూ, పంచాయితీ, సర్వే అధికారులు సమన్వయంతో చేపట్టి స్పష్టమైన పురోగతిని చూపాలన్నారు. జగనన్న స్వచ్ఛ సంకల్పం క్రింద గ్రామాలలో పారిశుధ్యం మెరుగు, క్లోరినేషన్ పనులనిర్వహణపై శ్రద్ధవహించాలన్నారు. చెత్త నుండి సంపద కేంద్రాల నిర్వహణ పక్కగా జరిగేలా అధికారులు పర్యవేక్షించాలని సూచించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా రెవెన్యూ అధికారి జల్లేపల్లి వెంకట రావు, జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ కె. రామ చంద్ర రావు, జిల్లా పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారి డా.ఎం.వి.జి.కృష్ణా జి, జిల్లా ఆర్.డబ్ల్యు.ఎస్ ఇంజనీరింగ్ అధికారి ఓ. ప్రభాకర రావు, జిల్లా సర్వే, భూ రికార్డుల శాఖ అధికారి రాజ్ కుమార్, గ్రామ, వార్డు సచివాలయాల సమన్వయ అధికారి వి.చిట్టి బాబు, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ-వార్డు కార్యదర్శులకే రిజిస్ట్రేషన్ అధికారాల జీవోలపై వెనక్కి

**అమరావతి (హైకోర్టు):** గ్రామ-వార్డు కార్యదర్శులకే రిజిస్ట్రేషన్ అధికారాలు కల్పిస్తూ ఇచ్చిన జీవోపై రాష్ట్ర ప్రభుత్వం వెనక్కి తగ్గింది.

సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లోనూ ప్రక్రియ జరుగుతుందని ప్రభుత్వం మెమో దాఖలు చేసింది.

సబ్ రిజిస్ట్రార్ అధికారాలు తీసివేయడంపై హైకోర్టులో వేసిన ప్రజా ప్రయోజన వ్యాజ్యంపై విచారణ జరగ్గా.. వార్డు కార్యదర్శులకే అధికారాలు చట్టవిరుద్ధమని పిటిషనర్ న్యాయవాది జడ శ్రావణ్ వివరించారు.

సబ్ రిజిస్ట్రార్ అధికారాలు తొలగించడం హైకోర్టు తీర్పునకు వ్యతిరేకమని కోర్టుకు నివేదించారు. అయితే సబ్ రిజిస్ట్రార్ అధికారాలు కొనసాగుతాయని లిఖితపూర్వకంగా తెలపడంతో.. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిశ్ర, సోమయాజులు ధర్మాసనం ప్రజా ప్రయోజన వ్యాజ్యాన్ని ముగించింది.

# పవన్ కళ్యాణ్‌కు హాని తలపెడితే బీజేపీ చూస్తు ఊరుకోదు



**కడప:** పవన్ కళ్యాణ్‌కు హాని తలపెడితే బీజేపీ చూస్తు ఊరుకోదని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు సోమువీర్రాజు హెచ్చరించారు. జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ ఇంటి వద్దకు వచ్చిన అపరిచిత వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని తెలంగాణ ప్రభుత్వాన్ని సోము వీర్రాజు కోరారు. పులివెందులలో ఎంపీ విజయసాయిరెడ్డిని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు సోమువీర్రాజు పై తీవ్ర అసహనం ప్రధాన మంత్రి నరేంద్రమోదీ పర్యటన విషయంలో ఎంపీ విజయ సాయిరెడ్డి ప్రజలను అయోమయానికి గురి చేస్తున్నారని అసహనం వ్యక్తం చేశారు. ప్రధాని పర్యటన విషయంలో విజయసాయి ప్రకటనలు ప్రజలను తికమక పెడుతున్నాయన్నారు. భారత ప్రధాని అధికారిక పర్యటన ఏపీ ప్రభుత్వం చీఫ్ సెక్రటరీ ప్రకటించాలని, కలెక్టర్ పర్యటన వివరాలు చెప్పాలని అయితే ఈ పనులన్నింటినీ విజయసాయిరెడ్డే చేయడంపై సోమువీర్రాజు అసహనం వ్యక్తం చేశారు. విశాఖలో విజయసాయిరెడ్డి నిర్వహించిన సమీక్షను సోమువీర్రాజు తప్పుపట్టారు.

## ప్రపంచ పెట్టుబడిదారుల సదస్సు ప్రారంభోత్సవంలో వీడియో కాన్ఫరెన్సింగ్ ద్వారా ప్రధానమంత్రి ప్రసంగం



**విజయవాడ, (పీఐబీ):** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 'ఇన్వెస్ట్ కర్ణాటక-2022' ఇతివృత్తంగా నిర్వహిస్తున్న ప్రపంచ పెట్టుబడిదారుల సదస్సు ప్రారంభోత్సవంలో వీడియో కాన్ఫరెన్సింగ్ సౌకర్యం ద్వారా ప్రసంగించారు. ఈ సందర్భంగా తొలుత- కర్ణాటక ఆవిర్భావ దినోత్సవం నిర్వహించుకున్న రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. కర్ణాటక విశిష్టతను వివరిస్తూ ఈ రాష్ట్రం సంప్రదాయం, సాంకేతికత, ప్రకృతి-సంస్కృతి, అద్భుత వాస్తుశిల్పం, శక్తిమంతమైన అంకుర సంస్థల సమ్మేళనమని ఆయన వ్యాఖ్యానించారు. "ప్రతిభ లేదా సాంకేతికత విషయంలో ముందుగా మదిలో మెదిలేది 'బ్రాండ్ బెంగుళూరు'. ఈ పేరు దేశంలోనే కాకుండా ప్రపంచమంతటా బాగా ప్రాచుర్యంలోకి వచ్చింది" అని మోదీ అన్నారు.

కర్ణాటకలో పెట్టుబడిదారుల సదస్సు నిర్వహించడంపై ప్రధానమంత్రి హర్షం వ్యక్తం చేస్తూ- పోటీతత్వం.. సహకారాత్మక సమాఖ్య వాదానికి ఇది సరైన ఉదాహరణగా పేర్కొన్నారు. తయారీ, ఉత్పాదకత ప్రధానంగా రాష్ట్ర ప్రభుత్వ విధానాలు-నియంత్రణపై ఆధారపడి ఉంటుందని ఆయన పేర్కొన్నారు. "ఈ ప్రపంచ పెట్టుబడిదారుల సదస్సు ద్వారా రాష్ట్రాలు నిర్దిష్ట రంగాలను లక్ష్యం చేసుకోవడం సహా ఇతర దేశాలతో భాగస్వామ్యం ఏర్పరచుకోగలవు" అని ప్రధాని చెప్పారు. ఈ సదస్సులో భాగంగా రూ.వేల కోట్ల విలువైన భాగస్వామ్యాలపై ప్రణాళికల ద్వారా దేశంలోని యువతకు ఉపాధి అవకాశాలు పెరగనుండటంపై ఆయన సంతోషం వ్యక్తం చేశారు.

ఈ 21వ శతాబ్దంలో భారతదేశం ప్రస్తుత స్థితినుంచి ముందుకు సాగాల్సి ఉందని ప్రధానమంత్రి అన్నారు. భారత్‌కు నిరుడు రికార్డు స్థాయిలో 84 బిలియన్ డాలర్ల విదేశీ పెట్టుబడులు వచ్చాయని ఆయన గుర్తుచేశారు. భారతదేశంపై ప్రపంచానికిగల ఆశాభావాన్ని ప్రస్తావిస్తూ- "ఇది వివిధ రకాల అనిశ్చితి రాజ్యమేలుతున్న సమయం.. అయినప్పటికీ చాలా దేశాలు భారత ఆర్థిక వ్యవస్థ మూలాల విషయంలో పూర్తి నమ్మకంతో ఉన్నాయి" అని ప్రధానమంత్రి పేర్కొన్నారు. నేటి భిన్నాభిప్రాయాల కాలంలో భారతదేశం ప్రపంచంతో కలిసి నడుస్తూ కలిసి పనిచేయడానికి ప్రాధాన్యమిస్తోందని చెప్పారు. సరఫరా ప్రక్రియకు అంతరాయం ఏర్పడిన సమయంలో మందులు, టీకాల సరఫరాపై భారతదేశం ప్రపంచానికి భరోసా ఇవ్వగలిగిందని ఆయన గుర్తుచేశారు. మార్కెట్ వాతావరణం సంతృప్త స్థితిలో ఉన్నప్పటికీ దేశీయ మార్కెట్లు మన పౌరుల ఆకాంక్షలవల్ల బలంగా ఉన్నాయని తెలిపారు. ప్రపంచం సంక్షోభంలో మునిగినా భారత్ ఉజ్వల ప్రకాశంతో కొనసాగుతుందని నిపుణులు, విశ్లేషకులు, ఆర్థికవేత్తలు అభివర్ణించినట్లు ప్రధానమంత్రి గుర్తుచేశారు. "భారత ఆర్థిక వ్యవస్థను మరింత పటిష్ఠం చేయడంలో భాగంగా మన మూలాలను సుస్థిరం చేసేందుకు అనునిత్యం కృషి చేస్తున్నాం" అని అని శ్రీ మోదీ అన్నారు. భారత ఆర్థిక వ్యవస్థ గమనాన్ని అర్థం చేసుకోవాల్సిన అవసరం ఎంతయినా ఉందని ప్రధాని నొక్కి చెప్పారు. విధానాలు-అమలు సంబంధిత సమస్యలతో దేశం 9-10 ఏళ్ల కిందట సతమతం అవుతున్నపుడు మార్పు దిశగా విధానాలు మలుపు తిరగడం గురించి ఆయన వివరించారు. ఆ మేరకు "పెట్టుబడిదారులను జాప్యంలో ముంచడానికి బదులు పెట్టుబడులకు ఎర్ర తివాచీ వాతావరణం సృష్టించాం. అలాగే కొత్త సంక్లిష్ట చట్టాల రూపకల్పనకు బదులు మేం వాటిని హేతుబద్ధం చేశాం" అని ఆయన విశదీకరించారు.

ప్రధానమంత్రి తన ప్రసంగం కొనసాగిస్తూ- "సాహసోపేత సంస్కరణలు, భారీ మౌలిక సదుపాయాలు, అత్యుత్తమ ప్రతిభతోనే నవ భారతదేశం నిర్మించడం సాధ్యం" అన్నారు. నేడు ప్రభుత్వంలోని ప్రతి విభాగంలోనూ సాహసోపేత సంస్కరణలు అమలవుతున్నాయని చెప్పారు. ఈ సందర్భంగా జీఎస్టీ, ఐబీసీ, బ్యాంకింగ్ సంస్కరణలు, యూపీఐ, 1500 కాలం చెల్లిన చట్టాల రద్దు, 40 వేల అనవసర నిబంధనల తొలగింపు తదితరాలను ఆయన ఉదాహరించారు. కంపెనీల చట్టంలోని అనేక నిబంధనలను నేరరహితం చేయడంతోపాటు పరోక్ష మూల్యాంకనం, విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులకు కొత్త అవకాశాల కల్పన, డ్రోన్ నిబంధనల సరళీకరణతోపాటు భూగోళ-ప్రాదేశిక, అంతరిక్ష, రక్షణ వంటి రంగాల్లో చేపట్టిన చర్యలు అనూహ్య శక్తినిస్తున్నాయని గుర్తుచేశారు. గత 8 సంవత్సరాల్లో కార్యకలాపాలు సాగే విమానాశ్రయాల సంఖ్య రెట్టింపైందని, 20కి పైగా నగరాలకు మెట్రో రైలు సేవలు విస్తరించాయని ప్రధానమంత్రి అన్నారు.

పీఎం-గతిశక్తి జాతీయ బృహత్ ప్రణాళిక లక్ష్యాన్ని ప్రధానమంత్రి ప్రముఖంగా ప్రస్తావిస్తూ- ఇది సమగ్ర మౌలిక సదుపాయాల అభివృద్ధిని లక్ష్యంగా నిర్దేశించుకున్నదని తెలిపారు. దీని అమలులో భాగంగా మౌలిక సదుపాయాల అభివృద్ధి సహా ప్రస్తుత సదుపాయాల సద్వినియోగానికి పకడ్బందీ ప్రణాళిక రచించడమేగాక దాన్ని అమలు చేసే సమర్థ మార్గం గురించి కూడా చర్చించినట్లు ఆయన వెల్లడించారు. చిట్టచివరిదాకా అనుసంధానం, ప్రపంచ స్థాయికి తీసుకెళ్లడం ద్వారా ఉత్పత్తి లేదా సేవలను మెరుగుపరచే మార్గాల గురించి మోదీ నొక్కి చెప్పారు. ఈ ప్రయాణంలో యువత సాధించిన ప్రగతిని ఎత్తిచూపుతూ- దేశంలోని ప్రతి రంగం యువశక్తి సామర్థ్యంతో ముందుకు సాగుతున్నదని పేర్కొన్నారు.

చివరగా- "పెట్టుబడులు, మానవ మూలధనంపై నిశితంగా దృష్టి సారించినపుడే ప్రగతి లక్ష్యాలను సాధించగలం. ఈ ఆలోచన ధోరణితో ముందడుగు వేస్తూ ఆరోగ్య, విద్యారంగాల్లో పెట్టుబడులను ప్రోత్సహించాం. అదే సమయంలో ఉత్పాదకత పెంపు, మానవ మూలధన మెరుగుదలపైనా దృష్టి కేంద్రీకరించాం" అని ప్రధానమంత్రి పేర్కొన్నారు. ఈ మేరకు ఏకకాలంలో వివిధ రంగాలకు ప్రాధాన్యమిస్తూ వాటిపై దృష్టి సారించడం గురించి ఆయన వివరించారు. తదనుగుణంగా ఆరోగ్య హామీ పథకాలతోపాటు తయారీ రంగానికి ప్రోత్సాహకాలుబీ వాణిజ్య సౌలభ్యం, ఆరోగ్య-శ్రేయో కేంద్రాలుబీ జాతీయ రహదారుల నెట్‌వర్క్, సురక్షిత నీటి సరఫరా, మరుగుదొడ్ల సౌకర్యం కల్పనబీ అత్యాధునిక పాఠశాలలుసహా భవిష్యత్ అవసరాలు తీర్చగల మౌలిక సదుపాయాలు వంటివాటిని ప్రధాని ఉదాహరించారు. పర్యావరణహితంగా దేశాభివృద్ధి గురించి మాట్లాడుతూ- "హరిత వృద్ధి, సుస్థిర ఇంధనం దిశగా మా కార్యక్రమాలు మరింత ఎక్కువగా పెట్టుబడిదారులను ఆకర్షించాయి. తమ ఖర్చును రాబట్టుకోవడంతోపాటు ఈ భూగోళం పట్ల తమ బాధ్యతను నెరవేర్చుకోవాలని భావించేవారు భారతదేశం వైపు ఆశాభావంతో చూస్తున్నారు" అని ప్రధానమంత్రి వివరించారు.

అనేక రంగాల లో వేగవంతమైనటువంటి అభివృద్ధి ని కర్నాటక సాధించిందంటే అందుకు ఒక కారణం కర్నాటక లో డబల్ ఇంజిన్ ప్రభుత్వం యొక్క శక్తి అని ప్రధాన మంత్రి అన్నారు. వ్యాపారాన్ని నిర్వహించడం లో సౌలభ్యం సంబంధి అగ్రగామి రాష్ట్రాల లో కర్నాటక తన స్థానాన్ని నిలబెట్టుకొంటూనే ఉంటోందని ఆయన చెప్తూ, విదేశీ ప్రత్యక్ష పెట్టుబడి (ఎఫ్ డిఐ) పరంగా అగ్రగామి రాష్ట్రాల పట్టిక లో కర్నాటక చేరడానికి ఇది తోడ్పడిందన్నారు. "ఫార్చ్యూన్ 500 కంపెనీల లో 400 కంపెనీ లు ఇక్కడే ఉన్నాయి. భారతదేశం లో వంద కు పైబడ్డ యూనికార్న్‌లలో నలభైకి పైగా యూనికార్న్ లు కర్నాటక లో ఉన్నాయి" అని ఆయన నొక్కిచెప్పారు. ప్రస్తుతం ప్రపంచం లో అతి పెద్దదైనటువంటి టెక్నాలజీ క్లస్టర్ గా కర్నాటక లెక్కకు వస్తున్నది అని ప్రధాన మంత్రి ప్రస్తావించారు. కర్నాటక లో పరిశ్రమ, సమాచార సాంకేతిక విజ్ఞనం, ఫిన్ టెక్, బయోటెక్, స్టార్ట్ అప్స్ తో పాటు సస్టెయినబుల్ ఎనర్జి లకు ఆలవాలం గా ఉంది అని కూడా ఆయన అన్నారు. ప్రతి రంగం లో అభివృద్ధి తాలూకు ఒక కొత్త గాథ ను లిఖించడం జరుగుతోంది" అని ఆయన అన్నారు. కర్నాటక లో అభివృద్ధి కి సంబంధించినటువంటి అనేక పరామితులు భారతదేశం లోని ఇతర రాష్ట్రాల నే కాకుండా కొన్ని దేశాల ను కూడాను సవాలు చేస్తున్నాయి అని ప్రధాన మంత్రి చెప్పారు. భారతదేశం తయారీ రంగం లో ఒక సరికొత్త దశ లోకి అడుగు పెడుతోంది అని ప్రధాన మంత్రి స్పష్టం చేస్తూ, నేశనల్ సెమికండక్టర్ మిశన్ ను గురించి ప్రస్తావించారు. ఇక్కడి టెక్ ఇకోసిస్టమ్ అనేది చిప్ డిజైను ను మరియు తయారీ ని నూతన శిఖరాల కు తీసుకొనిపోగలదు అని కూడా పేర్కొన్నారు.

భారతదేశం యొక్క దృష్టికోణాని కి మరియు ఒక ఇన్ వెస్టరు దృష్టికోణాని కి మధ్య పోలిక ను గురించి ప్రధాన మంత్రి చెప్తూ, ఒక ఇన్ వెస్టరు యొక్క నిర్ణయాలు అనేవి మధ్య కాలిక మరియు దీర్ఘకాలిక దృష్టికోణాల ఆధారం గా రూపుదాల్చుతుంటాయి అని, అలాగే భారతదేశం సైతం ఒక ప్రేరణాత్మకమైనటువంటి దీర్ఘకాల దృష్టికోణాన్ని కలిగివుందని వివరించారు. నానో యూరియా, హైడ్రోజన్ ఎనర్జి, గ్రీన్ అమోనియా, బొగ్గు నుండి గ్యాస్ ను వెలికితీయడం మరియు అంతరిక్ష కృత్రిమ ఉపగ్రహాలు వంటి ఉదాహరణల ను ఆయన ప్రస్తావించారు. ప్రస్తుతం భారతదేశం ప్రపంచం లో అభివృద్ధి మంత్రం తో ముందుకు సాగుతోంది అని ఆయన అన్నారు. ఇది భారతదేశానికి అమృత కాలం, మరి అలాగే ఆజాది కా అమృత్ మహోత్సవ్ కూడానుబీ దేశ ప్రజలు ఒక న్యూ ఇండియా ను నిర్మించాలి అనేటటువంటి ఒక ప్రతిజ్ఞ ను స్వీకరిస్తున్నారు." అని ఆయన వ్యాఖ్యానించారు.

ప్రధాన మంత్రి తన ప్రసంగం చివరలో, భారతదేశం 2047వ సంవత్సరానికల్లా అభివృద్ధి చెందిన దేశం గా రూపొందాలి అనేటటువంటి ఒక లక్ష్యాన్ని పెట్టుకొంది అని వెల్లడించారు. మరి దీనికోసం పెట్టుబడి మరియు భారత దేశం యొక్క ప్రేరణ లు అనే అంశాల కలయిక చాలా ముఖ్యమైంది అవుతుంది అన్ని వర్గాల ను కలుపుకొని పోయేటటువంటి, ప్రజాస్వామిక మైనటువంటి మరియు బలమైనటువంటి భారతదేశం యొక్క అభివృద్ధి అనేది ప్రపంచం లో అభివృద్ధి ని శీఘ్రతరం చేస్తుంది కాబట్టి అని ఆయన వివరించారు. "భారతదేశం లో పెట్టుబడి పెట్టడం అంటే దానికి అర్థం అన్ని వర్గాల ను కలుపుకొని పోవడం లో పెట్టుబడి ని పెట్టడం, ప్రజాస్వామ్యం లో పెట్టుబడి ని పెట్టడం, ప్రపంచం కోసం పెట్టుబడి ని పెట్టడం, ఒక మెరుగైనటువంటి, స్వచ్ఛమైనటువంటి మరియు భద్రమైనటువంటి భూమి కోసం పెట్టుబడి ని పెట్టడం" అని వివరిస్తూ ప్రధాన మంత్రి తన ప్రసంగాన్ని ముగించారు.

**పూర్వరంగం:** ఔత్సాహిక ఇన్ వెస్టర్ లను ఆకట్టుకోవడం తో పాటు గా తదుపరి పది సంవత్సరాల కు గాను ఒక అభివృద్ధి సంబంధి ప్రణాళిక ను రూపొందించడం కూడా ఈ సమావేశం యొక్క ధ్యేయాలు గా ఉన్నాయి. శ్రీయుతులు కుమార్ మంగళం బిడ్ లా, సజ్జన్ జిందల్, విక్రమ్ కిర్లోస్ కర్ ల వంటి అగ్రగామి పరిశ్రమ రంగ ప్రముఖులు వీటి కి హాజరు కానున్నారు. దీనికి తోడు, 300కు పైగా ప్రదర్శకులతో సహా అనేక వ్యాపార ప్రదర్శనలు, దేశాల తరఫు గోష్ఠులు కూడా నడుస్తాయి. ఈ గోష్ఠులు భాగస్వామ్య దేశాలైన ఫ్రాన్స్, జర్మనీ, నెదర్లాండ్స్, దక్షిణ కొరియా, జపాన్, ఆస్ట్రేలియాల ద్వారా నిర్వహించబడతాయి. ఇందులో భాగం గా ఆయా దేశాల నుండి మంత్రులు, పరిశ్రమ రంగ దిగ్గజాలు వంటి ఉన్నత స్థాయి ప్రతినిధులు దీనికి హాజరు అయ్యేటట్టు ఆయా దేశాలు ఏర్పాటుల ను చేశాయి. ఈ అంతర్జాతీయ స్థాయి కార్యక్రమం కర్నాటక కు తన సంస్కృతి ని ప్రపంచాని కి ప్రదర్శించే అవకాశాన్ని సైతం ఇవ్వనుంది.

# ఈనెల 18న జిల్లాస్థాయి యువజన ఉత్సవాలు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** ఈనెల 18 వ తేదీన జిల్లాస్థాయి యువజన ఉత్సవాలు స్థానిక రావు గోపాలరావు కళాక్షేత్రం లో నిర్వహించడం జరుగుతుందని సెట్విస్ ముఖ్య కార్యనిర్వహణాధికారి పి.నాగేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఉత్సవంలో 15 నుండి 19 సం. వయస్సు గల యువతీ యువకులకు వివిధ సాంస్కృతిక పోటీలు నిర్వహిస్తామన్నారు. జిల్లా స్థాయి పోటీలలో ప్రథమ స్థానం పొందిన వారు రాష్ట్రస్థాయి పోటీలకు అర్హులని రాష్ట్రస్థాయిలో ప్రథమ విజేతలు జాతీయస్థాయి పోటీలలో పాల్గొంటారని తెలిపారు. జాతీయస్థాయి పోటీలు జానపద నృత్యాలు( 20 మంది సభ్యులు), జానపద గీతాలు (10 మంది), వన్ యాక్ట్ ప్లే(12 మంది), వక్రృత్వ పోటీలు (ఇంగ్లీషు/ హిందీ), సాంప్రదాయ గాత్రము( హిందుస్థాని/ కర్ణాటక) భరతనాట్యము, కూచిపూడి, సాంప్రదాయ నృత్యం సాంప్రదాయ వాయిద్యములు, హార్మోనియం, గిటార్, పిల్లనగ్రోవి, వీణ, సితార, మృదంగం, తబలా ఉంటాయన్నారు. రాష్ట్ర స్థాయి వరకు జరిగే పోటీలలో వక్తృత్వం, ఆధునిక గీతం, ఆధునిక నృత్యం, మోనో యాక్షన్, మిమిక్రీ, వెంట్రిలోక్విజం, మ్యాజిక్, పెయింటింగ్, వయోలిన్, ఫాన్సీ డ్రెస్, క్విజ్, గ్రూప్ డిస్కషన్ ఉంటాయని వెల్లడించారు.జిల్లా స్థాయి పోటీలలో పాల్గొనుటకు అర్హతలు గల యువత సంబంధిత మండల పరిషత్ అభివృద్ధి అధికారి వారి కార్యాలయంలో దరఖాస్తు పొందవచ్చునని వాటిని పూర్తి చేసి 16 తేదీలోగా ఎంపీడీవో కార్యాలయం లో ఇవ్వాలన్నారు. లేదా setwisceo@gmail.com ద్వారా దరఖాస్తు సమర్పించుకోవచ్చన్నారు. పోటీల్లో పాల్గొనేవారు సొంత ఖర్చులతో హాజరై పోటీలు ముగిసే వరకు ఉండాలన్నారు. ప్రక్క వాయిద్యాలు, సహాయకులను ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. గత మూడు సంవత్సరాల్లో జాతీయ స్థాయిలో పాల్గొనిన వారు ఈ పోటీలకు అర్హులు కారని చెప్పారు. దేశ సంస్కృతి సాంప్రదాయాలకు సంబంధించిన విషయాలపైనే పోటీలలో ప్రదర్శించాలని, సినిమా పాటలు అనుమతించబడవని చెప్పారు. ఇతర వివరాలకు ఫోన్ 0891- 20058291 కు సంప్రదించాలన్నారు.

# ఎఎన్ హెచ్‌లో మోకాలు,తుంటికాలు మార్పిడికి ఆరోగ్య శ్రీ వర్తిస్తుంది




**భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్):** అనీల్ నీరుకొండ ఆసుపత్రిలో మోకాలు,తుంటి కాలు మార్పిడి చికిత్సలు ఆరోగ్య శ్రీ కార్డు వర్తిస్తుందనీ అనీల్ నీరుకొండ ఆసుపత్రి సూపరింటెండెంట్ కె. కృష్ణమూర్తి అన్నారు. గురువారం స్థానిక ఎన్ ఆర్ఐ ఆసుపత్రి ఛాంబర్ లో విలేకరులతో సమావేశం ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోకాలి నొప్పులు,తుంటికాలు మార్పిడి ఆరోగ్య శ్రీ ద్వారా అనీల్ నీరుకొండ ఆసుపత్రిలో ఉందనీ తెలిపారు. గతంలో వయస్సు పై బడిన వారికి ఈ సమస్యలు ఎక్కువగా వస్తుండేవనీ ఇప్పుడు 30 ఏళ్ళు వారికి కూడా కీళ్ళ నొప్పులు వస్తున్నాయనీ అన్నారు. ఈ మోకాళ్ళ నొప్పులు అధిక బరువు,ఎక్కువగా నడవడం, కింద కూర్చునే వారిలో అధికంగా వస్తుంటాయనీ తెలిపారు. ఆర్థోఫెడిషన్ సర్జన్స్ డాక్టర్లు అజీజ్,సాగర్,పరమేశ్వర్ లు ఈ ఆపరేషన్ లు చేయుటకు ఎప్పుడూ అందుబాటులో ఉంటారనీ తెలిపారు. ఈ ఆపరేషన్ చేయించుకోవడం వలన ఎలాంటి ఇబ్బందులు ఉండవనీ తెలిపారు. పేషంట్ కు అనీల్ నీరుకొండ ఆసుపత్రి లో ఆపరేషన్ చెసి రెండు రోజుల్లోనే ఇంటికి పంపివేయగలమనీ తెలిపారు. కార్పొరేట్ ఆసుపత్రికి ధీటుగా ఇక్కడ అనేక సేవలు అందుబాటులో ఉన్నాయనీ చెప్పారు. జనరల్ మేనేజర్ గణేష్ మాట్లాడుతూ

అనీల్ నీరుకొండ ఆసుపత్రిలో నామమాత్రంగా ఫీజులు తీసుకుంటామనీ అన్నారు. తగరపువలసలో ఉన్న చుట్టుపక్కల ప్రాంతాల వారికి అనీల్ నీరుకొండ ఆసుపత్రి అందుబాటులో ఉంటుందనీ తెలిపారు. దూరప్రాంతాలకు వెళ్ళకుండా సులువుగా రావడానికి వాహన సదుపాయం ఉందనీ తెలిపారు. ఇంకా ఈ సమావేశంలో ఆర్థోఫెడిషన్స్ అజీజ్,సాగర్,పరమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# హెచ్‌ఆర్డిఐలో జరుగుతున్న శిక్షణలో భాగంగా ఫీల్డ్ విజిట్ చేసిన జేడీ



**భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్):**అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్లకు విశాఖపట్నంలో ఏపీ హెచ్ఆర్డిఐ లో జరుగుతున్న శిక్షణలో భాగంగా ఫీల్డ్ విజిట్ కోసం భీముని పట్నం రెండవ వార్డు జీవీఎంసీ ప్రాథమికోన్నత పాఠశాలను జోన్ 1 రీజినల్ జాయింట్ డైరెక్టర్ ఎమ్. జ్యోతి కుమారి సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల కమిటీ శిక్షణ పొందుతున్న ఏపీఎంలు మొదలగువారిని ఉద్దేశించి ఆమె మాట్లాడారు. పాఠశాలలో నాడు నేడు జగనన్న గోరు ముద్ద జగనన్న విద్యా కానుక టాయిలెట్స్ నిర్వహణ మొదలగు అంశాలు మీరు అన్ని పరిశీలించారు కాబట్టి మీరు తీసుకోవలసిన జాగ్రత్తలు, ప్రజల భాగస్వామ్యంతో చేయవలసిన కార్యక్రమాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. పాఠశాలలో జరిగే బోధనేతర కార్యక్రమాలన్నింటిలో పేరెంట్స్ కమిటీ విద్యా కమిటీ కీలక పాత్ర పోసిస్తున్నాయని తెలిపారు. పాఠశాలలో నాడు ఉన్న పరిస్థితి ప్రస్తుతం అభివృద్ధి ద్వారా నేడు ఉన్న పరిస్థితిని వివరించారు పాఠశాలలో జరుగుతున్న కార్యక్రమాలలో తాము చేస్తున్న సహకారం గురించి పేరెంట్స్ కమిటీ సభ్యులు మాట్లాడారు. డి. ఆర్. డి.ఎ. వెలుగు ప్రాజెక్ట్ లో పనిచేయుచున్న శ్రీకాకుళం, పార్వతీ పురం మన్యం, విశాఖపట్నం జిల్లాల నుండి 51 మంది అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్లు ఈ శిక్షణలో పాల్గొన్నారు బుధవారం ప్రారంభమైన శిక్షణ గురువారం ఫీల్డ్ విజిట్ దీనిపైన సమగ్ర చర్చ రిపోర్టు తదితర అంశాలతో నేటితో ఈ శిక్షణ ముగిస్తుంది. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖ అధికారి ఎల్ చంద్రకళ, సమగ్ర శిక్ష ఏపీసి బి, శ్రీనివాసరావు, డైట్ ప్రిన్సిపాల్ న్యూ మాణిక్యం నాయుడు, ఎంఈఓ బాలమణి, చిట్టి వలస హైస్కూల్ హెడ్మాస్టర్ మురళీమోహన్, సమగ్ర శిక్ష ఈ నరసింహం, లెక్చరర్ గొట్టేటి రవి తదితరులు పాల్గొన్నారు.

# అయ్యన్న పాత్రుడు అరెస్టుపై టిడిపి నేతలు నిరసన



**ఆరిలోవ, (విశాఖ సమాచారమ్):** జీవీఎంసీ 12 వ వార్డు పెద గదిలి డా. అంబేద్కర్ విగ్రహం వద్ద మాజీ మంత్రి టీడీపీ సీనియర్ నేత చింతకాయల అయ్యన్న పాత్రుడిని సీఐడీ పోలీసులు అరెస్ట్ చేయడంతో విశాఖ తూర్పు నియోజకవర్గం టిడిపి నాయకులు , 9,10,11,12,13 వార్డుల నాయకులతో కలిసి నిరసన చేపట్టారు . వైసీపీ ప్రభుత్వం గూండారాజ్యం గా వ్యవహరిస్తుందని వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ఆ ప్రభుత్వానికి ప్రజలే బుద్ధి చెప్తారని అన్నారు . ఎటువంటిసంఘటనలు తలెత్తకుండా ఆరిలోవ సీఐ ఇమ్మానియేల్రాజు నేతృత్వంలో గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు . సీఐ , ఎస్ఐ.లు పోలీస్ సిబ్బంది దగ్గరుండి టీడీపీ నాయకులను తరిమేశారు.

# సంపూర్ణ కార్తీక మహాపురాణం

## (నిత్య పారాయణ గ్రంథము)



**పదకొండవరోజు పారాయణము**

**ఏకవింశాధ్యాయము**

**యుద్ధ వర్ణనము**

**అత్రి ఉవాచ:** అగస్త్యా - సాధారణమైన దొమ్మిగా కొట్లాటగా ప్రారంభమై, మారి, ఆ సమరమొక మహాయుద్ధముగా పరిణమించినది. అస్త్రశస్త్రాలతో, పదునైన బాణాలతో, వాడి వాడి గుదియలతో ఇనుపకట్ల తాడికర్రలతో, ఖడ్గ, పట్టిన, ముసల, శూల, భల్లాతక, తోమర, కుంభ, కుఠారాద్యా యుధాలతో ఘోరముగా యుద్ధము చేశారు. ఆ సంకుల సమరములో కాంభోజరాజు మూడు వందల బాణాలను ప్రయోగించి, పురంజయుని గొడుగునూ, జెండానూ, రథాన్ని కూలగొట్టాడు. అనంతరం ఇంకొక అయిదు బాణాలతో గుర్రాలను కూల్చివేశాడు. మరి కొన్ని బాణాలతో పురంజయుని గాయపరిచాడు. అందుకు కోపించిన పురంజయుడు - బ్రహ్మాస్త్ర మంత్రముతో అభిమంత్రించిన పదునైన పది బాణాలను, కాంభోజ రాజు పై వేశాడు. ఆ బాణాలు కాంభోజుని కవచానని చీల్చి, గుండెలో దిగబడ్డాయి. రక్తం ధారాపాతంగా కారుతుండగా తన వక్షంలో గ్రుచ్చుకొన్న బాణాలను పెరికి తీసి - ఆ కాంభోజ మహారాజు - 'ఓ పురంజయా! నేను పరుల సొమ్ముకు ఆశపడే వాడిని కాను. నీవు పంపిన బాణాల్ని నీకు త్రిప్పి పంపుతున్నాను తీసుకో' అంటూ వానినే తన వింట సంధించి, పురంజయుని మీదకు ప్రయోగించాడు.

ఆ బాణాలు పురంజయుని సారథిని చంపివేశాయి. ధనుస్సును ముక్కలు చేశాయి. పురంజయుని మరింత గాయపరిచాయి. అంతటితో మండిపడిన అయోధ్యాధిపతి - ఇరవై రెక్కల బాణాలను వింట సంధించి వాటిని ఆకర్ణాంతము లాగి కాంభోజుని పై వదిలాడు. ఆ ఇరవై బాణాలూ ఏకకాలములో అతగాడి గుండెలలో నుండి - వీపు గుండా దూసుకు పోవడంతో - కాంభోజరాజు మూర్ఛిల్లాడు.

దానితో యుద్ధము మరింత భయంకరమైనది. తెగిన తుండాలతో ఏనుగులు, నరకబడిన తలలతో గుర్రాలూ, విరగిపడిన రథాలూ, స్వేచ్ఛగా దొర్లుతున్న రథచక్రాలు, తలలూ-మొండేలూ వేరుగాబడి ఎడం ఎడంగా పడి గిలగలా తన్నుకుంటున్న కాల్బంటుల కళేబరాల్లో కదనరంగమంతా కంటగింపుగా తయారైంది. మృత వీరుల రక్తమక్కడ వాగులు కట్టి ప్రవహించసాగింది. అటువంటి ఆ భీషణ భీభత్స సంగ్రామములో అధర్మియైన పురంజయుని బలం క్రమక్రమంగా క్షీణించి పోయింది. కురుజాది వీరుల విజృంభణనుతట్టుకోలేక - ఆ సాయంకాలానికి సమరభూమిని వదిలి, పట్టణంలోనికి పారిపోయాడు. అంతఃపురము చేరి - ఆనాటి శత్రువుల విజయానికి పడి పడి దుఃఖిస్తున్న పురంజయుని చూసి 'సుశీలుడు' అనే పురోహితుడు - 'మహారాజా! శత్రువైన ఆ వీరసేనుని గెలవాలనే కోరిక గనుక బలవత్తరంగా వుంటే - ఈ క్షణమే భక్తిప్రపత్తులతో విష్ణువును సేవించడమొక్కటే మార్గము రాజా! ఇది కార్తీకపూర్ణిమ, కృత్తికా నక్షత్రయుతుడై - చంద్రుడు షోడశ కళాశోభాయమానముగా వుండే ఈ వేళ - ఈ ఋతువులో లభించే పూలను సేకరించి, హరి ముందు మోకరించి పూజించు - విష్ణుసన్నిధిలో దీపాలను వెలిగించు. ఆయన ముందర, గోవిందా - నారాయణా - ఇత్యాది నామాలతో మేళతాళాలతో ఎలుగెత్తి పాడు - ఆ పాటలతో పరవశుడవై హరి ముందు నర్తించు. అలా చేసినట్లయితే ఆ విష్ణుమూర్తి అనుగ్రహము వల్ల నీకు మహావీరుడైన కుమారుడు కలుగుతాడు.

కార్తీక మాసములో తనను ఆరాధించే భక్తుల రక్షణార్థం - వేయి అంచులతో శత్రు భయంకరమైన తన సుదర్శన చక్రాన్ని సహాయంగా పంపుతాడు. ఈ కార్తీక పుణ్యమహిమను చెప్పడం ఎవరి వల్లా అయ్యేపని కాదు. భూపతీ! ఈనాటి నీ ఓటమికి కారణం సైన్యబలం లేకపోవడం గాని, నీకు శరీర బలం లేకపోవడం గాని కానే కాదు సుమా! మితిమీరిన అధర్మవర్తనం వలన నీ ధర్మఫలం - తద్వారా దైవబలం తగ్గిపోవడమే నీ పరాజయానికి కారణం. కాబట్టి పురంజయా! శోకాన్ని వదలి భక్తితో శ్రీహరిని సేవించు. కలతమాని కార్తీక వ్రతాన్ని ఆచరించు. ఈ కార్తీక వ్రతం వలన ఆయురారోగ్యైశ్వర్య సుఖసంపత్ సౌభాగ్య సంతానాలు సంఘటిల్లి తీరుతాయి. నా మాటలను విశ్వసించు.

**ఏకవింశోధ్యాయ స్సమాప్తః (ఇరువది ఒకటవ అధ్యాయము)**

**ద్వావింశాధ్యాయము**

రెండవనాటి యుద్ధము - పురంజయుని విజయము: అత్రిమహర్షి ఇంకా ఇలా చెప్పసాగాడుబీ అగస్త్యా! ఆ విధంగా సుశీలుడు చేసిన బోధతో - పురంజయుడు తక్షణమే విష్ణ్వాలయానికి వెళ్లి, వివిధ ఫలపుష్ప పల్లవ దళాదిగా విష్ణువును షోడశోపచారాలతోనూ పూజించి - ప్రదక్షిణ నమస్కారాలర్పించి - మేళతాళాలతో ఆయనను కీర్తించి, పారవశ్యంతో నర్తించాడు. అంతే కాదు. బంగారంతో విష్ణు ప్రతిమను చేయించి దానికి కూడా పూజులు చేశాడు. దీపమాలికలు వెలిగించి అర్పించాడు. ఆ రాత్రంతా అలా విష్ణు సేవలో విలీనుడైన పురంజయుడు - మరుసటి రోజు ఉదయమే శేష సైన్య సమేతుడై పునః యుద్ధరంగాన్ని చేరాడు. నగర సరిహద్దులను దాటుతూనే శత్రవులను సమరానికి ఆహ్వానిస్తూ - భీషణమైన

ధనుష్టంకారాన్ని చేశాడు. ఈ ఠంకారం చెవినబడిన - కాంభోజ కురుజాది బలాలు పురంజయుడిని ఎదుర్కొన్నాయి. వజ్రాల వంటి కత్తులతోనూ, పిడుగుల వంటి బాణాలతోనూ, అమిత వేగవంతాలూ ఆకాశానికి సైతం ఎగరగలిగినవీ అయిన గుర్రాలతోనూ, ఐరావతాల వంటి ఏనుగులతోనూ అన్యోన్య జయకాంక్షా తత్పరులై ప్రాణాలకు తెగించి పోరాడే కాల్బాలతోనూ - క్రమక్రమంగా యుద్ధం దుర్నిరీక్ష్యమానంగా పరిణమించసాగింది.

గత రాత్రి పురంజయుడు చేసిన పూజలకు సంతుష్టుడైన గరుడగమనుడు - అతనికి దైవబలాన్ని తోడు చేయడం వలన ఆనాటి యుద్ధంలో శత్రురాజుల శక్తులన్నీ ఉడిగిపోయాయి. కాంభోజుల గుర్రాలు, కురుజాదుల ఏనుగులు, వివిధరాజుల రథబలాలూ, వైరి కూటం యొక్క పదాతి బలాలు - దైవకృపాప్రాప్తుడైన పురంజయుని ముందు చిత్తు చిత్తుగా ఓడిపోయాయి. పురంజయుడి పరాక్రమానికి గుండెలవిసిపోయిన పగవారందరూ - ప్రాణభీతితో రణరంగాన్ని వదలి తమ తమ రాజ్యాలకు పరుగులు తీశారు. అంతటితో - విష్ణ్వనుగ్రహం వలన విజయాన్ని పొందినవాడై పురంజయుడు - అయోధ్యా ప్రవేశం చేశాడు. విష్ణువు అనుకూలుడైతే శత్రువు మిత్రువడవుతాడు. విష్ణువు ప్రతికూలుడైతే మిత్రుడే శత్రువవుతాడు. దేనికైనా దైవబలమే ప్రధానం. ఆ దైవబలానికి ధర్మాచరణమే అత్యంత ముఖ్యం. అటు వంటి ధర్మాచరణలో ప్రప్రథమైన కార్తీక వ్రత ధర్మానుష్ఠానంతో ఎవరైతే శ్రీహరిని సేవిస్తారో - వారి సమస్త దుఃఖాలూ కూడా చిటికెల మీదనే చిమిడిపోతాయి. అగస్త్యా! విష్ణుభక్తి సిద్ధించడమే కష్టతరం. అందునా కార్తీక వ్రతాచరణసక్తి - శక్తి కలగడం ఇంకా కష్టతరం. కలియుగంలో ఎవరైతే కార్తీక వ్రతమూ, శ్రీహరి సేవా వదలకుండా చేస్తారో వాళ్లు శూద్రులైనా సరే - వైష్ణవోత్వములుగా పరిగణింపబడతారు. వేదవిధులైన బ్రాహ్మణులైనప్పటికీ కూడా - ఈ హరి సేవా, కార్తీక వ్రతాచరణలు లేని వాళ్లు కర్మచండాలు లేనని గుర్తించు. ఇక వేదవేత్తయై, హరిభక్తుడై, కార్తీక వ్రతనిష్ఠుడైన, వాని యందు సాక్షాత్తూ ఆ విష్ణువు నివసిస్తాడని చెప్పబడుతోంది. ఏ జాతివాళ్లయినా సరే ఈ సంసార సాగరాన్నుంచి బైటపడి ఉత్తమగతుల్ని పొందాలనే కోరికతో విష్ణువుని అర్చించినట్లయితే - తక్షణమే వాళ్లు తరించుకుపోయినట్లుగా భావించు. అగస్త్యా! స్వతంత్రుడు గానీ, పరతంత్రుడు గానీ - హరి పూజాసక్తుడై వుంటేనే ముక్తి. భక్తులకా శ్రీహరీ, విష్ణువుకీ భక్తులూ అన్యోన్యానురాగబద్ధులై వుంటారు. భక్తులకు ఇహపరాలు రెండింటినీ అనుగ్రహించి, రక్షించగలిగిన ఏకైక దైవం ఆ వాసుదేవుడే. విశ్వమంతటా నిండివున్న ఆ విష్ణువునందు భక్తి ప్రవత్తులున్న వారికి మాత్రమే కార్తీక వ్రతావకాశం చేజిక్కుతుంది. కాబట్టి, వేదసమ్మతమూ, సకలశాస్త్రసారము, గోప్యమూ, సర్వవ్రతోత్తమోత్తమమూ అయినా ఈ కార్తీకవ్రతాన్ని ఆచరించినా, కనీసం కార్తీక మహాత్మ్యాన్ని మనస్ఫూర్తిగా విన్నా కూడా - వాళ్లు విగత పాపులై - అంత్యంలో వైకుంఠం చేరుకుంటారు. మహత్త్వపూర్వకమైన ఈ ఇరవై రెండవ అధ్యాయాన్ని శ్రాద్ధకాలంలో పఠించడం వలన - పితృదేవతలు కల్పాంత తృప్తిని పొందుతారు సుమా!

**త్రయోవింశాధ్యాయము**

**పురంజయుని మోక్షము**

''హే అత్రి మునీంద్రా! విష్ణుకృప వలన విజయుడైన పురంజయుడు ఆ తరువాత ఏమి చేశాడో వివరించు' అని అగస్త్యుడు కోరడంతో - అత్రి ఇలా చెప్పసాగాడు. భగవత్కృప వలన భండన భూమిలో విజయలక్ష్మి వరించిన పురంజయుడు, అమరావతిలో ఇంద్రునివలె, తన అయోధ్యలో అత్యంత వైభవంతో ప్రకాశించాడు. గతంలోని దుష్టభావాలను విసర్జించి సత్యశౌచపాలనం, నిత్యధర్మాచరణం, దానశీలత, యజ్ఞ యాగాది నిర్వహణలూ - ఇత్యాదులు చేస్తూ - ప్రతివర్ష ప్రయుక్త కార్తీక వ్రతాచరణం వలన విగత కల్మషుడై, విశుద్ధుడై, అరిషడ్వర్గాన్నీ -

జయించి - పరమ వైష్ణవుడై మనసా గేడు. అంతేగాదు - నిరంతరమూ కూడా - శ్రీహరి పూజాప్రియుడై - ఏ దేశాలలో, ఏఏ క్షేత్రాలలో తీర్థాలలో విష్ణువును ఏఏ విధాలుగా పూజించడం వలన తన జన్మ తరిస్తుందా - అనే తపనతో వుండేవాడు, అంతగా హరి సేనా సంవిధాన సంతృప్తుడైన కారణంగా - ఒకనాడు ఆకాశవాణి - 'పురంజయా! కావేరీతీరంలో శ్రీరంగ క్షేత్రం వుంది. శ్రీరంగనాథుడనే పేర అక్కడ వెలసి వున్న విష్ణువును కార్తీక మాసంలో అర్చించి - జనన మరణాల నుంచి కడతేరుమని ప్రబోధించడంతో - రాజ్యపాలనను మంత్రులకు అప్పగించి - తగినంత చతురంగ బలయుక్తుడై - అనేక తీర్థ క్షేత్రాలను దర్శిస్తూ అక్కడక్కడ యోగ్యవిధిగా శ్రీహరినే అర్చిస్తూ కావేరీ మధ్యంగతమైన భూలోక వైకుంఠమైన శ్రీరంగాన్ని చేరి, కార్తీక మాసమంతా కావేరీనదిలో స్నానాదులనీ,

శ్రీరంగంలో రంగనాథ సేవలనూ చేస్తూ ప్రతిక్షణమూ కూడా 'కృష్ణా ! గోవిందా! వాసుదేవా ! శ్రీరంగనాథా!' అని హరినే స్మరిస్తూ జపదానాది విద్యుక్త ధర్మాలన్నింటినీ నిర్వర్తించి కార్తీకమాస వ్రతం పూర్తి చేసుకుని పునః అయోధ్యను చేరుకున్నాడు. అనంతరం ధర్మకామం వలన సత్పుత్రపౌత్రాదుల్ని పొంది, కొన్నాళ్లు సర్వభోగ వివర్జితుడై, భార్యాసమేతంగా వానప్రస్థమును స్వీకరించి కార్తీక వ్రతాచరణ - విష్ణు సేవలలోనే లీనమై తత్పుణ్యవశాన అంత్యంలో వైకుంఠాన్ని చేరుకున్నాడు.

**ఏవం శ్రీస్కాంద పురాణాంతర్గ కార్తీక మహాత్మ్యే ఏకవింశద్వావింశాధ్యాయౌ (ఇరువది ఒకటి, ఇరువది రెండు - ఇరువది మూడు అధ్యాయములు)**

**పదకొండవ (ఏకాదశ దిన) నాటి పారాయణము సమాప్తము**

# శీతాకాలం ఈ టీ తాగితే.. ఏ అనారోగ్యాలు రావు..!



శీతాకాలం వచ్చిందంటే చాలు.. చలి వల్ల రోగాలు మనల్ని ఎటాక్ చేయడం స్టార్ట్ చేస్తాయి. చిన్నపిల్లల నుంచి పెద్దవారి వరకు.. దగ్గు, జలుబు, గొంతు నొప్పి, జ్వరం వంటి అనారోగ్యాలు వేధిస్తూ ఉంటాయి. ఈ సీజన్ లో ఉష్ణోగ్రతలు పడిపోతాయి.. వాతావరణంలో తేమ పెరుగుతుంది. దీని కారణంగా.. ఆరోగ్య సమస్యలు ఎక్కువవుతాయి. చాలా మంది చిన్న,చిన్న సమస్యలకూ.. ట్యాబ్లెట్స్ వాడుతూ ఉంటారు. మందులకు అలవాటు పడితే.. సైడ్ ఎఫెక్ట్స్ బారిన పడే ప్రమాదం ఉంది. చలకాలంలో కామన్‌గా వచ్చే అనారోగ్యాలను నివారించడానికి.. 'అతిమధురం' మూలిక సహాయపడుతుంది. ఆయుర్వేదంలో అనేక వ్యాధుల చికిత్సలో అతిమధురాన్ని వినియోగిస్తారు. అతిమధరంలో.. యాంటీ ఆక్సిడెంట్, యాంటీ ఇన్‌ఫ్లమేటరీ, యాంటీ మైక్రోబియల్ గుణాలు ఉన్నాయి. ఇవి శీతాకాలంలో వేధించే ఆరోగ్య సమస్యలను దూరం చేస్తాయి.

గొంతు నొప్పి, దగ్గు, జలుబు, ఊపిరితిత్తుల సమస్యలు, అధిక కొలెస్ట్రాల్, ఇమ్యూనిటీ తక్కువగా ఉండటం, లివర్ సమస్యలు, చర్మ ఇన్ఫెక్షన్స్, అధిక బరువు.

ఎలా తీసుకోవాలి.. శీతాకాలంలో ఎక్కువగా వేధించే గొంతు నొప్పి, గొంతు ఇన్ఫెక్షన్స్‌కు అతిమధురం ఔషధంలా పని చేస్తుందని అన్నారు. గొంతు నొప్పి ఉన్నవారు అతిమధురం టీ తాగితే.. రిలీఫ్ ఉంటుందని చెప్పారు. దీన్ని తయారు చేయడానికి 1 కప్పు నీటిలో అతిమధురం వేరు చిన్న ముక్క, తురిమిన అల్లం కొంచెం వేసి.. చిన్న మంట మీద మరిగించాలి. ఈ మిశ్రమాన్ని ఫిల్టర్ చేసి తాగండి. శీతాకాలంలో ఈ టీ రోజూ తాగాతే.. ఆరోగ్య సమస్యలు దరిచేరవు.

మీరు సలభంగా చేసుకోవాలంటే.. 1 గ్లాస్ గోరువెచ్చని నీటిలో 1 టీస్పూన్ అతిమధురం పొడిని కలిపి తాగండి.

**అతిమధురం వేరు నమలండి..** జలుబు, దగ్గును నయం చేయడానికి అతిమధురం గొప్పగా పని చేస్తుంది. జలుబు, దగ్గు వేధిస్తుంటే.. అతిమధురం వేరు నమలండి. ఈ వేరు నమిలితే.. దగ్గు, గొంతు నొప్పి నుంచి తక్షణం ఉపశమనం లభిస్తుంది.

**అతిమధురం డికాక్షన్..** అతిమధురం డికాక్షన్ తీసుకుంటే.. ఊపిరితిత్తుల సమస్యలు, గొంతు ఇన్ఫెక్షన్, కొలెస్ట్రాల్ వంటి సమస్యలు దూరం అవుతాయి. డికాక్షన్ తయారు చేయడానికి.. ఒక గ్లాసు నీటిలో.. పావు టీస్పూన్ అతిమధురం పొడి, చిటికెడు దాల్చిన చెక్క పొడి, చిటికెడు నల్ల మిరియాల పొడి, కొన్ని తులసి ఆకులు.. వేసి సగం అయ్యే వరకు మరిగించండి. ఆ తర్వాత.. దాన్ని వడపోసి, తేనె మిక్స్ చేసి రోజుకు రెండు సార్లు తాగాలి.

# కూరగాయలను స్టీమింగ్ చేయడం వల్ల పోషకాలు అందుతాయి



మీకు కూరగాయలు అంటే ఇష్టమున్నా, లేకపోయినా అవి ఆరోగ్యానికి చాలా మంచివి. పచ్చని, తాజా కూరగాయలు తినడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉంటాయి. కొన్ని కూరగాయలను వండకుండా అలాగే తినేయవచ్చు. కొన్నింటిని వండుకుని తింటే బాగుంటుంది. మరికొన్నింటిని కొద్దిగా ఉడికించి తింటే రుచి అద్భుతంగా ఉండటంతో పాటు పోషకాలూ అందుతాయి. అయితే కూరగాయలు వండే తీరు వల్ల వాటి నుండి వచ్చే ప్రయోజనాలు పూర్తిస్థాయిలో మనకు అందుతున్నాయో లేదో అన్న విషయం ఆధారపడి ఉంటుంది.

ఉడికించడం కంటే స్టీమింగ్ ఉత్తమం కూరగాయలను ఉడికించడం కంటే స్టీమింగ్ చేయడం ఉత్తమమైన పద్ధతి అని న్యూట్రిషనలిస్టులు పేర్కొంటున్నారు.

కూరగాయలను ఉడకబెట్టడం వల్ల విటమిన్ సి, బి1 మరియు ఫోలేట్ వంటి కరిగే విటమిన్లు నీటిలో కలిసిపోతాయి. ఆ నీటిలో పారబోస్తే కూరగాయల ద్వారా అందాల్సిన పోషకాలు వ్యర్థం అవుతాయి. అందుకే కూరగాయలను నీటిలో ఉడికించడానికి బదులు స్టీమింగ్ చేస్తే అందులోని పోషకాలు వృథా కాకుండా ఉంటాయి.

నూనెలో వేయించొద్దు కూరగాయలను ఎక్కువగా వేయించేటప్పుడు, కొవ్వు ఆహారంలోకి చొచ్చుకుపోయి కూరగాయలు డీహైడ్రేట్ అవుతాయని అధ్యయనాలు చూపిస్తున్నాయి. కానీ అదనపు పచ్చి ఆలివ్ నూనె వంటి ఆరోగ్యకరమైన వంట నూనెలో కొంచెం వేయించడం చాలా కూరగాయలను వండడానికి గొప్ప మార్గం. ఇది రుచిని పెంచడమే కాకుండా, ఆలివ్ నూనెను జోడించడం వలన "ఫినాల్స్ మరియు కెరోటిన్‌ల వంటి ఫైటోన్యూట్రియెంట్‌ల శోషణను పెంచుతుంది. వంట నూనెలలోని యాంటీ ఆక్సిడెంట్లు, ఫైటోన్యూట్రియెంట్లు అత్యధిక స్థాయిలో ఉన్నందున ఆలివ్ ఆయిల్ సాటింగ్ కోసం ఒక గొప్ప ఎంపిక. కనోలా కంటే ఆలివ్ ఆయిల్ తక్కువ స్మోక్ పాయింట్ కలిగి ఉండగా, "సాట్ చేసేటప్పుడు, మీరు అహారాన్ని వండిన ఉష్ణోగ్రతను నియంత్రిస్తారు. కాబట్టి అధిక ఉష్ణోగ్రతలను నివారించవచ్చు.

గ్రిడ్లింగ్, బేకింగ్, రోస్టింగ్ "గ్రిడ్లింగ్" అనేది ప్రత్యేకమైన ఎత్తైన అంచులతో ఉన్న పాన్‌ను ఉపయోగించి స్టవ్‌పై లేదా ఓవెన్‌లో కూరగాయలు వేయించడం. కొద్దిగా ఆలివ్ నూనెతో గ్రిల్డ్ చేసిన కూరగాయలు మంచి రుచితో పాటు పోషకాలను అందిస్తాయి. బేకింగ్ లేదా కాల్చడం అనేది హిట్-లేదా-మిస్, కూరగాయలపై చాలా ఆధారపడి ఉంటుంది. ఓవెన్ ఉష్ణోగ్రత, సమయం, నిర్దిష్ట కూరగాయలు విటమిన్ కంటెంట్‌ను నిర్ణయిస్తాయి. కొన్ని కూరగాయలతో పోషక సామర్థ్యం కొంచెం తగ్గుతుంది. 2009 స్పానిష్ అధ్యయనంలో ఆర్టిచోక్‌లు, ఆస్పరాగస్, బ్రోకలీ, సెలెరీ, వంకాయ, పచ్చి బఠానీలు, ఉల్లిపాయలు మరియు బచ్చలికూరలు కాల్చిన తర్వాత వాటి యాంటీఆక్సిడెంట్ సామర్థ్యాన్ని కలిగి ఉన్నాయని కనుగొన్నారు.

మైక్రోవేవ్ లో కూరగాయలను ఉడకబెట్టడానికి చాలా తక్కువ నీరు మాత్రమే అవసరం. కొన్నింటికి నీరు అవసరమే ఉండదు. మైక్రోవేవ్ శాకాహారాన్ని లోపలి నుండి త్వరగా వేడి చేయవచ్చు. వేడిచేసినప్పుడు విచ్ఛిన్నమయ్యే విటమిన్ సి వంటి పోషకాలను సంరక్షిస్తుంది. గుమ్మడికాయ, క్యారెట్లు మరియు బీన్స్‌లలో తక్కువ నీటితో వండిన ఫైటోన్యూట్రియెంట్‌లు గణనీయంగా ఎక్కువగా ఉన్నాయని కనుగొన్నారు. ఫైటోన్యూట్రియెంట్లు సహజంగా మొక్కలలో కనిపించే సమ్మేళనాలు, ఇవి మానవ శరీరంలో ఆరోగ్య ప్రయోజనాలు మరియు వ్యాధి రక్షణను అందిస్తాయి.

బ్లాంచింగ్ అనేది కూరగాయలను మృదువుగా చేయడానికి, సలాడ్‌లకు జోడించే ముందు వాటి ముడి అంచుని తొలగించడానికి లేదా టమోటాలు లేదా షాలోట్స్ వంటి ఆహారాలపై తొక్కలను విప్పడానికి ఉపయోగించే ఒక సాంకేతికత. కూరగాయలు గడ్డకట్టే ముందు వాటిని కూడా బ్లాంచ్ చేయాలి. ఎందుకంటే ఇది క్షీణతకు కారణమయ్యే ఎంజైమ్‌లను నాశనం చేస్తుంది. వేడినీటి పాన్‌లో కూరగాయలను వేసి ఒక నిమిషం ఉడికించాలి. అప్పుడు వంట ప్రక్రియను ఆపడానికి కూరగాయలను చల్లటి నీటిలో ముంచండి. ఉపయోగించి లేదా గడ్డకట్టే ముందు కిచెన్ పేపర్‌తో డ్రైన్ చేయండి మరియు పొడిగా ఉంచండి.

# పైనాపిల్ తింటే ఆరోగ్య సమస్యలు రావు



చాలా మంది పైనాపిల్ మార్కెట్లో కనిపించినా.. కొనడానికి అంత ఇంట్రెస్ట్ చూపించరు. దాన్ని కోయడం కాస్త కష్టమని.. దాన్ని పక్కన పెట్టేస్తారు. ఎవరైనా ముక్కలు కోసి ఇస్తే మాత్రం ఎంజాయ్ చేస్తూ తింటుంటారు. పుల్ల పుల్లగా.. తియ్యతియ్యగా ఉండే.. పైనాపిల్ టేస్ట్ కాస్త గమ్మత్తుగానే ఉంటుంది. దీని జ్యూస్ చాలా మంది ఇష్టపడుతూ ఉంటారు. పైనాపిల్‌తో స్మూతీలు, ఫ్రూట్‌సలాడ్‌లా చేసుకుని ఎంజాయ్ చేయవచ్చు. పైనాపిల్‌లో పోషకాలు పుష్కలంగా ఉంటాయని నిపుణులు చెబుతున్నారు. ప్రొటీన్, కాల్షియం, పాస్పరస్, ఐరన్, సోడియం, పొటాషియం, మాంగనీస్, కెరోటిన్, విటమిన్ సీ, ఏ వంటి పోషకాలు పుష్కలంగా ఉంటాయి. పైనాపిల్ తరచుగా తింటే.. ఎన్నో ఆరోగ్య సమస్యలు దూరం అవుతాయని చెబుతున్నారు.

**దగ్గు తగ్గుతుంది..** పైనాపిల్‌లో బ్రొమెలనిన్ ఎంజైమ్ ఉంటుంది. ఇది ఊపిరితిత్తుల్లో జిగురులా ద్రవాన్ని కరిగేలా చేస్తుంది. . కణజాలంలో వాపు ప్రక్రియ (ఇన్‌ఫ్లమేషన్), నొప్పి తగ్గటానికీ తోడ్పడుతుంది. దీంతో దగ్గు తగ్గుతుంది. ఆస్థమా, ఇతర శ్వాసకోశ సమస్యల లక్షణాలు తగ్గుముఖం పట్టటానికీ సహాయపడుతుంది. ఇందులోని యాంటీఇన్‌ఫ్లమేటరీ గుణం కూడా ఆస్తమాను అదుపు చేయడానికి తోడ్పడుతుంది.

**జీర్ణక్రియ మెరుగుపడుతుంది..** పైనాపిల్‌లో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. జీర్ణక్రియ సజావుగా సాగటానికి, మలబద్ధకం దరిజేరకుండా ఉండటానికి తోడ్పడుతుంది. ఇక దీనిలోని పీచు కడుపు నిండిన భావనను కలిగించి, ఎక్కువెక్కువ తినకుండానూ చూస్తుంది. పైనాపిల్‌తో కడుపుబ్బరం, అజీర్ణం వంటి సమస్యలూ దూరమవుతాయి. దీనిలోని బ్రొమెలనిన్ అనే ఎంజైమ్ ప్రోటీన్లు బాగా జీర్ణం కావటానికి తోడ్పడతుంది.

**గాయాలు త్వరగా మానతాయి..** పైనాపిల్‌లోని 'బ్రొమిలైన్' అనే ఎంజైమ్‌లో యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలున్నాయి. అందుకే ఏవైనా గాయాలైనప్పుడు పైనాపిల్ తింటే.. నొప్పి, వాపు, ఇన్‌ఫ్లమేషన్ వెంటనే తగ్గిపోతాయి. గాయాలు త్వరగా మానుతాయి.

**ఇమ్యూనిటీ పెరుగుతుంది..** ఒక కప్పు పైనాపిల్ ముక్కలు తీసుకుంటే.. రోజుకు అవసరమైన విటమిన్ సీ లభిస్తుంది. విటమిన్ సీ వల్ల ఇమ్యూనిటీ పెరుగుతుంది. కణజాలం వృద్ధి చెందటానికి, కణాల మరమ్మతులోనూ విటమిన్ సి సహాయపడుతుంది.

**చర్మానికి మంచిది..** పైనాపిల్‌లో మ్యాంగనీస్ పుష్కలంగా ఉంటుంది. ఒక కప్పు పైనాపిల్ ముక్కలతో మన శరీరానికి రోజుకు అవసరమైనంత మ్యాంగనీస్ లభిస్తుంది. ఇది విటమిన్ సితో కలిసి చర్మం నిగనిగలాడేలా చేస్తుంది. చర్మాన్ని బిగుతుగా ఉంచేందుకు అవసరమైన కొలాజెన్‌ను సమకూర్చి, వయసు పెరిగినా చర్మాన్ని బిగువుగానే ఉండేలా చేస్తుంది.

**హైపర్‌టెన్షన్ కంట్రోల్ ఉంటుంది..** పైనాపిల్‌లో పొటాషియమ్ పుష్కలంగా ఉంటుంది. ఇది హైపర్‌టెన్షన్ కంట్రోల్‌లో ఉంచుంది. ఒత్తిడిని తగ్గిస్తుంది. దీంతో.. రక్తనాళాలలో రక్తం సాఫీగా ప్రవహించడానికి తోడ్పడుతుంది.

# మీ ముఖం ఎప్పుడూ కాంతివంతంగా మెరిసిపోవాలంటే....



పండుగలు, పండుగల సమయంలో ప్రతి ఒక్కరూ తమ చర్మాన్ని కాంతివంతంగా, అందంగా ఉంచుకోవాలని కోరుకుంటారు. రోజంతా మీ చర్మాన్ని మెరిసేలా చేయడానికి మీరు కొన్ని సహజ మార్గాలను అనుసరించాలి. ఆ కోణంలో, ఈ రోజు మనం లెమన్ బామ్(నిమ్మకాయ తాటి ఆకుల) గురించి చూద్దాం. లెమన్ బామ్ మీ చర్మానికి మరియు మొత్తం ఆరోగ్యానికి మంచిదని నేను మీకు చెబితే, మీరు అనుమానించవచ్చు, కాదా? మెలిస్సా అఫిసినాలిస్ అని పిలువబడే ఈ హెర్బ్ యొక్క ప్రయోజనాల గురించి ప్రజలకు పెద్దగా తెలియదు. ఈ నిమ్మకాయ తాటి ఆకులు మీకు అనేక ప్రయోజనాలను అందిస్తాయి.

ఇది తేలికపాటి ఉపశమన లక్షణాలను కలిగి ఉంటుంది, ఇది వివిధ చర్మ సమస్యలకు చికిత్స చేయడానికి ఉపయోగపడుతుంది.

వ్యతిరేక మొటిమలు యాంటీ బాక్టీరియల్ మరియు యాంటీ ఇన్ఫమేటరీ లక్షణాలతో నిమ్మకాయ ఆకులు చర్మం యొక్క ఎరుపు మరియు వాపును తగ్గించడంలో సహాయపడతాయి. దీని శీతలీకరణ ప్రభావం మొటిమల బారిన పడే చర్మాన్ని ఉపశమనం చేస్తుంది. ఇది మీ చర్మాన్ని లోపలి నుండి నయం చేస్తుంది. అలాగే, ఇది చర్మంపై ఎండబెట్టడం ప్రభావాన్ని కలిగి ఉంటుంది. కాబట్టి మీరు జిడ్డుగల చర్మం కలిగి ఉంటే, మీ చర్మ సంరక్షణలో నిమ్మ ఆకులను చేర్చండి.

యాంటీ ఏజింగ్ నిమ్మకాయ పామ్ ఆకులు ఆరోగ్యకరమైన రక్త నాళాల కోసం కణ చక్రాన్ని ప్రేరేపిస్తాయి. ఇది చర్మానికి ఇంటెన్సివ్ పోషణను అందిస్తుంది, ఫలితంగా చర్మం వృద్ధాప్య సంకేతాలను ఆలస్యం చేస్తుంది. ఈ నిమ్మకాయ తాటి ఆకులు చర్మాన్ని బిగుతుగా మరియు పునరుజ్జీవింపజేస్తాయి మరియు మీ చర్మాన్ని దృఢంగా మరియు మరింత టోన్‌గా మారుస్తాయి. ఇది మీ చర్మాన్ని ప్రకాశవంతం చేయడానికి మరియు డార్క్ స్పాట్‌లను దాచడానికి సరైనది. ఇది మీ చర్మానికి సహజమైన కాంతిని కూడా ఇస్తుంది.

సన్‌స్క్రీన్ నిమ్మకాయ పామ్ ఆకులలో కెఫిక్ మరియు రోస్మరినిక్ యాసిడ్ ఉంటాయి, కాబట్టి దీనిని సన్‌స్క్రీన్‌గా కూడా ఉపయోగించవచ్చు. ఇది UV రేడియేషన్, సంబంధిత చర్మ నష్టం నుండి తీవ్రమైన రక్షణను అందించడానికి చర్మం పై పొరల ద్వారా మరియు లోతైన చర్మ పొరలలోకి చొచ్చుకుపోయే సామర్థ్యాన్ని కలిగి ఉంటుంది. ఇది UV కిరణాల వల్ల కలిగే నష్టాన్ని తొలగిస్తుంది.

డీప్ క్లెన్సర్ నిమ్మకాయ తాటి ఆకులు చాలా ప్రయోజనాలను కలిగి ఉన్నాయి. ఇది రంధ్రాలను శుభ్రపరచడం నుండి బ్లాక్ హెడ్స్ మరియు వైట్ హెడ్స్ తొలగించడం వరకు అనేక ప్రయోజనాలను అందిస్తుంది. ఇది చాలా స్వచ్ఛమైన, తాజా వాసన కలిగి ఉంటుంది.

కీటక నాశిని నిమ్మకాయ తాటి ఆకులను కీటక వికర్షకంగా కూడా ఉపయోగించవచ్చు. మీరు ఆరుబయట మరియు మీ పెరట్లో ఎక్కువ సమయం గడిపినట్లయితే మీరు దోమలు మరియు ఇతర కీటకాల గురించి ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. కొన్ని నిమ్మకాయ తాటి ఆకులను చూర్ణం చేసి వాటిని మీ చర్మానికి పూయడం (మీ ముఖాన్ని నివారించడం) ఒక గొప్ప ఎంపిక.

ఆహారంలో నిమ్మకాయ తాటి ఆకులు నిమ్మకాయ ఆకులను అనేక శీతల పానీయాలు మరియు రుచికరమైన పదార్థాలను తయారు చేయడానికి ఉపయోగిస్తారు. దీని ఆకులను టీలో హెర్బ్‌గా మరియు ఐస్ క్రీం, చీజ్, మాంసం, పౌల్ట్రీ మరియు చేపల వంటకాలు మరియు సలాడ్‌లలో మసాలాగా ఉపయోగిస్తారు. మీరు దాని ఆకులను ఐస్ ట్రేలలో స్తంభింపజేయవచ్చు మరియు వాటిని మీ ఐస్‌డ్ టీ లేదా నిమ్మరసంతో త్రాగవచ్చు.

సూపర్ హెర్బ్ నిమ్మకాయ ఆకులు ఒక సూపర్ హెర్బల్ పదార్థం. దీన్ని తేనె లేదా గ్లిజరిన్‌తో కలిపి టోనర్‌గా కూడా ఉపయోగించవచ్చు. మీరు దీన్ని మీ హెయిర్ ఆయిల్‌తో కలిపి మీ జుట్టుకు అప్లై చేయవచ్చు. ఇది మంచి నిద్ర కోసం కూడా ఉపయోగించబడుతుంది. మీరు మీ తోటలో ఈ మూలికను పెంచుకుంటే, అది సీతాకోకచిలుకలు మరియు తేనెటీగలను ఆకర్షిస్తుంది, ఇది పరాగసంపర్కానికి కూడా సహాయపడుతుంది.

వేడుకల సమయంలో మనం మన చర్మ సంరక్షణను నిర్లక్ష్యం చేస్తాము. దీని వల్ల చర్మం దెబ్బతినడం, దద్దుర్లు వంటి చర్మ సమస్యలు వస్తాయి. ఇది జరగకుండా నిరోధించడానికి మరియు మీ పండుగ సీజన్ లక్ష్యాలను సాధించడానికి ఉత్తమమైన టెక్నిక్ మీ రోజువారీ సంరక్షణలో నిమ్మకాయ ఆకులను జోడించడం.

# బ్లడ్ షుగర్ లెవెల్స్ నియంత్రణకు ముఖ్యమైన టిప్స్




ప్రపంచంలో అత్యంత వేగంగా విస్తరిస్తున్న వ్యాధి డయాబెటిస్. సరైన సమయంలో డయాబెటిస్ నియంత్రించలేకపోతే ప్రమాదకరంగా మారుతుంది. మధుమేహాన్ని ఎలా నియంత్రించాలి.

మధుమేహం రాకుండా ఆరోగ్యాన్ని అన్ని విధాలుగా కాపాడుకోవాలి. ఎందుకంటే ఒకసారి డయాబెటిస్ సోకితే.. విముక్తి పొందడం చాలా కష్టం. డయాబెటిస్ ఉన్నప్పుడు జీవనశైలిలో చాలా మార్పులు చేయాల్సి ఉంటుంది. ముఖ్యంగా ఆరోగ్యం పట్ల శ్రద్ధ చాలా అవసరం. బ్లడ్ షుగర్ లెవెల్స్ నియంత్రణలో ఉంచుకోవాలి. కొన్ని చిట్కాలతో ఈ సమస్య నుంచి ఉపశమనం పొందవచ్చు. ముఖ్యంగా ఆహారం విషయంలో నియంత్రణ పాటించి..సరైన డైట్ తీసుకుంటే బ్లడ్ షుగర్ సులభంగా నియంత్రించుకోవచ్చు. కొన్ని విధానాలతో డయాబెటిస్ నియంత్రణ సాధ్యమే.

**బ్లడ్ షుగర్ నియంత్రణకు పాటించాల్సిన చిట్కాలు :** దాల్చినచెక్క పౌడర్ డయాబెటిస్ రోగులకు అద్భుతంగా పనిచేస్తుంది. దాల్చినచెక్క ఆరోగ్యానికి చాలా మంచిది. దాల్చినచెక్క టీ కూడా మంచి ఫలితాలిస్తుంది. బ్లడ్ షుగర్ లెవెల్స్‌ను సులభంగా నియంత్రించేందుకు దాల్చినచెక్క పౌడర్ మంచి పరిష్కారం.

**నేరేడు పండ్లు:** మధుమేహం వ్యాధిగ్రస్థులకు నేరేడు పండ్లు చాలా మంచివి. రోజూ నేరేడు విత్తనాలు తీసుకుంటే..డయాబెటిస్ నియంత్రణలో ఉంటుంది. దీనికోసం నేరేడు విత్తనాల్ని ముందుగా బాగా ఎండబెట్టాలి. పూర్తిగా ఎండబెట్టిన తరువాత పౌడర్‌గా చేసుకోవాలి. ఉదయం పరగడుపున గోరువెచ్చని నీటిలో కలిపి తాగాలి. ఇలా మూడు వారాలు చేస్తే చాలు..బ్లడ్ షుగర్ లెవెల్ నియంత్రణలో ఉంటుంది.

**తులసి ఆకులు:** తులసి మనిషి ఆరోగ్యానికి చాలా మంచిది. ఎందుకంటే..తులసిలో యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. యాంటీ ఆక్సిడెంట్లు శరీరానికి చాలా ప్రయోజనకరం. ప్రతిరోజూ ఉదయం పరగడుపున 2-3 తులసి ఆకులు నమిలి తినాలి. ఇలా చేయడం వల్ల బ్లడ్ షుగర్ లెవెల్స్ నియంత్రణలో ఉంటాయి.

# సీడ్స్ ప్రతీ రోజూ తీసుకుంటే గుండె సేఫ్



శరీరంలోని అన్ని అంగాల్లో ముఖ్యమైంది, కీలకమైంది గుండె. గుండె ఆరోగ్యంగా ఉన్నంతవరకే ప్రాణం నిలబడుతుంది. అందుకే గుండెను సదా ఆరోగ్యంగా ఉంచుకోవాలి.

ఇటీవలి కాలంలో చెడు జీవనశైలి కారణంగా గుండె వ్యాధులు పెరుగుతున్నాయి. గత కొద్దికాలంగా పరిశీలిస్తే..హార్ట్ ఎటాక్ కారణంగా మరణిస్తున్నవారి సంఖ్య గణనీయంగా పెరుగుతోంది. గతంలో గుండెపోటు వ్యాధి అంటే వృద్ధులకే వచ్చేది. ఇప్పుడు మాత్రం వయస్సుతో సంబంధం లేదు. తక్కువ వయస్సువారికి కూడా గుండె వ్యాధులు వస్తున్నాయి. గుండెను ఆరోగ్యంగా ఉంచేందుకు పెద్దగా కష్టపడాల్సిన అవసరం లేదు. ముఖ్యంగా లైఫ్‌స్టైల్ మార్చాల్సి ఉంటుంది. మీ డైట్‌లో మెగ్నీషియం ఎక్కువగా ఉండే పదార్థాలు చేర్చాలి.

గుండెను ఆరోగ్యంగా ఉంచేందుకు డైట్‌లో చేర్చాల్సిన ఆహారం

డార్క్ చాకొలేట్ సహా చాలా వస్తువులు పోషక పదార్థాలతో నిండి ఉంటాయి. ఇందులో ఐరన్, కాపర్, మాంగనీస్ ఎక్కువగా ఉంటాయి. శరీరంలో చెడు కొలెస్ట్రాల్ స్థాయిని తగ్గిస్తుంది. గుండె రోగాల ముప్పు కూడా తగ్గుతుంది.

నట్స్ మీ గుండె ఆరోగ్యానికి అద్భుతంగా పనిచేస్తాయి. ఎందుకంటే నట్స్ బ్లడ్ షుగర్, కొలెస్ట్రాల్ లెవెల్స్ తగ్గిస్తుంది. గుండెను ఆరోగ్యంగా ఉంచేందుకు రోజూ క్రమం తప్పకుండా నట్స్ తీసుకోవాలి.

సీడ్స్ ప్రతిరోజూ తీసుకోవల్సిందే. ఎందుకంటే సీడ్స్‌లో మెగ్నీషియం పుష్కలంగా ఉంటుంది. అందుకే చియా సీడ్స్, సన్‌ఫ్లవర్ సీడ్స్ , అనపకాయ విత్తనాలు తీసుకుంటే మంచి ఫలితాలుంటాయి.

అరటి పండ్లు కూడా గుండె ఆరోగ్యానికి చాలా మంచివి. ఇందులో మెగ్నీషియం, పొటాషియం రెండూ ఉన్నాయి. అందుకే గుండె ఆరోగ్యం కోసం అరటి పండ్లు తప్పకుండా తీసుకోవాలి.

# కోకనాడ చాంబర్ ఆఫ్ కామర్స్ వద్ద అభివృద్ధి పనులు ప్రారంభం



**కాకినాడ, (విశాఖ సమాచారమ్):** సమర్ధవంతమైన నాయకత్వం, సమష్టి భాగస్వామ్యం వల్లే నేడు దాదాపు రూ. 100 కోట్లతో కాకినాడ యాంకరేజ్ పోర్టు అభివృద్ధి పనులు ప్రారంభమైనట్లు ఏపీ మారిటైం బోర్డు ఛైర్మన్ కాయల వెంకటరెడ్డి పేర్కొన్నారు. గురువారం కాకినాడలో కోకనాడ ఛాంబర్ ఆఫ్ కామర్స్ వద్ద లంగరు రేవు (యాంకరేజ్ పోర్టు) అభివృద్ధి పనుల ప్రారంభోత్సవ కార్యక్రమం జరిగింది. ఏపీ మారిటైం బోర్డు ఛైర్మన్ కాయల వెంకటరెడ్డి.. కాకినాడ ఎంపీ వంగా గీత, కాకినాడ అర్బన్ శాసనసభ్యులు ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి, ఏపీ రైస్ మిల్లర్ల అసోసియేషన్ అధ్యక్షులు ద్వారంపూడి వీరభద్రారెడ్డి తదితరులతో కలిసి ఛానల్ డ్రెడ్జింగ్ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా వెంకటరెడ్డి మాట్లాడుతూ ఎప్పుడో బ్రిటిష్‌వారు ఏర్పాటుచేసిన యాంకరేజ్ పోర్టును గతంలో కేవలం ఆదాయ మార్గంగానే చూశారేగానీ దాని అభివృద్ధిని ఎవరూ పట్టించుకోలేదని పేర్కొన్నారు. స్థానిక ఎంపీ, ఎమ్మెల్యేల సహకారంతో యాంకరేజ్ పోర్టును సాగరమాల పథకం కింద అభివృద్ధి చేసేందుకు వీలయిందన్నారు. ప్రైవేటు పోర్టులకు దీటుగా కాకినాడ యాంకరేజ్ పోర్టు కార్యకలాపాలు సాగేలా చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. గౌరవ ముఖ్యమంత్రి పోర్టుల అభివృద్ధికి ప్రాధాన్యమిస్తున్నారని.. తీరప్రాంతాలను ఆర్థికంగా అభివృద్ధి చెందేలా చేయడం వల్ల పెద్దఎత్తున ఉపాధిని సృష్టించాలనేది ఆయన సంకల్పమని పేర్కొన్నారు. రామాయపట్నం పనులు శరవేగంగా జరుగుతున్నాయని.. భావనపాడు, బందరు పోర్టుల పనులు డిసెంబర్‌లో ప్రారంభం కానున్నట్లు తెలిపారు. మత్స్యకారులను దృష్టిలో ఉంచుకొని తొమ్మిది ఫిషింగ్ హార్బర్‌లు ఏర్పాటుకానున్నాయని.. ఇప్పటికే అయిదు పూర్తయి ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉన్నట్లు వెంకటరెడ్డి తెలిపారు. కాకినాడ యాంకరేజ్ పోర్టు కార్మిక సంఘాల నేతలు తమ దృష్టికి తీసుకొచ్చిన సమస్యలను పరిష్కరించేందుకు ఏపీ మారిటైం బోర్డు వారధిగా వ్యవహరిస్తుందని పేర్కొన్నారు. కాకినాడ మున్ముందు మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షిస్తున్నట్లు వెంకటరెడ్డి పేర్కొన్నారు.

**దేశ అభివృద్ధికి పోర్టులు కీలకం: కాకినాడ ఎంపీ వంగా గీత**

కాకినాడ ఎంపీ వంగా గీత మాట్లాడుతూ దేశ అభివృద్ధికి పోర్టుల అభివృద్ధి కీలకమని.. ఎగుమతులు, దిగుమతులు పరంగా, కార్మికులకు ఉపాధి పరంగా సమర్థత చాటుతున్న యాంకరేజ్ పోర్టు అభివృద్ధి పనులను నేడు ఏపీ మారిటైం బోర్డు ఆధ్వర్యంలో ప్రారంభించడం చాలా ఆనందం కలిగిస్తోందన్నారు. త్వరితగతిన ఈ పనుల పూర్తికి చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. కాకినాడ ఎస్ఈజెడ్‌లో గౌరవ ముఖ్యమంత్రి, కేంద్ర ప్రభుత్వ సహకారంతో సుమారు రూ. 3 వేల కోట్లతో పోర్టును ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. కాకినాడ యాంకరేజ్ పోర్టు కార్మిక సంఘాల నేతలు చెప్పిన కార్మికుల భద్రత, బీమా, విద్యుత్ సరఫరా తదితర అంశాల పరిష్కారానికి కృషిచేయనున్నట్లు వెల్లడించారు. గౌరవ ముఖ్యమంత్రి పేదల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యమిస్తున్నారని.. అర్హత ఒక్కటే ప్రాతిపదికగా పథకాలను అందిస్తున్నట్లు తెలిపారు. దేశంలో ఎక్కడాలేని విధంగా పేదవాడు అయితే చాలు పథకం అందాల్సిందే అనే కృతనిశ్చయంతో పనిచేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని పేర్కొన్నారు. కాకినాడలో ఈఎస్ఐ ఆసుపత్రి పనులు 75 శాతం మేరకు పూర్తయ్యాయని.. మిగిలిన పనులను త్వరగా పూర్తిచేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. మే 31 నాటికి ఈఎస్ఐ ఆసుపత్రిని అందుబాటులోకి తేనున్నట్లు వెల్లడించారు. అత్యాధునిక వైద్య సామగ్రిని ఈఎస్ఐ ఆసుపత్రిలో ఏర్పాటుచేయనున్నట్లు ఎంపీ వంగా గీత తెలిపారు.

**ప్రపంచ వ్యాప్త గుర్తింపునకు కృషి: ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి**

కాకినాడ అర్బన్ శాసనసభ్యులు ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి మాట్లాడుతూ రూ. 100 కోట్లతో కాకినాడ యాంకరేజ్ పోర్టు అభివృద్ధి పనులు జరగనున్నట్లు తెలిపారు. ఛానల్ డ్రెడ్జింగ్, కొత్త జెట్టీల ఏర్పాటు, పోర్టు రహదారుల అభివృద్ధి తదితర పనులు చేపట్టనున్నట్లు వెల్లడించారు. యాంకరేజ్ పోర్టు ద్వారా ఎగుమతులు, దిగుమతులు పెరిగేలా చేయాలనేది గౌరవ ముఖ్యమంత్రి ఆకాంక్ష అని పేర్కొన్నారు. కోవిడ్ సమయంలో ప్రపంచ వ్యాప్తంగా అనేక పోర్టుల కార్యకలాపాలు ఆగిపోయిన సందర్భంలో కాకినాడ యాంకరేజ్ పోర్టు ఆగకుండా, కార్యకలాపాలు కొనసాగాయని.. ఇందుకు కార్మికులు ఎంతగానో కృషిచేశారన్నారు. బియ్యం ఎగుమతులు, దిగుమతులకు కాకినాడ మంచి ప్రాంతంగా గుర్తింపు సాధించిందన్నారు. కాకినాడ యాంకరేజ్ పోర్టుకు ప్రపంచ వ్యాప్త గుర్తింపు తెచ్చేందుకు కృషిచేయనున్నట్లు తెలిపారు. ప్రస్తుత పనులతో పాటు డ్రెయినేజీ వ్యవస్థ ఆధునికీకరణ పనులు కూడా మంజూరయ్యేలా కృషిచేస్తామన్నారు. పోర్టు ప్రాంతంలో దొంగతనాలు జరక్కుండా పటిష్ట చర్యలు తీసుకుంటున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. గస్తీకి అవసరమైన వాహనాన్ని కార్యక్రమం సందర్భంగా ప్రారంభించారు. కార్యక్రమంలో కోకనాడ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఛైర్మన్ వి.వి.రాఘవులు, కుడా ఛైర్‌పర్సన్ రాగిరెడ్డి చంద్రకళాదీప్తి, కాకినాడ మాజీ మేయర్ సుంకర శివ ప్రసన్న, వివిధ కార్మిక సంఘాల ప్రతినిధులు తదితరులు హాజరయ్యారు.

# ఉత్తరాంధ్రా బీసీలపై వైఎస్ జగన్ కక్షకట్టారు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఉత్తరాంధ్రలోని బీసీలపై, బీసీ నాయకులపై కక్ష కట్టారని మాజీ శాసనసభ్యులు నియోజకవర్గ ఇంచార్జిపీలా గోవింద సత్యనారాయణ ఆరోపించారు.రాష్ట్రంలో సిఐడిపోలీసు వ్యవస్థ బీసీలపై చేస్తున్న తీరుపై రాష్ట్ర గవర్నర్ జోక్యం చేసుకోవాలనీ కోరారు. రాష్ట్రంలో అసలు ప్రజాస్వామ్య ప్రభుత్వం లేదని, వైకాపా ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని కూని చేస్తుందని అన్నారు. అయ్యన్న పాత్రుడుఅరెస్టు అన్యాయం అని అన్నారు. గురువారం తెల్లవారుజామున మాజీ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడుని సిఐడి పోలిసులు అక్రమంగా అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ అనకాపల్లి పట్టణంలో ఆయన రోడ్డుపై నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా శాంతియుతంగా నిరసన చేస్తున్న ఆయనను పోలిసులు అరెస్టుచేసి పట్టణ పోలీసు స్టేషన్ కు తరలించారు. ఈ విషయం తెలుసుకున్న పార్టీ శ్రేణులు పెద్దఎత్తున పోలీసు స్టేషన్ కు చేరుకొని స్టేషన్ ముందు నిరసన కార్యక్రమాలు చేపట్టారు. బీసీలు ఎప్పుడు తెలుగుదేశం పార్టీతోనే వున్నారనే అక్కసుతోనే వైఎస్ జగన్ రెడ్డి బిసిలపై కక్షసాధింపు చర్యలకు పాల్పడుతన్నాడని అన్నారు. ఈయన తో అయ్యన్న అక్రమ అరెస్టు పట్ల నిరసన వ్యక్తం చేసిన పార్టీ రాష్ట్ర కార్యదర్శి కొట్ని బాలాజీ, మాజీ ఎంపీపీ మాధంశెట్టి నీలబాబు, రాష్ట్ర బీసీ సాధికార కన్వీనర్ మళ్ళ సురేంద్ర, బి ఎస్ ఎం కె జోగి నాయుడు, పార్టీ నాయకులు పోలారపు త్రినాధ్, సిరశపల్లి సన్యాసి రావు, మరపురెడ్డి సత్యనారాయణ, తలారి కాశీ నాయుడు,కొణతాల రత్నకుమారి, దనాల విష్ణు చౌదరి, పిట్ల రాజు, నరసింగ్, ఆకుల నానాజీ, తదితరులను అరెస్టు చేశారు.

# 17 కోట్లతో హైవే రోడ్డు మరమ్మత్తులు

**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా వారి ఆధ్వర్యంలో అసకపల్లి నుండి అక్కిరెడ్డిపాలెం సబ్బవరం ప్రాంతంలో జరుగుచున్న రహదారుల మరమ్మత్తు పనులు తరగతిన పూర్తి చేస్తామని సుమారు 17 కోట్ల నిధులతో మరమ్మత్తుల పనులు జరుగుతున్నాయని నేషనల్ హైవే అథారిటీ ప్రాజెక్ట్ డైరెక్టర్ శివ శంకర్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ బి వి సత్యవతి తెలిపారు . సుంకరమెట్ట నుండి రేబాక , సుంకర మట్ట నుండి కొండ కొప్పాక వరకు కూడా మంజూరు చేయబడిన 17 కోట్లు నిధులతో పూర్తిగా దెబ్బతిన్న రహదారులు మరమ్మత్తుల పనులు శరవేగంగా పూర్తి చేయాలని పార్లమెంట్ సభ్యురాలు సత్యవతమ్మ నేషనల్ హైవే అథారిటీ వారిని ఆదేశించడం జరిగినది.



# నిర్దేశించిన లక్ష్యాల మేరకు పనుల్లో పురోగతి చూపించాలి: జిల్లా కలెక్టర్



**కాకినాడ, (విశాఖ సమాచారమ్):** ప్రభుత్వ ప్రాధాన్య కార్యక్రమాలు, పథకాల అమలుపై అధికారులు ప్రత్యేకంగా దృష్టిసారించి నిర్దేశించిన లక్ష్యాల మేరకు పనుల్లో పురోగతి చూపించాలని జిల్లా కలెక్టర్ డా. కృతికా శుక్లా అధికారులను ఆదేశించారు. గురువారం ఉదయం అమరావతి వెలగపూడి సచివాలయం నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా. సమీర్ శర్మ...ఎక్సైజ్ ఎన్ఫోర్స్ మెంట్, గ్రామ/వార్డు సచివాలయాలు, స్పందన అర్జీల పరిష్కారం, నవరత్నాలు పేదలందరికీ ఇళ్లు కింద నిర్మిస్తున్న గృహ నిర్మాణాల ప్రగతి, రీ సర్వే, సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు (ఎస్.డీ.జీ గోల్స్) తదితర అంశాలపై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌కు కాకినాడ కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ డా. కృతికా శుక్లా.. జాయింట్ కలెక్టరు ఎస్.ఇలక్కియ, అసిస్టెంట్ కలెక్టరు ప్రఖర్ జైన్, ఇతర జిల్లాస్థాయి అధికారులతో కలిసి హాజరయ్యారు. వీసీ అనంతరం అధికారులను ఉద్దేశించి కలెక్టరు కృతికా శుక్లా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమం, అభివృద్ధి నిమిత్తం నిర్వహిస్తున్న ప్రాధాన్య కార్యక్రమాలు, పథకాల అమలుపై అధికారులు ప్రత్యేకంగా దృష్టిసారించాలన్నారు. వారం వారం నిర్దేశించిన లక్ష్యాలు పూర్తిస్థాయిలో నెరవేరే విధంగా కృషి చేయాలని జిల్లా కలెక్టరు స్పష్టం చేశారు. సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధనకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు..ఇందులో భాగంగా అయిదేళ్ల లోపు చిన్నారులు, 10-19లోపు బాలికల్లో రక్త హీనత, పోషకాహార లోపం లేకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆమె తెలిపారు. మధ్యాహ్న భోజనం, అంగన్వాడీల్లో పౌష్టికాహారం పంపిణీకి విద్య, గిరిజన, మహిళా శిశు సంక్షేమ, వైద్య ఆరోగ్యశాఖాధికారులు తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. సమావేశంలో కాకినాడ మున్సిపల్ కమిషనర్ కె.రమేష్, సీపీవో పి.త్రినాథ్, హౌసింగ్ పీడీ బి.సుధాకర్ పట్నాయక్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. ఎం.శాంతి ప్రభ, డీఈవో డి.సుభద్ర, డీఆర్‌డీఏ, ఐసీడీఎస్ పీడీలు కె.శ్రీరమణి, కె.ప్రవీణ ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.


దక్షిణ మధ్య రైల్వే
దక్షిణ మధ్య రైల్వే యొక్క టెండరు నోటీసులలోని వివరములు మా వెబ్‌సైట్ www.scr.indianrailways.gov.in నందు కూడా చూడవచ్చును.

**బహిరంగ ఈ-టెండరు నోటీస్ నెం.: డిఆర్ఎం/పనులు/బిజెడ్ఎ/23/2022, తేది: 02-11-2022**

PUB/0955

భారత రాష్ట్రపతి తరపున దిగువ సంతకం చేసిన వారు దిగువ తెలిపిన పనులకు ఎదురుగా సూచించబడిన తేదీలలో గం. 15.00 వరకు ఈ-టెండర్లు ఆహ్వానించుచున్నారు.

వ.నెం.: 1. టెండరు నెం.: ఈ-21-సౌత్-బిజెడ్ఎ-2022 పని వివరణ- పని పేరు : ఎడిఇఎన్/ఎన్ఎల్ఆర్ సబ్ డివిజన్ యందు 7.3 మీటర్ల వరకు రోడ్డు వెడల్పు గల 11 ఎల్‌సీ గేట్లు మరియు 7.3 మీటర్ల పైబడిన రోడ్డు వెడల్పు గల 15 ఎల్‌సీ గేట్లు హైట్ గాజెస్ ద్వారా స్టాండర్డైజేషన్ చేయుట. పూర్తి చేయు కాలము: 6 (ఆరు) నెలలు. టెండరు విలువ రూ. 2,07,00,644/- ధరావత్తు: రూ.2,53,500/- మూసివేయు తేదీ: 18.11.2022.

వ.నెం.: 2. టెండరు నెం.: ఈ-28-ఈస్ట్-బిజెడ్ఎ-2022 పని వివరణ- పని పేరు : విజయవాడ డివిజన్ : విజయవాడ- భీమవరం- నిడదవోలు జంక్షన్ నడుమ ఎం బ్యాంక్‌మెంట్‌కు మరమ్మత్తులు. పూర్తి చేయు కాలము: 18 (పద్దెనిమిది) నెలలు. టెండరు విలువ రూ. 1,48,24,553/- ధరావత్తు: రూ.2,24,100/- మూసివేయు తేదీ: 25.11.2022.

వ.నెం.: 3. టెండరు నెం.: ఈ-13-సెంట్రల్-బిజెడ్ఎ-2022 పని వివరణ- పని పేరు : విజయవాడ- విశాఖపట్నం సెక్షన్: టిఫ్‌టిఆర్: డిఇఎన్/సెంట్రల్/బిజెడ్ఎ పరిధిలో విజయవాడ నార్త్ క్యాబిన్-గుణదల స్టేషన్ల నడుమ కిమి 431.4- 434= 2.6 కిమి పొడవున డౌన్‌లైన్‌పై మొత్తం 9.46 కిమి పొడవున వీక్ ఫార్మేషన్‌కు డబుల్ లైన్ ఎలక్ట్రికల్ సెక్షన్ అండర్ బ్లాక్ వర్కింగ్‌పై బ్లాంకెటింగ్ మెటీరియల్‌తో రిహాబిలిటేషన్ చేయుట మరియు మొరాదాబాద్-గన్నవరం స్టేషన్ల నడుమ డౌన్‌లైన్‌పై 441-447.86= 6.86 కిమి పై విధంగా రిహాబిలిటేషన్ చేయుట. పూర్తి చేయు కాలము: 9 (తొమ్మిది) నెలలు. టెండరు విలువ రూ. 10,75,93,204/- ధరావత్తు: రూ.6,88,000/- మూసివేయు తేదీ: 18.11.2022.

వ.నెం.: 4. టెండరు నెం.: ఈ-14-సెంట్రల్-బిజెడ్ఎ-2022 పని వివరణ- పని పేరు : ఎస్‌డబ్ల్యు - 1): గూడూరు జంక్షన్- విజయవాడ జంక్షన్- డిఇఎన్/సెంట్రల్/బిజెడ్ఎ పరిధిలో ఎడిఇఎన్/బిపిపి సబ్ డివిజన్ యందు సిటిఆర్(పి) 11.019 కిమి పెక్యూఆర్‌ఎస్‌తోను, సిటిఆర్(పి) 11.019 కిమి టిఆర్‌టితోను మరియు సిటిఆర్(పి)-0.463 కిమి మ్యాన్యువల్‌గాను మొత్తం పొడవు 22.501 కిమి చేయుట. ఎస్‌డబ్ల్యు - 2): గూడూరు జంక్షన్- విజయవాడ జంక్షన్ విశాఖపట్నం సెక్షన్ - డిఇఎన్/సెంట్రల్/బిజెడ్ఎ పరిధిలో టిఎస్ఆర్(పి)- 31.3145 కిమి పెక్యూఆర్‌ఎస్‌తోను, టిఎస్ఆర్(పి) 31.3145 కిమి టిఆర్‌టితోను మరియు టిఎస్ఆర్(పి)-1.726 కిమి మ్యాన్యువల్‌గాను మొత్తం పొడవు 64.355 కిమి చేయుట. పూర్తి చేయు కాలము: 18 (పద్దెనిమిది) నెలలు. టెండరు విలువ రూ. 9,10,07,059/- ధరావత్తు: రూ.6,05,000/- మూసివేయు తేదీ: 25.11.2022.

1) ఔత్సాహిక టెండరుదారులపై టెండరు మూసివేయు తేదీకి ముందు రోజు వరకు ఏవైనా సవరణలు/ మార్పులు చేయబడినవేమో తెలుసుకొనుట కొరకు మా వెబ్‌సైట్ "www.ireps.gov.in" సందర్శించవలసిందిగా సూచించడమైనది

డివిజనల్ రైల్వే మేనేజర్ (పనులు), విజయవాడ

**బహిరంగ ఈ-టెండరు నోటీస్**

PUB/0956

భారత రాష్ట్రపతి తరపున దిగువ సంతకం చేసిన వారు దిగువ తెలిపిన పనులకు తేదీ : 24.11.2022 గం. 15:30 ల వరకు ఈ-టెండర్లు ఆహ్వానిస్తున్నారు.

వ.నెం.: 1. పని పేరు : టెండరు నోటీస్ నెం. & తేది : ఎన్‌సిఆర్-బిజెడ్ఎ-ఎన్ఎన్‌టి-ఇ13-ఓటి-22-23, తేది : 28-10-2022 విజయవాడ డివిజన్: సిగ్నల్ & టెలికం డిపార్ట్‌మెంట్ : 1. గూడూరు జంక్షన్- విజయవాడ జంక్షన్ సెక్షన్- కావలి-శ్రీ వేంకటేశ్వర పాలెం స్టేషన్ల నడుమ కిమి 215/24-28 వద్ద ఎల్‌సి నెం. 150కి సంబంధించి ప్రతిపాదిత నూతన రోడ్డు అండర్ బ్రిడ్జి నిర్మాణము. 2. గూడూరు జంక్షన్- విజయవాడ జంక్షన్ సెక్షన్- గూడూరు జంక్షన్- విజయవాడ జంక్షన్ సెక్షన్- నడుమ ఎల్‌సి నెం. 151కి సంబంధించి ప్రతిపాదిత నూతన రోడ్డు అండర్ బ్రిడ్జి నిర్మాణము. టెండరు విలువ రూ-పై.రూ. 40,98,554.85 పై. ధరావత్తు: రూ. 82,000/- బిడ్ భద్రత యొక్క ఆన్‌లైన్ ద్వారా మాత్రమే సిటిబి: రూ. లేదు. పూర్తి చేయు కాలము : 180 రోజులు.

వ.నెం. 1. వివరణ : ముగింపు తేదీ మరియు సమయం. సమయం : 15:30 గంటలు. తేది : 24-11-2022

1) ఔత్సాహిక టెండరుదారులపై టెండరు మూసివేయు తేదీకి ముందు రోజు వరకు ఏవైనా సవరణలు/ మార్పులు చేయబడినవేమో తెలుసుకొనుట కొరకు మా వెబ్‌సైట్ "www.ireps.gov.in" సందర్శించవలసిందిగా సూచించడమైనది

డివిజనల్ రైల్వే మేనేజర్ (ఎస్&టి) విజయవాడ

A1280

టెండరు షరతులు/వివరాలు/ నిబంధనలు, మరియు టెండరు డాక్యుమెంట్లు డౌన్‌లోడింగ్ కొరకు వెబ్‌సైట్ "http//www.ireps.gov.in" లేదా www.scr.indianrailways.gov.in ను సందర్శించండి.


# శిశు మరణాలు నివారించాలి



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** శిశువుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపి శిశు మరణాల నివారణ లక్ష్యంగా వైద్య సిబ్బంది కృషి చేయాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ బి.జగన్నాథరావు అన్నారు. జిల్లా ఆసుపత్రి సమావేశ భవనంలో ఆశా నోడల్ అధికారులతో గురు వారం సమావేశం నిర్వహించారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి మాట్లాడుతూ నవజాత శిశువు నుండి ఐదు సంవత్సరాల పిల్లల వరకు ఎప్పటికప్పుడు వారి ఆరోగ్య పర్యవేక్షణ చేయాలని , ఏవైనా అనారోగ్య లక్షణాలు గుర్తిస్తే వెంటనే వైద్యం అందించి అవసరమైతే చిన్న పిల్లల ఆరోగ్య అత్యవసర విభాగాలకు, నవజాత శిశువుల ప్రత్యేక పర్యవేక్షణ కేంద్రాలకు రిఫర్ చేసి పర్యవేక్షణ చేయాలని సూచించారు. శిశువులకు టీకాలను క్రమం తప్పకుండా వేసి ఎం సి హెచ్ కార్డులో నమోదు చేయడం, 6 నెలల నుండి 5సం. లోపు పిల్లలకు వారానికి రెండు సార్లు ఐరన్ సిరప్ లు తప్పనిసరిగా వేయడం, అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లల ఆరోగ్య పర్యవేక్షణ చేయాలని, పౌష్టికాహార లోపం పిల్లలలో గుర్తిస్తే వారిని ఎన్ ఆర్ సి సెంటర్లకు రిఫర్ చేయాలని సూచించారుఆశా కార్యకర్తలు ఎప్పటికప్పుడు నవజాత శిశువుల గృహ సందర్శన చేసి వారికి ఇచ్చిన హెచ్ బి ఎన్ సి కిట్లను ఉపయోగించి పిల్లల ఆరోగ్య పర్యవేక్షణ చేయాలని డాక్టర్ జగన్నాథరావు సూచించారు ఈ కార్యక్రమంలో జిల్లా ఇమ్యునైజేషన్ ఇంచార్జి అధికారి డాక్టర్ టి. జగన్మోహనరావు, పిల్లల వైద్య నిపుణులు , డాక్టర్ గణేష్ చైతన్య , డి పి ఒ లీలారాణి , సన్యాసిరావు పాల్గొన్నారు.

## బ్లెండర్స్ ప్రైడ్ గ్లాస్ వేర్ ఫ్యాషన్ పర్యటన 2022 - ఎఫ్ డీసీఐచే మద్దతు చేయబడింది

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):**ఫ్యాషన్ డిజైన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియాచే మద్దతు చేయబడిన బ్లెండర్స్ ప్రైడ్ గ్లాస్ వేర్ ఫ్యాషన్ పర్యటన 16వ ఎడిషన్ కూచర్ ను అధిగమించింది & తన దిగ్గజ 15 సంవత్సరాల వారసత్వాన్ని పునః ఊహించింది. ఫ్యాషన్ పర్యటన యొక్క ఈ ఎడిషన్ యువ, ఉత్సాహవంతమైన & అభివృద్ధిచెందుతున్న వ్యక్తీకరణలైన 'గర్వం & వాస్తవికత' ను మరింత సుస్థిరమైన, సమీకృత మరియు విభిన్నమైన ఫ్యాషన్ & జీవనశైలి ప్రపంచం యొక్క కెమేరాతో సజీవంగా తేనుంది.

ప్రముఖ డిజైనర్స్ ఆషిష్ సోనీ క్యురేటర్-ఇన్-చీఫ్ గా మరియు ఫ్యాషన్ డిజైన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (ఎఫ్ డీసీఐ)తో నిరంతర భాగస్వామంతో, ఫ్యాషన్ టూర్ కోల్ కత్తా, హైదరాబాద్, ముంబయి మరియు గురుగ్రామ్ వంటి నాలుగు మెట్రో నగరాలలో ప్రయాణించడానికి సిద్ధంగా ఉంది. తన ఆధునిక కొత్త అవతారంలో, ఇది నేటి యువతలో జీవనశైలి ఆసక్తులను పునః రూపొందిస్తున్న ప్రముఖ ఫ్యాషన్ డిజైనర్స్ %ఠ% వివిధ రంగాలకు చెందిన ప్రసిద్ధి చెందిన వ్యక్తిత్వాలు మధ్య అద్భుతమైన సహకారాన్ని అందిస్తుంది.

ఫ్యాషన్ పర్యటన పరిశ్రమలో మొదటి-మెటావెర్స్ వేదిక 'బ్లెండర్స్ ప్రైడ్ గ్లాస్ వేర్ ఫ్యాషన్ టూర్ పార్క్' ను కూడా ఆరంభిస్తుంది. ఫ్యాషన్ పర్యటనను ఇంతకు ముందు ఎన్నడూ లేని విధంగా అనుభవించడానికి యువ ప్రేక్షకులు కోసం ఇది లీనమయ్యే ప్రపంచాన్ని సృష్టిస్తుంది. డిసెంట్రాల్యాండ్ లో భారతదేశపు మొదటి ఫ్యాషన్ పర్యట, ద ఫ్యాషన్ టూర్ పార్క్, ఫ్యాషన్ టూర్ కు ఆహ్వానాలను గెలుచుకోవడానికి వేటడానికి మెటావర్స్ లో వర్చ్యువల్ ఫ్యాషన్ షో వలే స్వేచ్ఛగా అన్వేషించడానికి పరస్పర రంగస్థల వేదికలను మరియు ఫ్యాషన్ టూర్ లో పాల్గొంటున్న 4 డిజైనర్స్ డిజైన్ చేసిన టి-షర్ట్స్ యొక్క ఎన్ఎఫ్ టీలను చూపించే డిజైనర్ జోన్ మరియు ఇంకా ఎన్నో వాటిని చూపిస్తుంది.

# ప్రభుత్వమే నేరుగా రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేయాలి



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో జరుగు ధర్నాను జయప్రదం చేయాలని కోరుతూ పార్వతీపురం మండలంలో చిన్న బొండపల్లి,ఎంఆర్ నగర్ ,సంఘం వలస, గంగాపుర,కోరి, కవిటిభద్ర, ములగా తదితరు గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో రైతుల వారి స్థానికంగా గ్రామాల్లో పందులు పంట సమయంలో సర్వనాశనం చేస్తున్నాయని దీనివల్ల పెట్టిన పెట్టుబడులు కూడా రావడం లేదని రైతుల బాధలను చెప్పుకోవడం జరిగింది.దీనిపై సంఘం ఉమ్మడి జిల్లా కార్యదర్శి బుడితి అప్పలనాయుడు మాట్లాడుతూ ఈ సమస్యను ఈనెల 7వ తేదీన జరుగు ధర్నా సందర్భంలో కలెక్టర్ గారి దృష్టి తీసుకెళ్దాం అని పందుల నుంచి రక్షణ కల్పించాలని కలెక్టర్ గారి దృష్టి తీద్దామని తెలిపారు.రైతు పండిన పంటను అమ్ముకో లేని దీనస్థితి రైతులదని ఇదే సందర్భంలో రైస్ మిల్లర్స్ దోపిడీ నుండి రైతును కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని కనుక ప్రభుత్వమే నేరుగా రైతుల నుంచి ధాన్యం సేకరించాలని దీనికై జరుగు ధర్నాలో రైతులు పెద్ద ఎత్తున హాజరై భాగస్వామి కావాలని ఆయన రైతులకు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాలకు చెందిన బంకురు వెంకటరమణ, నగి రెడ్డి వెంకట్ నాయుడు,భవిరిపూడి కరుణేశ్వరరావు, వంగపండు కృష్ణమూర్తి,బంటుపల్లి సాంబశివరావు, తెంటు సింహాచలం, నారాయణ, బడే ఉమామహేశ్వరరావు,బడే బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ బోర్డు ద్వారా కార్మికులకు పథకాలు అందించాలి



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** భవన నిర్మాణకార్మికులు సంక్షేమ బోర్డు పై ప్రభుత్వం వైఖరి ప్రకటించాలని ఆంధ్రప్రదేశ్ భవన నిర్మాణ కార్మిక సంఘం (ఏఐటీయూసీ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పడాల. రమణ డిమాండ్ చేశారు.

స్థానిక సీపీఐ కార్యాలయంలో ఎల్. వి. రమణ అధ్యక్షతన జిల్లా సమితి సమావేశం జరిగింది ఈ సందర్భంగా పడాల. రమణ మాట్లాడుతూ దేశంలో అతి పెద్ద సంఖ్య లో భవన నిర్మాణకార్మికులకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వల్ల ఒరగబెట్టింది ఏ మీ లేదన్నారు రాష్ట్రంలో వచ్చిన జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం తన తండ్రి వై. ఎస్ రాజశేఖర్ రెడ్డి పెట్టిన సంక్షేమ బోర్డు చట్టానికి తూట్లుపొడిచి సంక్షేమ బోర్డు నిధులు వేల కోట్లు రూపాయలు ప్రభుత్వం తన అవసరాలుకు దారి మళ్లిస్తూ కార్మికుల కు తీవ్ర అన్యాయం చేస్తున్నారని అని ఆవేదన వ్యక్తం చేశారు. మరోపక్క రాష్ట్రంలో సిమెంట్, స్టీల్, ఇసుక, ఎలక్ట్రికల్ వస్తువులు, పెయింట్స్, కలప, ధరలు విపరీతంగా పెంచి నిర్మాణరంగం కుదేలై కార్మికులు ఉపాధి కోల్పోతున్నారు అని అన్నారు ప్రభుత్వం తక్షణమే బోర్డు పునరుద్ధరణ చేసి సంక్షేమ బోర్డు ద్వారా కార్మికులుకు పథకాలు అందించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమం లో ఏఐటీయూసీ జిల్లా కన్వీనర్ వై. ఎన్. భద్రం, భవన నిర్మాణకార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కొన. లక్ష్మణ జిల్లా సమితి సభ్యులు దుక్క. ఈశ్వారరావు, అమర్, వియ్యపు. రాము, కర్రి. శ్రీనువాసరావు, నేమల. కృష్ణ, దేముళ్ళు, రాము, నాయుడు, సన్యాసి రావు, అప్పారావు, తదితరులు పాల్గొన్నారు.

# రంగసాయి నాటకోత్సవ గోడ పత్రికను ఆవిష్కరించిన డిప్యూటీ సిఎం



**కలెక్టరేట్, (విశాఖ సమాచారమ్):** రంగస్థల కోవిదులు రావూజీ జయంతి సందర్భంగా రంగసాయి నాటక సంఘం నిర్వహిస్తున్న నాటకోత్సవ గోడ పత్రికను రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు ఆవిష్కరించారు. ప్రభుత్వ అతిధి గృహంలో జరిగిన కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి ఈ పత్రికను ఆవిష్కరించి, నిర్వాహకులను అభినందించారు. రంగస్థలానికి దిశ నిర్దేశం చేసిన రావుజీ 84వ జయంతి సందర్భంగా రంగసాయి నాటక సంఘం నవంబర్ 7వ తేదీన నాటకోత్సవాన్ని నిర్వహిస్తోంది. విశాఖ కళాభారతిలో జరిగే ఈ ఉత్సవంలో మూడు

## 7న మూడు నాటికలు

నాటికలను ప్రదర్శించనున్నారు. అందరూ మహిళలచే ప్రదర్శింపబడుతున్న సంకల్పం, గురజాడ అప్పారావు రచించిన కన్యాశుల్కం, మరియు వాయిదాల పెళ్లి హాస్య నాటిక ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నాయి. గోడ పత్రిక ఆవిష్కరణ కార్యక్రమంలో ఉత్సవ చైర్మన్ గా వ్యవహరిస్తున్న రైటర్స్ అకాడమీ చైర్మన్ వి.వి. రమణమూర్తి, రంగ సాయి నాటక సంఘం వ్యవస్థాపకులు

బాదంగీర్ సాయి, మాజీ ఎమ్మెల్సీ సూర్యనారాయణ రాజు, ఏపీ బార్ కౌన్సిల్ సభ్యులు కృష్ణమోహన్, వైసీపీ నాయకులు రొంగలి జగన్నాథం తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప స్వామి దీక్షా స్వాములకు ఉచిత భిక్ష సదుపాయం



**కాకినాడ, (విశాఖ సమాచారమ్):** శబరిమల అయ్యప్ప స్వామి వారి దీక్ష స్వీకరించి 40 రోజులు ఎన్నో నియమాలు పాటిస్తూ స్వామివారి దీక్ష చేస్తున్న స్వాములకు ఉచితంగా పవిత్రంగా భిక్షను కాకినాడలో గల బాల త్రిపుర సుందరి సమేత రామలింగేశ్వర స్వామి వారి దేవస్థానంలోఏర్పాటు చేస్తున్నామని ఆలయ కమిటీ చైర్మన్ పెద్ది రత్నాజీ తెలియజేస్తున్నారు. ఈ భిక్ష ఏర్పాటు అక్టోబరు 31 వ తారీకు నుండి ప్రారంభించామని ఇది 41 రోజులు వరకు కొనసాగుతుందని ఈ అవకాశాన్ని అయ్యప్ప స్వాములు అందరూ వినియోగించుకోవలసిందిగా రత్నాజీ కోరుతున్నారు.

ప్రతిరోజు ఉదయం దేవాలయంలో ఆరు గంటల నుండి 8 గంటల వరకు టోకెన్లు అందజేయడం జరుగుతుందని, స్వాములు అందరూ తీసుకోవాల్సిందిగా కోరుతున్నారు.

ఈ కార్యక్రమంలో ప్రతిరోజూ 300 మంది స్వాములకు ఈ భోజన సదుపాయం కలగజేస్తున్నామని ఈ బృహత్తర కార్యక్రమానికి సుమారు 6 లక్షల వరకు ఖర్చు అవుతుందని దానిని భరించడానికి కీర్తిశేషులు జాలుమూరు నాని గారి కుమారుడు ల్యాండ్ మార్క్ అధినేత జాలుమూరి నానాజీ ముందుకు వచ్చారని వారికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కాకినాడలో గల వైశ్య ప్రముఖులైన సామ ఈశ్వరరావు, వాడకట్టు శ్రేష్టి, ఆల్ఫా స్టూడియో ప్రసాదు, నూకాజి,నాగేంద్ర, ఆలయ కార్యనిర్వాహణాధికారి విజయభాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొని తమ సేవలు అందించారు.

# భూముల రీ సర్వే వేగవంతం చేయాలి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** జగనన్న శాశ్వత భూహక్కు మరియు భూ రక్ష ( రీ సర్వే) పథకాన్ని వేగవంతం చేయాలని భూపరిపాలన సెక్రెటరీ మొహమ్మద్ ఇంతియాజ్ జిల్లా కలక్టర్ల ను ఆదేశించారు. జగనన్న శాశ్వత భూహక్కు, మరియు భూ రక్ష ( రీ సర్వే), జగనన్న ఇండ్ల స్థలాల పంపిణీ , భూముల మ్యుటేషన్స్ మొదలగు అంశాల ప్రగతి వివరాలపై వివిధ జిల్లాల కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లతో విజయవాడ నుంచి గురువారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా భూ పరిపాలన సెక్రటరీ మాట్లాడుతూ మారుమూల కుగ్రామాలలో కూడా సర్వే చేసి హక్కు పత్రాలు ప్రజలకు అందించాలని, ఇందుకు ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని అన్నారు .పెండింగ్ లో ఉన్న జగనన్న ఇండ్ల స్థలాల పంపిణీ ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. అదేవిధంగా ఇండ్ల స్థలాల రిజిస్ట్రేషన్ సచివాలయాల ద్వారా చాలా సులభతరం చేయడ మైనదని పేర్కొన్నారు. భవిష్యత్తులో ప్రజలకు ఎటువంటి వివాదాలు లేకుండా అధికారులు సంతకం చేసి , పూర్తి స్థాయిలో అప్లోడ్ చేయాలని తెలియజేశారు. విశాఖలో ఇండ్ల స్థలాలు , టిడ్కొ ఇళ్ళు పంపిణీ పెండెన్సీ అధికంగా ఉందని, అందుకు గల కారణాలను కలెక్టర్ ని అడిగి తెలుసుకున్నారు .

జిల్లా కలెక్టర్ డా .ఎ .మల్లికార్జున మాట్లాడుతూ గత నెలలో టిడ్కొ ఇండ్ల పంపిణీ ప్రారంభించామని , పనులు వేగంగా జరుగుతున్నాయని తెలిపారు . అదేవిదంగా ఇండ్ల స్థలాల పంపిణీ కూడా త్వరలోనే పూర్తి చేస్తామని వెల్లడించారు .

ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా నుండి జాయింట్ కలెక్టర్ కే.ఎస్. విశ్వనాథన్ , డి ఆర్ ఓ శ్రీనివాస మూర్తి, సర్వే విభాగం సహాయ సంచాలకులు ఆర్.విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.


స్టార్ లైఫ్ గ్లోబల్ (హైద్రాబాద్ ), విశాఖ సంస్కృతి మాస పత్రిక ఆధ్వర్యంలో.. ఆహ్వానం

ప్రముఖ పర్సనాలిటీ డెవలప్ మెంట్ ట్రైనర్
శ్రీ దాసరి వీరా రెడ్డి గారు రచించిన
వ్యక్తిత్వ వికాస పుస్తకాల
ఆవిష్కరణ - మహోత్సవం
& ఆధ్యాత్మిక ప్రసంగం



నవంబర్ 13 - 2022 ఉదయం 10 గం - 1 గం వరకు
వేదిక :పౌర గ్రంధాలయం,ద్వారకా నగర్ ,
విశాఖపట్నం

ముఖ్య అతిధి:
శ్రీ మతుకుమిల్లి శ్రీ భరత్ గారు
ప్రెసిడెంట్,గీతం యూనివర్సిటీ
( మార్చుకోవడమే.. మార్గం.. పుస్తక ఆవిష్కర్త )

గౌరవ అతిధులు :
మీ జీవితం.. మీ చేతుల్లో.. పుస్తక ఆవిష్కర్త:
శ్రీ బ్రహ్మ కుమారీ రామేశ్వరి గారు
ఆధ్యాత్మిక శిక్షకురాలు
శ్రీ బ్రహ్మ కుమారీ విమల గారు
ఆధ్యాత్మిక శిక్షకురాలు
శ్రీ శిరేల సన్యాసి రావు గారు
ఎడిటర్,విశాఖ సంస్కృతి మాస పత్రిక
శ్రీ మేడా మస్తాన్ రెడ్డి గారు
కార్యదర్శి, క్రియేటివ్ కామెడీ క్లబ్

" చికాగో మత సమ్మేళనం కోసం..
వివేకానంద గురించి రాసిన లేఖలో
వివేకానంద గురించి మాట్లాడుతూ..
సమ్మేళనంలో ప్రసంగించేందుకు
అతని అర్హతను ప్రశ్నించడం అంటే..
సూర్యుడు వెలుగునివ్వడానికి
అర్హతేమిటని ప్రశ్నించడమే.. "
- డా. జె. రైట్

భక్తి,జ్ఞానం,వివేకం అణువు అణువున
నింపుకున్న ఆత్మబంధువులు
అందరికీ.. ఆధ్యాత్మిక అభిరుచి
కలిగిన ఆత్మీయ అతిధులు
అందరికీ స్వాగతం

అందరూ ఆహ్వానితులే..

www.starlifeglobal.com For Details Cont: 9603265906



జనహిత మ్యాట్రిమోనీ
తెలుగు బ్రాహ్మణ వివాహ పరిచయ వేదిక
విశాఖ సమాచారమ్ దినపత్రిక కార్యాలయం
9-3-16, పిఠాపురం కోలనీ, (కృష్ణా కాలేజ్ జంక్షన్, (మెయిన్‌రోడ్డు) విశాఖపట్నం-530003
వేదిక : ప్రహ్లాదపురం, ఆర్టీసీ డిపో ఎదురుగా
సింహాచలం రోడ్డు, విశాఖపట్నం



తేది: 6-11-2022 (ఆదివారం)
సమయం: ఉదయం 11.00 గం.ల నుండి
మధ్యాహ్నం గం. 3.00 వరకు

శ్రీకాకుళం నుండి విజయవాడ వరకు
హైదరాబాద్, ఢిల్లీ, ముంబై, చెన్నై
బెంగుళూరు, పూణె వంటి ప్రముఖ
నగరాలలో పని చేస్తున్న సుమారు
400 మంది వధూవరుల వివరములతో...

రిజిస్ట్రేషన్ మరియు వివరముల కొరకు
9393949345, 8074541283
98492 76884 (వంగూరి గణేష్: విశాఖపట్నం)


VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : S.Veerabhadra Rao , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16,Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345,
Hyderabad : Cell : 9030841841, Kakinada : Cell: 7013118088, Simhachalam : Cell: 96526 99699, Paravaada : Cell: 77804 33919, Aarilova : Cell: 97050 51389,
Cheedikaada : Cell: 97686 33999.